అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 07-12-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



తెలంగాణలో
ప్రజా ప్రభుత్వం
ప్రమాణస్వీకారం..

సంపుటి : 9 | సంచిక : 336 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 07-12-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 | సంచిక : 336 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



ఒక మంచి పని చేసి ఊరుకో.. దాని బాగోగులు
చర్చించుకోవలసింది నీవు కాదు ఇతరులు - పైథాగరస్

సంపాదకీయం

ప్ర'జల'దిగ్బంధం

మిగ్‌జాం తుఫాన్ దెబ్బకు మూడు రాష్ట్రాలు చిగురుటాకులా వణికిపోతున్నాయి. కుంభవృష్టిగా కురిసిన వానలకు తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణలు అతలాకుతలమయ్యాయి. వారం రోజులుగా సూర్యుడు కనిపించకుండా మబ్బులు పట్టేయడం, ముసురు కమ్ముకోవడంతో జనజీవనం స్తంభించింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించగా, చెరువులు, కుంటలు మత్తడిపోశాయి. ఏకధాటిగా కురిసిన వర్షాలకు అనేక గ్రామాల్లో రోడ్లు దెబ్బతినగా, పదుల సంఖ్యలో ఇండ్లు నేలమట్టమయ్యాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డి గాఢాంధకారం అలుముకుంది. చెన్నై విమానాశ్రమం సైతం నీటమునిగి విమానాలే రద్దయ్యాయి. ఏపీలో చేపల వేటకెళ్లే పడవలు దెబ్బతినడంతో వేలాది మంది జీవనోపాధి ప్రశ్నార్థకమైంది. తెలంగాణలోనూ పంటనష్టంతో రైతాంగం చితికిపోయింది. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఇంటి పైకప్పు కూలీ దంపతులు మృతి చెందారు. మిగతా చోట్ల సైతం పంటతో పాటు, జన నష్టమూ భారీగానే చోటుచేసుకుంది.

> గత కొన్నేండ్లుగా అకాల వర్షాలు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పంట చేతికి వస్తుందని కండ్లల్లో ఒత్తులేసుకొని చూస్తున్న రైతుకు కడగండ్లే మిగులుతున్నాయి. భారీగా నష్టపోయిన రైతులకు ఆ బృందం ఈ బృందం సర్వేలతో ఎప్పుడో ప్రభుత్వాలిచ్చే అరకొర సాయం ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో రైతు అనివార్యమై ఉరికొయ్యకు వేలాడుతున్న పరిస్థితి. కానీ, కేంద్ర ప్రభుత్వం నిన్నటికి నిన్న పార్లమెంటులో రైతు ఆత్మహత్యలు తగ్గాయి అంటుంది. నిజంగా తగ్గితే సంతోషమే. కానీ, అవి వాస్తవాలను తొక్కిపట్టేవి అయితేనే భవిష్యత్తుకు ప్రమాదం.

బంగాళాఖాతంలో తుఫాన్ తలెత్తవచ్చునని, అది ప్రచండరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదని వాతావరణ శాఖ కిందటి నెలలోనే హెచ్చరించింది. అయినా, ప్రభుత్వాలు వాటిని ఖాతర్ చేయలేదు. ఆ ఫలితంగా, ముంచుకొచ్చిన 'మిగ్‌జాం' తుఫాన్ తీవ్రతకు మూడు రాష్ట్రాల జన జీవితాలు అతలాకుతలమయ్యాయి. బాపట్లకు సమీపంలో మంగళవారం తీరం దాటిన 'మిగ్‌జాం' రైతాంగాన్ని నిలువునా ముంచేసింది. కుండపోత వానలకు ఈదురుగాలులు తోడవ్వటంతో లక్షల ఎకరాల్లో కోతకొచ్చిన వరిపంట నేల వాలిపోయింది. అది చూసి అప్పులు చేసి పస్తులుండి వేసిన పంటలు నీట మునగడంతో రైతుల కండ్లు చెరువులవుతున్నాయి. పెట్టిన పెట్టుబడులన్నీ గంగపాలు కావడంతో రేపు ఏమిటో అర్థంకాక ఆవేదనతో చేలను చూస్తూ కుప్ప కూలిపోతున్న పరిస్థితి. కోతలు పూర్తయ్యి కుప్పలు పోసిన ధాన్యమూ తడిచి ముద్దై మొలకలు రావడంతో మరెందరో అన్నదాతలు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వర్షాభావంతో పొలాలకు నీరందక ఖరీఫ్ మొదట్లో నానా అగచాట్లు పడి, కష్టనష్టాలకోర్చి కంటికి రెప్పలా కాపాడుకున్న పంటను ఇప్పుడు మిగ్‌జాం మింగేసింది.



ఇండ్లన్ని జలమయమై బియ్యం, ఉప్పు పప్పులన్ని తడిసిపోయి జనం ఆకలితో అలమటించిపోతున్నారు. ఒక వైపు చలి, మరో వైపు వానలతో పసిపిల్లలు, వృద్ధుల బాధలు చెప్పనలవి కానివి. ప్రభుత్వాలు ఆగమేఘాల సహాయక చర్యలకు ఉపక్రమించకపోతే బాధితుల పరిస్థితి మరీ దయనీయమవుతుంది. పునరావాస కేంద్రాల్లో భోజనం, వసతి సదుపాయాలను పక్కాగా ఏర్పాటు చేయడంలో యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలి. గాఢాంధ కారంలో మునిగిపోయిన ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ, రహదారులపై రాకపోకలకు అవాంతరాల తొలగింపు వంటివీ చురుకందుకోవాలి. పారిశుద్ధ్య నిర్వహణకు తక్షణ ప్రాధాన్యమిచ్చి పని చేస్తే తప్ప, మురుగు నీటిపారుదల వ్యవస్థ బాగుపడదు. లేకపోతే అంటువ్యాధుల ముప్పు తప్పదు. మరల అదొక పెను ప్రమాదానికి దారి తీయవచ్చు. నిస్సహాయ స్థితిలో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న వారికి అన్ని విధాలుగా అండగా నిలబడటం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. భీకరమైన తుఫాన్ దెబ్బకు విలవిల్లాడుతున్న రాష్ట్రాలకు కేంద్రమూ సాయం చేసి అండగా నిలబడాలి.

గత కొన్నేండ్లుగా అకాల వర్షాలు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పంట చేతికి వస్తుందని కండ్లల్లో ఒత్తులేసుకొని చూస్తున్న రైతుకు కడగండ్లే మిగులుతున్నాయి. భారీగా నష్టపోయిన రైతులకు ఆ బృందం ఈ బృందం సర్వేలతో ఎప్పుడో ప్రభుత్వాలిచ్చే అరకొర సాయం ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో రైతు అనివార్యమై ఉరికొయ్యకు వేలాడుతున్న పరిస్థితి. కానీ, కేంద్ర ప్రభుత్వం నిన్నటికి నిన్న పార్లమెంటులో రైతు ఆత్మహత్యలు తగ్గాయి అంటుంది. నిజంగా తగ్గితే సంతోషమే. కానీ, అవి వాస్తవాలను తొక్కిపట్టేవి అయితేనే భవిష్యత్తుకు ప్రమాదం.

రోజురోజుకీ భూతాపం పెరగడంతో ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయి. మానవ తప్పిదాల వలన ప్రకృతి బాగుచేయలేనంతగా ధ్వంసమైంది. భూతాపాన్ని కట్టడి చేసి విపత్తులు పెరగకుండా తగు చర్యలు తీసుకునేందుకు ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలను అమలు చేయడంలోనే పాలకులు విఫలమవుతున్నారు. ప్రమాదకరమైన విషజ్వరాలు, అంటువ్యాధులు, అనావృష్టి, అధిక వర్షాలు వంటి విపత్తులకు అంతులేకుండా పెరుగుతున్న భూ ఉష్ణోగ్రతలే ప్రధాన కారణం. దీని నివారణ చర్యలు ఉపక్రమించకపోతే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందని శాస్త్రవేత్తల హెచ్చరికలను ఇప్పటికైనా ప్రభుత్వాలు పట్టించుకోవాలి. అంతకంటే ముందుగా పెనువిపత్తు ధాటికి వెన్ను విరిగిన రైతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన కదలాలి. పంటనష్టాలను వెంటనే లెక్కించి వీలైనంత వేగంగా పరిహారాలు చెల్లించి రైతులను ఆదుకోవాలి.

సామ్రాజ్యవాదుల కుతంత్రంలో సమిధలు పాలస్తీనియన్లు!

> 1945లో ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితికి నివేదించబడిన మొట్టమొదటి సమస్య.. పాలస్తీనా సమస్యనే. నేటికీ అది అపరిష్కృతంగానే మిగిలి ఉన్నది. పాలస్తీనా భూభాగాల నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని, అక్రమ సెటిల్మెంట్లను తొలగించాలని.. ఐక్యరాజ్యసమితి గత 70 ఏండ్లుగా పదుల సంఖ్యలో తీర్మానాలు చేసింది. అమెరికా అండతో ఇజ్రాయిల్ వాటన్నిటినీ పూర్వపక్షం చేయగలిగింది. ఇజ్రాయిల్ దౌర్జన్యాలకు అడ్డుకట్ట పడాలని, 1948 నాటి సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు కావాలని, ఇకనైనా పాలస్తీనా విషాదానికి ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజము నేడు దృఢంగా కోరుకుంటున్నది. మొన్నటి అక్టోబర్ 7న హమాస్ చేసింది నిస్సందేహంగా టెర్రరిస్ట్ చర్యనే. అయితే ఇజ్రాయిల్ గత 75ఏండ్లుగా టెర్రరిజాన్నే తన రాజ్య విధానంగా పాలస్తీనా ప్రజలపై ప్రయోగిస్తున్నది.

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ పాలకులు కొనసాగిస్తున్న అమానుష హింసాకాండను నేడు ప్రపంచమంతా నివ్వెరపోయి చూస్తున్నది. అక్టోబర్7 హమాస్ దాడితో మొదలైన హింసావలయంలో ఇప్పటివరకు 18వేల మందికి పైగా మరణించారు. ఇందులో సుమారు 1200 మంది ఇజ్రాయిలీలు, ఇందులో కొంతమంది విదేశీయులు కాగా.. గాజా ప్రాంతంలో 16 వేలకు పైగా పాలస్తీనియన్లు (అందులో అధికశాతం మహిళలు, పిల్లలు) మరణించారు. హమాస్ ఉనికి లేని వెస్ట్ బ్యాంక్‌లో 250 మంది పాలస్తీనియన్ పౌరులు ఇజ్రాయిల్ మిలిటరీ, సెటిలర్ల చేతుల్లో చంపబడ్డారు. ఖతార్ మధ్యవర్తిత్వంతో అమలులోకొచ్చిన 7 రోజుల కాల్పుల విరమణ తర్వాత.. ఇజ్రాయిల్ సేనలు మరింత ఉధృతంగా దాడులను కొనసాగిస్తున్నాయి. హమాస్ దాడి శూన్యంలో సంభవించలేదని.. 56 ఏండ్లుగా పాలస్తీనాపై కొనసాగుతున్న ఇజ్రాయిల్ దురాక్రమణే అసలు కారణమని తేల్చి చెప్పిన ఐరాస ప్రధాన కార్యదర్శి అంటోనియో గుటరస్ వ్యాఖ్యలు.. అసలు పాపం ఎవరిదో తేల్చి చెబుతున్నాయి.



ఆర్. రాజేశమ్
9440443183

ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణని నేటి కాలపు వ్యాఖ్యాతలు చాలా మంది.. మతాల మధ్య గొడవగా చిత్రీకరిస్తున్నారు. అబ్రహమైట్ తెగకు చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య జాతి వైరంగా సైతం కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే.. చరిత్రను సరిగ్గా అవలోకించి చూస్తే మతం రగడ ఇందులో పెద్దగా ఏమీ లేదన్నది సుస్పష్టం. సామ్రాజ్యవాద శక్తులు తమ స్వార్థ ప్రయోజనాల రక్షణ కోసం పన్నిన కుతంత్రమే ఇజ్రాయిల్ రాజ్య ఏర్పాటు. అదే పాలస్తీనియనులపై కొనసాగుతున్న దమనకాండకు మూల కారణమై నిలిచింది. గత ఏడు దశాబ్దాల కాలంలో లక్షలాది మంది పాలస్తీనియన్లు మాతృభూమిని వదిలి పరాయిగడ్డపై కాందిశీకులయ్యారు. వేలాదిమంది చంపబడ్డారు. మొదట్లో బ్రిటన్.. తర్వాత సామ్రాజ్యవాద శిబిరానికి రెండో కృష్ణుడిగా తెరపైకొచ్చిన అమెరికా దేశాలు పన్నిన కుతంత్రంలో పాలస్తీనియనులు సమిధలుగా మారారు.





పాలస్తీనా ప్రాంతం 1900లలో ఒట్టోమన్ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. ముస్లింలు, క్రైస్తవులు, యూదులు గొడవలు లేకుండా సామరస్యంగా జీవించేవారు. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, ఒట్టోమన్ సామ్రాజ్యం కూలిపోయి.. పాలస్తీనా బ్రిటిష్ పాలనలోకి వచ్చింది. ప్రపంచంలోని యూదులందరికీ ఒక ప్రత్యేక దేశం ఉండాలనే ఆకాంక్షతో.. జియోనిస్ట్ ఉద్యమాన్ని 1896లో థియోడర్ హెర్జల్ అనే ఆస్ట్రియన్ జర్నలిస్టు మొదలుపెట్టాడు. మొదటి నుండి వడ్డీ వ్యాపారంలో రాటుతేలిన కారణాన.. బ్రిటన్‌లోని యూదులు ఆ రోజుల్లో ఆ దేశ బ్యాంకింగ్ వ్యవస్థపై పట్టు సాధించారు. దీంతో యూదుల లాబీయింగ్‌కు బ్రిటిష్ పాలకవర్గాలు తలొగ్గాల్సి వచ్చేది. యూదు దేశ ఏర్పాటుకు అంగీకరిం చిన బ్రిటిష్ పాలకులు.. తమ వలసపాలనలో ఉన్న ఉగాండా లేదా కెన్యాలో తమ దేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని యూదు ప్రతినిధుల ముందు ప్రతిపాదించారు. చర్చలు పలు విధాలుగా సాగి.. చివరకు పాలస్తీనా ప్రాంతంలోనే తమ దేశం ఏర్పాటు కావాలని యూదు నాయకులు పట్టుబట్టారు. పాలస్తీనాలో తమ మతానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలు ఉన్నాయనేది వారి ప్రధాన వాదన. పాలస్తీనా అనేది తమ పూర్వీకుల నివాసమని, తమకు దైవదత్తమైన ప్రాంతము (ప్రామిస్డ్ లాండ్) అంటూ సైతం వారు వాదించారు.

1917లో బాల్ఫోర్ డిక్లరేషన్ ద్వారా పాలస్తీనాలో యూదు రాజ్య ఏర్పాటుకు బ్రిటన్ తన సమ్మతిని ప్రకటించింది. మరోవైపు.. ఒట్టోమన్లతో జరుగుతున్న యుద్ధంలో స్థానిక అరబ్ ప్రజల మద్దతు అవసరం కాబట్టి.. యుద్ధంలో సహకరిస్తే ఒట్టోమన్ సామ్రాజ్యం కూలిపోయిన తర్వాత ఆయా ప్రాంతాల్లో స్వతంత్ర అరబ్ దేశాల ఏర్పాటుకు సహ కరిస్తామని అరబ్బులకూ ఆశ చూపెట్టారు. ఎవరికి ఎలాంటి ఆశలు చూపినా.. అంతిమంగా తమ సామ్రాజ్యవాద ఆకాంక్షలే పరమావధిగా బ్రిటన్ పావులు కదిపింది. 1920 దశకం ఆరంభమయ్యే నాటికి.. సూర్యుడు అస్తమించని సామ్రాజ్యం కాస్తా.. పతనం కావడం ప్రారంభమైంది. 1922లో ఈజిప్టు స్వతంత్రమైంది. తమ దురాశ చావని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు.. ఈజిప్టు దేశంపై ఆధిపత్యం వదులుకున్నా, ఆ దేశపు కీలక ఆదాయ వనరుగా ఉన్న సూయజ్ కాలువపై మాత్రం తమ కబ్జా కొనసాగించారు. ఇక పాలస్తీనాతో సహా ఇతర ప్రాంతాలు సైతం తమ చేతుల్లోనుంచి జారిపోనున్నాయ ని వారికి అర్థమైంది. సూయజ్ కాలువతో పాటు.. మధ్య ప్రాచ్యంలోని ఆయిల్ సంపదపై తమ పట్టు కొనసాగాలంటే.. ఆ ప్రాంతంలో తమ బంటు దేశం ఒకటి ఉండాలనే దుష్టతలంపే ఇజ్రాయిల్ రాజ్య ఏర్పాటుకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పూనుకునేట్లు చేసింది.

బాల్ఫోర్ ప్రకటనతో ఆయా దేశాల నుండి యూదులు పెద్దఎత్తున పాలస్తీనాకు వలస రావడం మొదలైంది. 1900 నాటికి పాలస్తీనాలో యూదుల జనాభా కేవలం 6 శాతం కాగా.. 1931 నాటికి 17 శాతానికి, 1947 నాటికి 32 శాతానికి చేరుకున్నది. హిట్లర్ జర్మనీలో నెరపిన 'హోలోకాస్టు' దారుణాల బాధితులుగా ప్రపంచ ప్రజలు యూదుల పట్ల సానుభూతి చూపుతుంటారు. హిట్లర్ దౌర్జన్యాల నుండి తప్పించుకోవడానికే యూదులు పాలస్తీనా వలసబాట పట్టారని చాలామంది అమాయకంగా నమ్ముతుంటారు. హిట్లర్ జర్మనీలో అధికారంలోకి వచ్చింది 1933లో. చరిత్ర క్రమం పరిశీలిస్తే ఆ ఘట్టం రావడానికి చాలా ఏండ్లకు ముందే బాల్ఫోర్ ప్రకటన, పాలస్తీనాలోకి యూదుల వలసలు చోటు చేసుకున్నాయన్న వాస్తవం అర్థమవుతుంది. యూదుల వలసలు పెరగడంతో స్థా నిక అరబ్బులకు యూదులకూ మధ్యన ఘర్షణలు మొదలయ్యాయి. నవంబర్ 29, 1947న పాలస్తీనా విభజన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. బ్రిటన్ వైదొలిగాక.. పాలస్తీనా ప్రాంతాన్ని రెండు దేశాలుగా విభజించాలని తీర్మానిస్తూ.. 32 శాతం జనాభా ఉన్న యూదులకు 56శాతం ప్రాంతాన్ని అప్పగిస్తూ, మిగతా ప్రాంతాన్ని పాలస్తీనాగా ప్రకటించి, జెరూసలం నగరాన్ని అంతర్జాతీయ ఆజమాయిషీలోని ప్రాంతంగా ప్రకటించారు. ఆ తీర్మానాన్ని పాలస్తీనియనులు వ్యతిరేకించారు. 15 మే 1948న సమస్యను తేల్చకుండానే బ్రిటన్ పాలస్తీనా నుండి వైదొలగడం.. అదే రోజున ఇజ్రాయిల్ రాజ్య ఏర్పాటును యూదు అసెంబ్లీ ప్రకటించు కోవడం జరిగాయి.

> తమ ఉనికికి కారకులైన సామ్రాజ్యవాదుల పట్ల ఇజ్రాయిల్ జియోనిస్టు పాలకులు అనునిత్యం గులాములుగా వ్యవహరించారు. 1956లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ గమాల్ నాజర్ సూయజ్ కాలువపై బ్రిటిష్ ఆధిపత్యాన్ని రద్దు చేస్తూ దాన్ని తమ దేశపు ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించాడు. బ్రిటిష్ వాడికి బంటుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ తన యజమాని తరపున ఈజిప్టుపై యుద్ధానికి దిగింది. ఈజిప్టు తరపున సోషలిస్ట్ సోవియట్ యూనియన్ రంగంలోకి దిగడంతో సామ్రాజ్యవాదుల పాచికలు విఫలమయ్యాయి. దక్షిణాఫ్రికాపై శ్వేత జాతి దురహంకార పాలన సాగుతున్నప్పుడు ఆ దేశ పాలకులకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో తీర్మానం వెలువడినప్పుడల్లా వ్యతిరేకించడంలో అమెరికాతో పాటు ఇజ్రాయిల్ ఎప్పుడూ ముందుండేది.

అదే రోజున జియోనిస్ట్ ముఠాలు పాలస్తీనా గ్రామాలపై దాడి చేసి 7,50,000 మంది పాలస్తీనియన్లను వారి ఇళ్ల నుండి బహిష్కరించి, వారి భూమిని స్వాధీనం చేసుకుని, వారిని శరణార్థులుగా మార్చాయి. దాంతో మొదటి అరబ్ ఇజ్రాయిలీ యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత 1967, 73లలో సైతం అరబ్ ఇజ్రాయిల్ యుద్ధాలు సాగినవి. బ్రిటన్ స్థానంలో సామ్రాజ్యవాద శిబిరానికి నాయకుడిగా అవతరించిన అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ అన్ని యుద్ధాలలోనూ గెలిచింది. ఐరాస తీర్మానాన్ని బుట్టదాఖలా చేస్తూ జెరూసలం నగరం మొత్తాన్ని తన స్వాధీనంలోకి తీసుకుని దేశ రాజధానిగా ప్రకటించుకున్నది. పాలస్తీనా ప్రాంతాలన్నింటినీ ఆక్రమించుకుని అక్కడ యూదుల కాలనీలను ఏర్పాటు చేస్తున్నది. వలస వచ్చిన వారికి సురక్షిత దేశం అవతరించగా.. భూమి పుత్రులు నిలువ నీడను కోల్పోయి, స్వదేశంలోనే కాందిశీకులైన దుస్థితి నేడు 'పాలస్తీనా విషాదం'గా నిలిచి ఉన్నది!

తమ ఉనికికి కారకులైన సామ్రాజ్యవాదుల పట్ల ఇజ్రాయిల్ జియోనిస్టు పాలకులు అనునిత్యం గులాములుగా వ్యవహరించారు. 1956లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ గమాల్ నాజర్ సూయజ్ కాలువపై బ్రిటిష్ ఆధిపత్యాన్ని రద్దు చేస్తూ దాన్ని తమ దేశపు ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించాడు. బ్రిటిష్ వాడికి బంటుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ తన యజమాని తరపున ఈజిప్టుపై యుద్ధానికి దిగింది. ఈజిప్టు తరపున సోషలిస్ట్ సోవియట్ యూనియన్ రంగంలోకి దిగడంతో సామ్రాజ్యవాదుల పాచికలు విఫలమయ్యాయి. దక్షిణాఫ్రికాపై శ్వేత జాతి దురహంకార పాలన సాగుతున్నప్పుడు ఆ దేశ పాలకులకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో తీర్మానం వెలువడినప్పుడల్లా వ్యతిరేకించడంలో అమెరికాతో పాటు ఇజ్రాయిల్ ఎప్పుడూ ముందుండేది.

1993లో పాలస్తీనియనులకు ఇజ్రాయిల్‌కు మధ్య కుదిరిన ఓస్లో ఒప్పందం సైతం శాంతిని చేకూర్చలేక పోయింది. పాలస్తీనా ప్రాంతాల్లో యూదు కాలనీల ఏర్పాటు నుండి ఇజ్రాయిల్ వైదొలగక పోవడమే అందుకు కారణమైంది. సెక్యులర్ భావజా లానికి కట్టుబడి ఉన్న పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్ఓ) అవలంబిస్తున్న మెతక వైఖరియే.. ఇజ్రాయిల్ దౌర్జన్యాలకు కారణంగా భావించిన పాలస్తీనియనులు.. క్రమక్రమంగా మత భావజాలం వైపు ఆకర్షితులయ్యారు. పర్యవసానంగా జిహాద్ పంథాను అవలంబించే 'హమాస్' పాలస్తీనియనుల ప్రతినిధిగా అవతరించింది.

1945లో ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితికి నివేదించబడిన మొట్టమొదటి సమస్య.. పాలస్తీనా సమస్యనే. నేటికీ అది అపరిష్కృతంగానే మిగిలి ఉన్నది. పాలస్తీనా భూభాగాల నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని, అక్రమ సెటిల్మెంట్లను తొలగించాలని.. ఐక్యరాజ్యసమితి గత 70 ఏండ్లుగా పదుల సంఖ్యలో తీర్మానాలు చేసింది. అమెరికా అండతో ఇజ్రాయిల్ వాటన్నిటినీ పూర్వపక్షం చేయగలిగింది. ఇజ్రాయిల్ దౌర్జన్యాలకు అడ్డుకట్ట పడాలని, 1948 నాటి సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు కావాలని, ఇకనైనా పాలస్తీనా విషాదానికి ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజము నేడు దృఢంగా కోరుకుంటున్నది. మొన్నటి అక్టోబర్ 7న హమాస్ చేసింది నిస్సందేహంగా టెర్రరిస్ట్ చర్యనే. అయితే ఇజ్రాయిల్ గత 75ఏండ్లుగా టెర్రరిజాన్నే తన రాజ్య విధానంగా పాలస్తీనా ప్రజలపై ప్రయోగిస్తున్నది. తాజాగా చెలరేగిన హింసాచర్యల పరంపరకు మూల కారణం ఇజ్రాయిల్ టెర్రరిజమే. ఇజ్రాయిల్ పాలకుల దురహంకారానికి, అమెరికా సామ్రాజ్యవాదుల తెంపరితనానికీ అడ్డుకట్ట పడాలంటే విశ్వ మానవాళి అభిప్రాయమూ, మద్దతూ మరింత గట్టిగా.. దగాపడిన పాలస్తీనా పక్షాన వినిపించాల్సిన అవసరం నేడున్నది. మహాకవి శ్రీశ్రీ అభిలషించినట్టుగా.. దారుణ ద్వేషాగ్ని పెంచే దానవత్వం నశించాలని, నడుమ తడబడి కడలి మునగక శాంతినావ తీరం చేరాలనీ ఆశిద్దాము.

గాజా మారణకాండ - సొరంగాల్లో ఉప్పునీరు!

> హమాస్ సాయుధుల జాడ కనుగొనటంలో విఫలమైన ఇజ్రాయిల్ తొలుత వారు తలదాచుకుంటున్నట్లు భావిస్తున్న సొరంగాల్లో విషవాయువులను నింపి వెలుపలికి వచ్చేట్లు చేయాలని చూసింది. తాజాగా వాటిని సముద్రపు నీటితో నింపాలని ఏర్పాట్లు చేస్తున్నది. ఈ దుష్ట ఆలోచన గురించి అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. అదే జరిగితే ఇప్పటికే కాలుష్యమైన గాజా ప్రాంతంలో మరిన్ని పర్యావరణ సమస్యలతో పాటు రానున్న అనేక తరాల మీద ప్రతికూల ప్రభావం పడుతుందని, మంచి నీటి వనరులన్నీ ఉప్పునీటితో నిండుతాయని అనేక మంది హెచ్చరిస్తున్నారు.

మానవాళి చరిత్రలో అత్యంత విషాదానికి దారితీసే విధంగా గాజాలో పరిస్థితి ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి రిచర్డ్ పీపర్‌కోన్ చెప్పాడు. పశ్చిమగట్టు ప్రాంతంలో కూడా పాలస్తీనా పౌరుల మీద దాడులు కొనసాగుతున్నాయి. అంబులెన్సులను కూడా ఇజ్రాయిల్ మిలిటరీ అడ్డుకుంటున్నది. గాజాలో పౌరుల సామూహిక వధను ఆపాలని, ఐరాస సభ్యదేశాలు ఈ సంక్షోభంలో జోక్యం చేసుకోవాలని పాలస్తీనాలో మానవహక్కులపై ఐరాస ప్రత్యేక నివేదకురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్ మంగళవారం నాడు కోరారు. ఈ విషాదం మీద స్పందించటంలో అంతర్జాతీయ సమాజం పక్షవాతానికి గురైనట్లుగా ఉందని, ప్రసుతం తీవ్ర మారణహోమ ముప్పు ఉందని హెచ్చరించారు. గాజాలో సంభవిస్తున్న మరణాల్లో సగమే వెల్లడవుతున్నాయని గతంలో తాను చేసిన వ్యాఖ్యకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టీకరించారు. ఆత్మరక్షణ కోసం దాడులు జరుపుతున్నట్లు ఇజ్రాయిల్ చెప్పటాన్ని కూడా ఆమె తిరస్కరించారు. కేవలం హమాస్‌ను మాత్రమే కాదు మొత్తం గాజాను నాశనం చేయటం లక్ష్యమని అల్బనీస్ అన్నారు. ప్రస్తుత యుద్ధం ముగిసిన తరువాత గాజాను మిలిటరీ రహిత ప్రాంతంగా మారుస్తామని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించాడు. పోరు ఎంతకాలం సాగినా కొనసాగించేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు హమస్ సీనియర్ నేత ఒసామా హందన్ చెప్పాడు. పాలస్తీనా అనుకూల, పర్యావరణ పరిరక్షణ కోరే బృందాల పట్ల కఠినంగా వ్యవహరించిన తీరు కారణంగా ప్రపంచ పౌరహక్కుల సూచికలో జర్మనీ దిగజారినట్లు ప్రకటించారు. గాజాలో జరుగుతున్న మానవ సర్వనాశనం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, అంతర్జాతీయ చట్టాలను పాటించాలని, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారానికి యత్నాలను తీవ్రతరం గావించాలని కతార్-సౌదీ సమన్వయ కమిటీ కోరింది. తమ వైమానిక దాడుల్లో అనేకమంది హమాస్ నేతలను హతమార్చినట్లు ఇజ్రాయిల్ చెప్పుకుంది..



ఎం కోటేశ్వరరావు
8331013288

ఏడు రోజుల విరామంలో హమాస్ వద్ద ఉన్న వారిలో వంద మంది బందీలు, ఇజ్రాయిల్ జైళ్లలో అక్రమంగా నిర్బంధంలో ఉన్న పాలస్తీనా పౌరుల్లో 240 మంది విడుదల తరువాత పెద్ద ఎత్తున గాజా మీద ఇజ్రాయిల్ దాడులకు దిగింది. ఇంకా హమాస్ వద్ద 138 మంది బందీలు, వేలాది మంది పాలస్తీనా పౌరులు జైళ్లలో ఉన్నారు. బుధవారం ఉదయానికి అందిన సమాచారం మేరకు గత రెండు నెలల దాడుల్లో 16,248 మంది పాలస్తీనియన్లు మరణించారు. దాదాపు 50వేల మంది గాయపడ్డారు. మరి కొన్ని వేలమంది శిధిలాల కింద మరణించి ఉంటారని భయపడుతున్నారు. కూల్చిన భవనాల శిధిలాలను తొలగించే అవకాశం కూడా లేదు. దాడులను విరమించే వరకు చర్చల ప్రసక్తే లేదని హమాస్, దాడులను కొనసాగించి తీరుతామని ఇజ్రాయిల్ ప్రకటించాయి. ఇదిలా ఉండగా బందీల విడుదలకు ప్రధాని నెతన్యాహు ప్రయత్నించటం లేదంటూ ఇజ్రాయిల్‌లో కుటుంబసభ్యులతో పాటు అనేకమంది తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇజ్రాయిల్ మారణకాండలో 70 శాతం పైగా పిల్లలు, మహిళలే ఉండటం, ఆసుపత్రులు, ఐరాస కేంద్రాలతో సహ నిర్వాసితుల శిబిరాలపై కూడా మారణకాండను కొనసాగించటంతో ప్రపంచ మంతటా తీవ్ర నిరసన వెల్లడవుతోంది. దీంతో ఇజ్రాయిల్ ప్రభుత్వం, దానికి వంతపాడే బిబిసి వంటి మీడియా సంస్థలు, నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న జో బైడెన్ వంటి వారు అరవై రోజుల తరువాత కొత్త పల్లవి అందుకున్నారు. గాజాలోని సొరంగాల్లో దాగి ఉన్నారని భావిస్తున్న హమాస్ సాయుధులను వెలుపలికి రప్పించేందుకు విషపూరిత వాయువులను పంపాలని గతంలో ఇజ్రాయిల్ ఆలోచించింది. ఇప్పుడు దాని బదులు మధ్యధరా సముద్రం నుంచి నీటిని తోడి సొరంగాల్లోకి పంపాలని చూస్తున్నది.

హమాస్ సాయుధులు అక్టోబరు ఏడవ తేదీన ఇజ్రాయిల్ మీద జరిపిన దాడి సందర్భంగా అనేక మంది పిల్లలతో సహా మహిళలపై అత్యాచారాలు చేశారని, అంగవిచ్చేదనలకు పాల్పడ్డారంటూ కొత్త కథనాలను ప్రచారంలోకి తెచ్చారు.ఎలాంటి సందిగ్ధతకు, మినహాయింపులకు తావు లేకుండా ఇజ్రాయిల్ మహిళలపై జరిపిన అత్యాచారాలను ఖండించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నాడు. అంతర్జాతీయ మానవహక్కుల సంస్థలు, బృందాల నుంచి ఎలాంటి ఖండన ప్రకటనలను తాను వినలేదు, చూడలేదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు చెప్పాడు.దక్షిణ గాజాలో రెండు లక్షల మందికి పైగా జనాభా ఉన్న ఖాన్‌యూనిస్ పట్టణాన్ని సర్వనాశనం చేసేందుకు మంగళవారం నుండి ఇజ్రాయిల్ సేనలు విమానాలు, టాంకులతో దాడులు జరుపుతున్నాయి. అక్కడ ఎందరు ప్రాణాలు కోల్పోయిందీ ఇంకా వెల్లడి కాలేదు. పౌరులు పట్టణాన్ని ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మరింత దక్షిణంగా అంటే ఈజిప్టు సరిహద్దు వైపు వెళ్లాలంటూ వెదజల్లిన కరపత్రాలలో పేర్కొన్నారు. తమ భూభాగంలోకి శరణార్థులు రాకుండా ఈజిప్టు సరిహద్దులను మూసివేసింది. ఉత్తర గాజాతో పోలిస్తే దక్షిణ ప్రాంతంలో జన నష్టం జరగకుండా నిర్దిష్ట సమాచారంతో దాడులు జరుపుతున్నట్లు ప్రపంచాన్ని నమ్మించేందుకు ఇజ్రాయిల్ చూస్తున్నది. జనాన్ని అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు వెళ్లిపోవాలని తరుముతున్న ఇజ్రాయిల్ మిలిటరీ నుంచి అమాయకులైన పౌరులకు ఎక్కడా రక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయింది. ఒకసారి ఖాళీ చేసిన ప్రాంతానికి తిరిగి అనుమతించటం లేదు. ఖాన్ యూనిస్ పట్టణం చుట్టూ ఆరు కిలోమీటర్ల పరిధిలో 150ఇజ్రాయిలీ టాంకులు, సాయుధులతో కూడిన అనేక వాహనాలు ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలు చూపుతున్నాయి. యుద్ధ విమానాలు కూడా దాడులు జరుపుతున్నాయి. మరోసారి అక్టోబరు ఏడున హమాస్ జరిపిన మాదిరి దాడులు పునరావృతం కాకుండా చూసేందుకు ఆ సంస్థ మిలిటరీ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసే దిశగా తాము దాడులు జరుపుతున్నట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది.



గత రెండు నెలల దాడుల్లో ఐదువేల మంది హమాస్ తీవ్రవాదులను మట్టుపెట్టామని ఇజ్రాయిల్ చెప్పటం తప్ప ఎలాంటి ఆధారాలను చూపలేక పోయింది. తమ దాడుల్లో మరణించిన నిరాయుధులైన పౌరులను హమాస్ తీవ్రవాదులుగా చిత్రిస్తున్నది. తమ సైనికులు 86 మంది మరణించినట్లు ప్రకటించింది.అన్ని రకాల మత, నైతిక, మానవతా విలువలను ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనాలో మారణకాండ జరుపుతున్నదని ఏడు రోజుల దాడుల విరామం, బందీలు, ఖైదీల విడుదల చర్చలకు మధ్యవర్తిత్వం వహించి కతార్ పాలకుడు హమద్ అల్ తానీ దోహాలో జరిగిన అరబ్ నేతల సమావేశంలో విమర్శించాడు. ఆత్మరక్షణ పేరుతో ఇదంతా చేస్తున్నారని మారణకాండ నేరాన్ని ఆత్మ రక్షణ అనుమతిస్తుందా అని ప్రశ్నించారు. కతార్‌లో హమాస్ రాజకీయ కార్యాలయంతో పాటు అనేక మంది నేతలు అక్కడే ఉంటున్నారు. ఇజ్రాయిల్ షిన్‌బెట్ భద్రతా సంస్థ అధిపతి రొనెన్ బార్ ఒక ఆడియో ప్రకటన చేస్తూ కతార్‌తో సహా హమాస్ నేతలు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేస్తామని బెదిరించాడు. గాజా మీద రెండవ దశ పేరుతో పెద్దఎత్తున దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ సరిహద్దులో ఉన్న లెబనాన్‌ను కూడా కవ్విస్తున్నది. అక్కడ ఉన్న హిజబుల్లా సాయుధులపై జరిపిన దాడిలో లెబనాన్ మిలిటరీ పోస్టులో ఉన్న ఒక సైనికుడి ప్రాణాలు పోయినట్లు లెబనాన్ ప్రకటించింది. సరిహద్దు ఆవల నుంచి తమ మీద దాడి జరిగిందని, క్షిపణులు జనం లేని చోట పడినట్లు, తమ విమానాలు హిజబుల్లా మిలిటరీ కేంద్రాల మీద దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది. ఇజ్రాయిల్ ఆక్రమించిన గోలన్ గుట్టల మీద అక్టోబరు ఎనిమిది నుంచి హిజబుల్లా అడపాదడపా దాడులు జరుపుతున్నది.తరువాత మొత్తం సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

గాజాలో జరుపుతున్న నేరాలను ఇతర ప్రాంతాలకు విస్తరించవద్దని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు హితవు చెప్పాడు. అదే జరిగితే మొత్తం ప్రాంత భద్రతకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించాడు. రాజకీయ మనుగడకోసం నెతన్యాహు మొత్తం ప్రాంతాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాడని విమర్శించాడు. తమ గడ్డ మీద ఉన్న హమాస్ సభ్యులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరపవద్దని టర్కీ హెచ్చరించింది. ఇజ్రాయిల్ భద్రతా సంస్థ అధినేత రొనెన్ బార్ చేసిన ప్రకటనలో లెబనాన్, టర్కీ, కతార్‌లలో ఎక్కడ ఉన్నా హతమారుస్తామని బెదిరింపు ప్రకటన తరువాత టర్కీ నుంచి ఈ ప్రకట నవెలువడింది. గతంలో విదేశీ శక్తుల చట్టవిరుద్ధ పనులను తాము అడ్డుకున్నట్లు గుర్తు చేసింది. అనేక ఏండ్లుగా ఇజ్రాయిల్ మొసాద్ ఏజంట్లు అనేక దేశాల్లో తమ వ్యతిరేకులను హత్య చేస్తున్న సంగతి తెలిసిందే. హమాస్ ఒక విముక్త సంస్థ తప్ప ఉగ్రవాది కాదని అందుకు వారికి ఆశ్రయం కల్పిస్తున్నట్లు గతంలో ఎర్డోగన్ ప్రకటించాడు.

హమాస్ సాయుధుల జాడ కనుగొనటంలో విఫలమైన ఇజ్రాయిల్ తొలుత వారు తలదాచుకుంటున్నట్లు భావిస్తున్న సొరంగాల్లో విషవాయువులను నింపి వెలుపలికి వచ్చేట్లు చేయాలని చూసింది. తాజాగా వాటిని సముద్రపు నీటితో నింపాలని ఏర్పాట్లు చేస్తున్నది. ఈ దుష్ట ఆలోచన గురించి అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. అదే జరిగితే ఇప్పటికే కాలుష్యమైన గాజా ప్రాంతంలో మరిన్ని పర్యావరణ సమస్యలతో పాటు రానున్న అనేక తరాల మీద ప్రతికూల ప్రభావం పడుతుందని, మంచి నీటి వనరులన్నీ ఉప్పునీటితో నిండుతాయని అనేక మంది హెచ్చరిస్తున్నారు. నవంబరు రెండవ వారంలోనే అల్ షాతి నిర్వాసిత శిబిరం సమీపంలో ఐదు భారీ పంపులను ఏర్పాటు చేసింది. మధ్యధరా సముద్రం నుంచి నీటిని తోడి సొరంగాల్లో నింపేందుకే ఈ ఏర్పాటు. హమాస్ సాయుధులను ఏరివేసేందుకు తాము అనేక పద్ధతుల గురించి పరిశీలిస్తున్నామని వాటిలో ఒకటి నీటితో నింపటమని ఇజ్రాయిల్ మిలిటరీ అధికారి చెప్పినట్లు అమెరికా పత్రిక పేర్కొన్నది. అదే జరిగితే అంతర్జాతీయంగా వెలువడే ఖండనలు జోబైడెన్ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తాయని అమెరికా మాజీ అధికారి ఒకడు చెప్పాడు. ఈజిప్టు 2015లో తన భూభాగంలో ఉన్న సొరంగాలను ఉప్పు నీటితో నింపి దొంగ రవాణాను అరికట్టేందుకు పూనుకున్నపుడు ఆ ప్రాంత పంటలు దెబ్బతిన్నట్లు రైతులు ఆందోళన చేశారు.అమెరికా ఇతర ఐరోపా ధనికదేశాల అండచూసుకొని చెలరేగుతున్న ఇజ్రాయిల్ మారణకాండకు ఇంకా ఎంతమంది బలికావాలన్న ప్రశ్న తలెత్తింది. ఈ దారుణాన్ని నివారించటంలో ఐక్యరాజ్యసమితి ఘోరంగా విఫలమైంది.

> గత రెండు నెలల దాడుల్లో ఐదువేల మంది హమాస్ తీవ్రవాదులను మట్టుపెట్టామని ఇజ్రాయిల్ చెప్పటం తప్ప ఎలాంటి ఆధారాలను చూపలేకపోయింది.తమ దాడుల్లో మరణించిన నిరాయుధులైన పౌరులను హమాస్ తీవ్రవాదులుగా చిత్రిస్తున్నది. తమ సైనికులు 86 మంది మరణించినట్లు ప్రకటించింది.అన్ని రకాల మత, నైతిక, మానవతా విలువలను ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనాలో మారణకాండ జరుపుతున్నదని ఏడు రోజుల దాడుల విరామం, బందీలు, ఖైదీల విడుదల చర్చలకు మధ్యవర్తిత్వం వహించి కతార్ పాలకుడు హమద్ అల్ తానీ దోహాలో జరిగిన అరబ్ నేతల సమావేశంలో విమర్శించాడు. ఆత్మరక్షణ పేరుతో ఇదంతా చేస్తున్నారని మారణకాండ నేరాన్ని ఆత్మరక్షణ అనుమతిస్తుందా అని ప్రశ్నించారు.

జీవనదిని..!

ఎచ్చోట ఆవిర్భవించితినో
మరెచ్చోట ఐక్యమైతనో
ఎరుగకనే సాగిపోతున్న
ఆర్ధ్ర గీతాన్ని అలుపెరుగక
కదిలిపోతున్న ప్రవాహాన్ని..

వంకలు టింకలుగా సాగిపోయే
నా అడుగుల సవ్వడి
పుడమి తల్లికి పులకరింతల
పరవశాలు నా నడకల కింద
తన అరచేతులను పరచి
లాలిస్తుంది.
నేను పల్లవించిన చోటల్లా
పట్టంచు పచ్చచీర పురి
విప్పుతూంటుంది..!

జీవి ఆవిర్భావం
జీవజాలం నాలోంచేనని,
నారూ నీరూ ఊరూ ఉనికి
నేనే నని తెలిసీ, నా తొవ్వన
కాలుష్యకాసారపు జాడలని
విరజిమ్ముతూ
ముప్పును తెచ్చుకుంటారు
మూర్ఖశిఖామణులు కొందరు..!
విసిగి వేసారి వికటించి
ఘనీభవించాలనుకుంటాను
కానీ,

అది నా తత్వం కాకే,
అస్తిత్వ పరిరక్షణార్థం
ప్రళయాగ్నినై
పొంగి ఉప్పొంగి
ప్రక్షాళింపచేస్తా.!

ఓ మారు జలపాతమై
అఖాతమై
అలల తరంగిణినై
శిఖరాల శిరస్సులోంచి తేలిపోతో
సాగిపోతూనే ఉంటా..!

వాగులూ వంకలూ
జింక పిల్లలై పరవళ్ళతో
నా లోకి చేరి,
నన్ను మరింత విస్తృతం చేస్తూ
జీవనదిని చేసి
ప్రవహింపచేస్తూనే ఉన్నాయి.!

- నాంపల్లి సుజాత,
9848059893

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 07-12-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 336 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

అంబేద్కర్.. సామాజిక విప్లవవేత్త

- మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి
- అంబేద్కర్ 67వ వర్థంతి సభలో సీతారాం ఏచూరి



వివరాలు 15లో..

నేడు రేవంత్ ప్రమాణ స్వీకారం



సోనియాతో రేవంత్

పీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చిన ఎనుముల రేవంత్‌రెడ్డి... తెలంగాణ మూడో ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఢిల్లీలో 'మొత్తం ప్రక్రియ'ను ఆయన పూర్తి చేసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక తదితరులతో ఆయన వరుసగా భేటీ అయ్యారు. మరోవైపు ప్రమాణ స్వీకారానికి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. సంబంధిత ఏర్పాట్లను సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తాతో కలిపి పరిశీలించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎస్

హాజరు కానున్న అగ్రనేతలు..

ముహూర్తం మధ్యాహ్నం 1.04 గంటలు





- ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహా అతిరథ మహారథుల రాక
- కేసీఆర్, చంద్రబాబు, జగన్, స్టాలిన్‌లకు ఆహ్వానం
- ప్రజా ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి రావాలంటూ ప్రజలకు రేవంత్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - ఢిల్లీ, హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్‌రెడ్డి... కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సుల కోసం మంగళవారం ఢిల్లీ వెళ్లిన సంగతి విదితమే. ఆయన బుధవారం కూడా హస్తినలో బిజీబిజీగా గడిపారు. మంగళవారం అర్ధరాత్రి వరకు ఏఐసీసీ పరిశీలకుడు, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, రాష్ట్ర వ్యవహారాల మాజీ ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్‌లతో భేటీ అయిన ఆయన, పలు అంశాలపై చర్చించారు. తనను అధిష్టానం సీఎల్పీ నేతగా ప్రకటించడంలో కీలకపాత్ర పోషించినందుకు ...6లో



ప్రమాణ స్వీకారానికి ముస్తాబవుతున్న ఎల్బీ స్టేడియం

ఎల్బీ స్టేడియంలో సర్వం సిద్ధం

సీఎస్ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు

- సాధారణ ప్రజల కోసం 30 వేల సీట్లు
- లక్ష మందికి పైగా వస్తారని అంచనా
- నేరుగా చూడలేని వారి కోసం ఎల్‌ఈడీ తెరలు
- ఎల్బీ స్టేడియం పరిసరాల్లో భారీ బందోబస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ మూడో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం ముస్తాబైంది. మైదానంలో మొత్తం మూడు వేదికలను ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికపై రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 1.04 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎడమ వైపు 63 సీట్లతో ఎమ్మెల్యేల కోసం, కుడి వైపు వీవీఐపీల కోసం 150 సీట్లతో రెండు వేదికలను సిద్ధం చేశారు. 8వ గేటు నుంచి రేవంత్ స్టేడియంలోకి రానున్నారు. మూడు వేదికలతో పాటు అమర వీరుల కుటుంబాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీల అధ్యక్షులతో పాటు తెలంగాణలో సాధారణ ప్రజలను సైతం రేవంత్ రెడ్డి ప్రమాణ సీకారోత్సవానికి ఆహ్వానించారు. స్టేడియం కేపాసిటీ 80 వేలు కాగా, ...6లో

శ్వేతపత్రాలే..

- అన్ని శాఖల వివరాలు సేకరణ
- ఆర్టీఐ సమాచారం ఇవ్వని వాటిపై ప్రత్యేక దృష్టి
- జనం ముందు బీఆర్ఎస్ సర్కార్‌ను దోషిగా నిలపడమే లక్ష్యం
- మల్లు రవికి ప్రత్యేక బాధ్యతలు

6లో..



ప్రజల్లో ఉందాం.. ఫైట్ చేద్దాం...

కార్యకర్తలకు కేసీఆర్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసి ఎవరూ నిరుత్సాహపడొద్దు.. మరింత పట్టుదలతో పని చేసి, పార్టీని బలోపేతం చేద్దామంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ...15లో

కాంగ్రెస్ కర్తవ్యం ఏమిటి?

వేగంగా పావులు కదపాలి..

- యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలి
- మిత్రపక్షాలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి
- అప్పుడే విజయం
- రాజకీయ పరిశీలకుల మనోగతం

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనూహ్యంగా పరాజయం పాలైంది. ఈ లోటును తెలంగాణలో సాధించిన విజయం ఎంతమాత్రం పూడ్చలేదు. ఓ విధంగా చూస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి, బీజేపీ దూకుడుకు కళ్లెం వేయాలని ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు మింగుడు పడనివే. బీజేపీ యేతర శక్తులు, పార్టీలు ఈ పరాజయ భారం నుంచి కోలుకొని రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ఎంత త్వరగా సన్నద్ధమవుతాయన్నదే ఇప్పుడు ప్రశ్న. సహజంగా ఇందులో కాంగ్రెస్ బాధ్యతే ఎక్కువగా ఉంటుంది. శాసనసభ ఎన్నికల్లో కొంపముంచిన అంతర్గత కుమ్ములాటలకు స్వస్తి చెప్పని పక్షంలో భాగస్వామ్య పక్షాలు, ప్రజల్లో విశ్వాసం నెలకొల్పడం చాలా కష్టమని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. హిందీ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్, ప్రియాంక సుడిగాలి పర్యటనలు చేసినప్పటికీ ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ హవా కొనసాగింది. రాహుల్, ప్రియాంక ఆధిపత్యం మాత్రమే కొనసాగితే అది ఆరోగ్యకరమైన, వాంఛనీయమైన పరిణామం కాదు. తాము ఎంతగా కష్టపడుతున్నా ప్రయోజనం కలగడం లేదన్న వాస్తవాన్ని వారిద్దరూ గుర్తించాల్సిన తరుణం ఆసన్నమైంది. కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్, అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘేల్ వంటి అలసిపోయిన ...15లో

మహిళల ఉచిత ప్రయాణం అప్పుడే సాధ్యం...



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించి, వాటిని ఖచ్చితంగా అమలు చేస్తామని, ఆ హామీలకు చట్ట భద్రత కల్పిస్తామని చెప్పింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని కైవసం చేసుకొన్నది. రేవంత్‌రెడ్డి నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు బస్‌లలో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న హామీ వెంటనే అమలులోకి తెచ్చేందుకు అవకాశం వుంది.

మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన రాష్ట్రాలలో తెలంగాణ 5వ రాష్ట్రం అవుతుంది. ఇంతకుముందే ఢిల్లీ (అక్టోబర్ 27, 2019), పంజాబ్ (ఏప్రిల్, 2021) తమిళనాడులో 2021 జూన్ నుంచి, కర్నాటకలో 2023 జూన్ నుంచి అమలులో వుంది. రెండు ఆప్ పాలిత రాష్ట్రాలు కాగా, ఒకటి డీఎంకే, మరొకటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రం. మనది అయిదవది. ఇతర రాష్ట్రాల అనుభవాలను పరిశీలించి మన రాష్ట్రంలో రాబోయే ఆటంకాలను, అధిగమించే మార్గాలను రేవంత్‌రెడ్డి సర్కార్ అన్వేషించాలి.

ఆటంకాలివి...

రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకు బస్‌లు లేకపోవడం, ఉన్న రూట్లలో కూడా సరిపోయినన్ని బస్‌లు లేకపోవడం, సరైన ఫ్రీక్వెన్సీలో బస్‌లు లేకపోవడం ప్రధాన ఆటంకంగా వుంది. ఇది ప్రత్యేకంగా పంజాబు రాష్ట్రంలో వ్యక్తమైంది. వాస్తవంగా గ్లోబల్ స్టాండర్డ్స్ ప్రకారం ప్రతి 1,00,000 మంది జనాభాకి 50-120 బస్‌లు ఉండాల్సి వుండగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కలిపి 8 లక్షల ...6లో

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నాం

రేవంత్‌కు శుభాకాంక్షలు

- బీజేపీ భావజాలాన్ని ఎదుర్కోవాలి
- ఓడితే కుంగడం.. గెలిస్తే పొంగిపోయేవారం కాదు
- డబ్బు ప్రభావం, ప్రలోభాలకు.. ఓటు బ్యాంకు చెదిరిన మాట వాస్తవం
- మరింత సేవా దృక్పథంతో ముందుకు సాగుతాం
- నిరంతరం ప్రజల వెంటే ఉంటాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-నేలకొండపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి పార్టీ రాష్ట్ర కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో (రావెళ్ల భవనం) పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు ...15లో

సర్పంచ్ ఎన్నికలొస్తున్నాయ్

- నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు
- ప్రిసైడింగ్, పోలింగ్ సిబ్బంది దేటా పంపాలని ఆదేశం
- 30లోపు వివరాలివ్వాలని సర్క్యులర్ జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసి వారం కాకముందే రాష్ట్రం గ్రామపంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నది. జనవరిలో సర్పంచ్ ఎన్నికల నగారా మోగనున్నది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సంబంధింత కసరత్తు ప్రారంభించింది. వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారుల నియమాకం తదితర వివరాలను ఈ నెల 30వ తేదీలోపు పోలింగ్ పర్సనల్ ర్యాండమైజేషన్ సిస్టమ్ (పీపీఆర్)లోని టీపోల్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌లో ...15లో

తుఫాన్‌తో అతలాకుతలం

తీవ్రంగా నష్టపోయిన పంటలు

- పొంగుతున్న వాగులు, వంకలు, ప్రాజెక్టులు
- దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి : బాధిత రైతులు
- ప్రాణాలకు తెగించి..వాగు దాటిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-నల్లబెల్లి/ఏటూరు నాగారం ఐటీడీఏ/విలేకరులు

ఏపీలో తీరం దాడిన మిగ్‌జాం తుఫాను రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో ఆరుకాలం కష్టపడి రైతులు పండించిన పంటలు చేతికందే సమయంలో అందకుండా నీటి పాల య్యాయి. వాగులు, వంకలు, ప్రాజెక్టులు పొంగి ప్రవహిస్తు న్నాయి.


పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఖమ్మం జిల్లా రఘు నాథపాలెం, కారేపల్లి, కామేపల్లి, ముదిగొండ, నేలకొండపల్లి, ఎర్రు పాలెం మండలాల్లో కోసిన ...15లో



ఖర్చు చేయని ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు

- ఏడాదిలోనే రూ.13,961.54 కోట్లు రద్దు
- గత ఐదేండ్లలో మరుగునపడ్డ రూ.71,686 కోట్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



2022-23లో రూ.13,961.54 కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదని, దీంతో ఆ మొత్తం నిధులు రద్దు అయ్యాయని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథ్వాలే తెలిపారు. రాజ్యసభలో సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బుధవారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు. గత ఐదేండ్లలో ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన వేల కోట్ల ...15లో

మిస్టర్ యాడ్స్ నుంచి చీఫ్ మినిస్టర్ దాకా..

సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి రేవంత్



- మిత్రమండలి పేరుతో సంక్షేమ కార్యక్రమాలు
- మాటల్లో చురుకుదనం, పనుల్లో చాకచక్యం

చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు

నేడు సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణంతో కొండారెడ్డిపల్లిలో సంబురాలు

మిస్టర్ యాడ్స్ నుంచి చీఫ్ మినిస్టర్ స్థాయికి ఎదిగిన రేవంత్‌రెడ్డిది సామాన్య మధ్యతరగతి కుటుంబం. చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు కల్గిన ఆయన రాజకీయాలకు ముందే మిత్రమండలి పెట్టి సేవాకార్యక్రమాలు కొనసాగించారు. మాటల్లో చురుకుదనం.. పనుల్లో చాకచక్యం ఆయన సొంతం. మొఖంలో చిరునవ్వు.. మాటల్లో సూటిదనం ఉంటుంది. ఆయన సొంత ఊరు నల్లమల అటవీ ప్రాంతం అయిన అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి. గ్రామస్తులకు ఆయనంటే ఆదరాభిమానాలు, ఎంతో ఆప్యాయత.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డి సామాన్య కుటుంబంలో **1969లో** పుట్టారు. యెనుముల నర్సింహారెడ్డి- రామచంద్రమ్మకు ఎనిమిది మంది సంతానం. వారిలో ఒకరు కూతురు, ఏడుగురు కుమారులు. అందులో నాల్గో కుమారుడు రేవంత్‌రెడ్డి. భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుమతమ్మ, తిరుపతిరెడ్డి, రేవంత్‌రెడ్డి, జగాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి ఉన్నారు. పెద్ద అన్న భూపాల్‌రెడ్డి పోలీస్ కానిస్టేబుల్‌గా వనపర్తిలో ఉద్యోగం చేసేవారు. అక్కడే ఆయన తమ్ముళ్లు విద్యాభ్యాసం పూర్తి చేశారు.

మాటల్లో భరోసా..

సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఆయన సొంతూరు కొండారెడ్డిపల్లిలో గ్రామస్తులు సంబురాలు చేసుకుంటున్నారు. తమ ప్రాంతం అభివృద్ధిపై వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రేవంత్‌రెడ్డి అనుకున్నది సాధించి తీరుతాడనే నమ్మకం ఉండేదని, అది ఈ రోజు నిరూపించారని గ్రామస్తులు 'నవతెలంగాణ'కు తెలియజేశారు. ఆయన పలకరింపులు మాకు భరోసానిస్తాయని తెలిపారు. 20 ఏండ్ల వయసులోనే రేవంత్ మిత్ర మండలి అనే పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పలువురు తెలిపారు. గ్రామంలో ఆటలు, పండుగల సందర్భంగా ఉత్సవాలు నాటికలు తదితర కార్యక్రమాలను దగ్గరుండి చేయించేవారని గుర్తు చేసుకున్నారు. రేవంత్ నేడు 54 ఏండ్ల వయసులోనూ.. ఎంతో చురుగ్గా ఉన్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వారంతా ఇప్పుడు వివిధ వ్యాపారాలు, పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. రేవంత్ ఒకటో తరగతి నుంచి ఐదు వరకు కొండారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివారు. ఆరు, ఏడు తరగతులు సమీప గ్రామమైన తాండ్ర, 8 నుంచి 10 వరకు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల వనపర్తిలో చదివారు. ఇంటర్ సైతం అక్కడే పూర్తి చేశారు. డిగ్రీని ఏవీ కళాశాల దోమలగూడ హైదరాబాద్‌లో చదివారు. ఆ తర్వాత మిస్టర్ యాడ్స్ పేరుతో ఓ ప్రింటింగ్ మిషన్ పెట్టుకుని ఫ్లెక్సీలను తయారు చేసేవారు. ఆ తర్వాత రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేశారు. తదనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత సూదిని జైపాల్‌రెడ్డి తమ్ముని కుమార్తె సూదిని గీతను ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. వారికి ఒక కుమార్తె.

రాజకీయంగా అంచెలంచెలుగా..

రేవంత్‌రెడ్డి 2006లో మిడ్జిల్ మండల జడ్పీటీసీగా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలు రాజకీయ పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నుంచి కొడంగల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అదే నియోజకవర్గం నుంచి 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014-17 మధ్యలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఓడిపోయారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మల్కాజిగిరి నుంచి గెలుపొందారు. 2021 జూన్ 26న టీపీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి, పార్టీని విజయతీరాలకు చేర్చడంలో తీవ్రంగా శ్రమించారు. 2023 డిసెంబరు 3న కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.

సీఎంగా రేవంత్‌రెడ్డి అన్ని రకాలుగా అర్హులు



సీఎం పదవికి రేవంత్‌రెడ్డి అన్ని రకాలుగా అర్హులు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా పాలమూరు -రంగారెడ్డి పూర్తి చేసి వంగూరు చివరి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి.

ఎంపీపీ భీమమ్మ లాలూ యాదవ్, వంగూరు మండలం



రేవంత్‌రెడ్డి ప్రజల మనిషి



రేవంత్‌రెడ్డి ప్రజల మనిషి. ఆయన సీఎం అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అతివేగంగా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా రైల్వే లైనుతో పాటు పారిశ్రామిక కారిడార్‌గా వృద్ధి చెందాలి. ఉమ్మడి జిల్లా వరప్రదాయినైన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు త్వరితగతిన పూర్తవుతుందనే నమ్మకం ఉంది. వలసల జిల్లా రూపురేఖలు మారుతాయి.

- కొలుకులపల్లి లింగమయ్య, కొండారెడ్డిపల్లి

నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తారు



నిరంతరం ప్రజల కోసమే పరితపించే రేవంత్ సీఎం కావడం సంతోషంగా ఉంది. ముఖ్యంగా ఆయన ఉమ్మడి కుటుంబంలో ఉండి ఎల్లపుడూ.. మా అభివృద్ధిని కాంక్షించారు. గ్రామం, జిల్లా ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకునేవారు.

- గోపాల్‌రెడ్డి- రేవంత్‌రెడ్డి చిన్నాన్న, కొండారెడ్డిపల్లి

హాజరు కానున్న అగ్రనేతలు..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఉదయం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి(ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్‌ను ఆయన నివాసంలో కలిసిన రేవంత్... ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రివర్గ కూర్పుపై చర్చించినట్టు తెలిసింది. సామాజిక వర్గాలు, ప్రాంతాల వారీగా కేటాయించబోయే పదవులపై వారు సమాలోచనలు చేశారు. అక్కడి నుంచి రేవంత్ నేరుగా 10-రాజాజీ మార్గ్‌లోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలంటూ ఆహ్వానం పలికారు. దాదాపు అరగంటకు పైగా ఖర్గేతో ఆయన చర్చలు జరిపారు. ఆ భేటీని ముగించుకుని 10-జన్‌పథ్‌కు చేరుకున్నారు. తొలుత కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని కలిసి కృతజ్ఞతలు తెలిపి, ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అదే నివాసంలో అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీలను కలిశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలంటూ విజ్ఞప్తి చేశారు. అక్కడి నుంచి నేరుగా హర్యానా ఎంపీ దీపేందర్ సింగ్ హుడాను కలిసి ఆహ్వానించారు. ఆ తర్వాత పార్లమెంట్‌కు చేరుకున్న రేవంత్ అక్కడి ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కాగా, రేవంత్ ప్రమాణ స్వీకారానికి హాజరవుతారా? అని పార్లమెంట్ నుంచి బయటకు వస్తోన్న సోనియాను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... 'హాజరు కావచ్చు' అని ఆమె బదులిచ్చారు.

తెలంగాణలో ప్రజా సర్కార్ : రాహుల్ గాంధీ

రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ట్విట్టర్ (ఎక్స్)లో స్పందించారు. రేవంత్ నాయకత్వంలో తమ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చటం ద్వారా ప్రజా సర్కార్‌ని నిర్మిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అభినందనల వెల్లువ

పార్లమెంటులో సహచర ఎంపీల నుంచి రేవంత్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఆయన పార్లమెంట్‌కు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఎంపీలు రేవంత్ కోసం ఎదురుచూశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు చెందిన పార్లమెంట్ ఓల్డ్ బిల్డింగ్‌లోని 64వ నెంబర్ రూంలో రేవంత్‌కు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. అనంతరం పార్లమెంట్ నుంచి బయటకు వస్తోన్న రేవంత్‌ను బీఆర్ఎస్ ఎంపీ రాములు నాయక్ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీలు రఘురామ కృష్ణంరాజు, రమ్య హరిదాసు, మనీష్ తివారీ తదితరులు రేవంత్‌తో ఫోటోలు దిగారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మరోసారి ఢిల్లీ వస్తాననీ, అప్పుడే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

మాణిక్‌రావ్ ఠాక్రేతో భేటీ

తన పర్యటన ముగించుకుని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు బయలు దేరిన రేవంత్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే నుంచి ఫోన్ రావడంతో వెనుదిగారు. అనంతరం ఆయనతో భేటీ అయ్యారు. దాదాపు 40 నిమిషాలకుపైగా సాగిన ఈ సమావేశంలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, అతిథులకు ఆహ్వానం, ఏఐసీసీ అగ్రనేతల రాక తదితర అంశాలపై చర్చించారు. రేవంత్‌తోపాటు ప్రమాణ స్వీకారం చేయబోయే మంత్రుల వివరాలపై కూడా ఇరువురూ చర్చించినట్టు తెలిసింది. సమావేశం ముగిసిన తర్వాత రేవంత్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు పయనమయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులున్నారు.

శ్వేతపత్రాలే...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోని అన్ని ప్రభుత్వ పథకాలపై శాఖల వారీగా అధికారిక వివరాలు సేకరించి, శ్వేతపత్రాలు విడుదల చేయాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నది. వీటన్నింటినీ తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి, ప్రజలకు వాస్తవాలు వివరించడంతో పాటు, బీఆర్ఎస్ పాలనలోని అవినీతి, ఆశ్రితపక్షపాతాన్ని జనం ముందు ఉంచేలా వ్యూహరచన చేస్తున్నారు. దీనికి సంబంధించి కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవికి ఆ బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది. దానిలో భాగంగానే ఆయన ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన ఫైళ్లను సిద్ధం చేయాలని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను కోరారు. అలాగే విద్యుత్ కొనుగోళ్ల పదేండ్ల వ్యవహారాలపైనా డిస్కంల నుంచి అధికారిక సమాచారాన్ని ఇవ్వాలని కోరినట్టు సమాచారం. పురపాలక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన వివరాలు కూడా సిద్ధం చేయాలని ఇప్పటికే ఆయా శాఖల ఉన్నతాధికారులను కోరినట్టు తెలిసింది. ఈ పదేండ్లలో మొత్తం ప్రభుత్వ శాఖలు చేసిన జమా ఖర్చులు, ఆయా శాఖల ద్వారా చేపట్టిన పనులు, కాంట్రాక్టర్ల వివరాలు సహా అన్నింటినీ సిద్ధంచేయాలని మల్లు రవి కోరారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఒక ఎత్తు అయితే, ప్రజలో బీఆర్ఎస్ అక్రమాలపైనా విస్తృత చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలోనూ రేవంత్‌రెడ్డి సహా అగ్రనేతలంతా ఇవే విషయాలను బహిరంగ సభల్లో ప్రస్తావించారు. ఇప్పుడు ఆ వివరాలన్నింటినీ శ్వేతపత్రాల రూపంలో ప్రజల్లో చర్చకు పెట్టాలని భావిస్తున్నారు. త్వరలోనే లోక్‌సభ ఎన్నికలు కూడా వస్తుండటంతో ఈ శ్వేతపత్రాలపై చర్చ ప్రజల్లో బలంగా జరుగుతుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నదని ఆపార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై సబ్‌స్టేషన్లలో లాగ్‌బుక్‌ల సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని ముందస్తుగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖల ముఖ్య కార్యదర్శులకు కూడా ఆయా ప్రాజెక్టుల డీపీఆర్‌లు, అంచనాలు, పెరిగిన వ్యయం వంటి అన్ని అంశాల వివరాలు కోరినట్టు సమాచారం. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ముఖ్యంగా కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి 'గత ప్రభుత్వాలు' అంటూ తీవ్రస్థాయి ఆరోపణలు, విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అదే తరహాలో శ్వేతపత్రాలను ముందుపెట్టి, బీఆర్ఎస్ నిర్వాకాలను అటు ప్రజల్లో, ఇటు అసెంబ్లీ వేదికగా ఎండగట్టాలని భావిస్తున్నారు. సహజంగా ఏటా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టుల్లోని లోపాలను ఎత్తి చూపుతూ నివేదికల్ని అందచేస్తుంది. వాటిలో తీవ్ర విమర్శలు ఉండటంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కాగ్ రిపోర్టులను సకాలంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదు. అదే సమయంలో అనేక ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద అడిగిన సమాచారాన్ని కూడా ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరాకరించింది. అంతటి గోప్యత ఎందుకు పాటించారనే అంశాలపై ఇప్పుడు చర్చ జరుగుతున్నది. ఆర్టీఐ పెండింగ్ దరఖాస్తుల ఆధారంగా ఆయా శాఖల వివరాలను కోరుతున్నట్టు సమాచారం. ఈ పెండింగ్ దరఖాస్తుల్లో కాంగ్రెస్‌పార్టీ తరపున, వ్యక్తిగతంగా రేవంత్‌రెడ్డి, అతని అనుచరులు వేసిన దరఖాస్తులు కూడా ఉన్నాయి. అసెంబ్లీ తొలి సమావేశాల నాటికి ఆ సమాచారాన్నంతా క్రోడీకరించి, శ్వేతపత్రాల రూపంలో ప్రజల్లో పెట్టాలని కాంగ్రెస్ భావిస్తుంది. ప్రస్తుతం ఆ బాధ్యతలను మల్లు రవి నిర్వహిస్తున్నారు. ఆయా శాఖల వివరాలను అధికారులు అనధికారికంగా సచివాలయం నుంచి ఇస్తున్నారని తెలిసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తక్షణం అలాంటి పనులు ఆపేయాలని ఆదేశించారు. ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే దీనిపైనే ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉద్యోగుల మధ్య తీవ్ర చర్చ జరుగుతున్నది.

మహిళల ఉచిత ప్రయాణం అప్పుడే సాధ్యం..

(మొదటిపేజీ తరువాయి)

బస్సులు ప్రజా రవాణాలో (ఆర్టీసి)లో ఉండాలి. కానీ, కేవలం 1,40,000 బస్‌లు మాత్రమే వున్నాయి. అందుకని పెరిగిన ప్రయాణీకుల అవసరాల మేరకు బస్‌ల సంఖ్య పెంచాలి. అలా పెంచడానికి అవసరమైన నిధులు ఆర్టీసిల వద్ద లేవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మూలధన పెట్టుబడిని 1989 నుంచి నిలిపివేశాయి. ఆర్టీసీ బస్‌లు విస్తరించవద్దని ఆనాటి ప్లానింగ్ కమీషన్ ఆర్టీసిలను ఆదేశించింది. ఇన్ని ఆటంకాల మధ్య ప్రస్తుతం పెరిగిన అవసరాలకు అనుగుణంగా విస్తరించాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వాలి. దాదాపు ఏ రాష్ట్రము అలా నిధులు ఇవ్వడం లేదు.

అలాగే ఉచిత ప్రయాణానికి అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వాలు రీ-ఇంబర్స్ చేయాలి. తమిళనాడు ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరం 1600 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరం 2800 కోట్లు బడ్జెట్‌లో ఉచిత ప్రయాణం కోసం కేటాయించింది. ఢిల్లీ ప్రభుత్వం 1000 కోట్లు, కర్నాటక ప్రభుత్వం రూ.4600 కోట్లు కేటాయించాయి. కానీ పంజాబ్‌లో ఇది గతుకుల రోడ్‌లో నడుస్తున్నది. అందుకని ఆర్టీసి విస్తరణ, నిధులు కేటాయింపు, కేటాయించిన నిధులు సక్రమంగా ఆర్టీసికి అందించకపోవడం అనేది ప్రధానమైన ఆటంకంగా వుంది. దీనిని అధిగమించకుండా ఈ పథకం విజయవంతంగా దీర్ఘకాలం నడవడం కష్టం.

తెలంగాణాలో ఏమి చేయాలి ?

అమలులో ఉన్న 4 రాష్ట్రాలలోని ఏ విధానాన్ని మన రాష్ట్రంలో అమలు చేస్తారో ప్రభుత్వం నిర్ణయించాలి. మన రాష్ట్రంలో 2023 అక్టోబర్ నాటికి 1497 రెవెన్యూ గ్రామాలకు బస్ సౌకర్యం లేదు. కాబట్టి ఈ గ్రామాలకు అన్నింటికి బస్ సౌకర్యం విస్తరించాలి. కేవలం స్కూల్ పిల్లల కోసమే నడుపుతున్న అనేక గ్రామాలకు బస్‌ల సంఖ్యను, ట్రిప్‌ల సంఖ్యను విస్తరించాలి. అలాగే హైదరాబాద్ నగరంలో 2020 నుండి రద్దు చేసిన 1000 బస్‌లను తిరిగి పునరుద్ధరించాలి. అర్బన్ ఏరియాతో పాటు నగరంలో బస్‌ల సంఖ్యను పెంచాలి. ఆర్టీసి ఇప్పటికే అప్పుల్లో వుండి, వాహనాలను సమకూర్చుకొనే స్థితిలో లేదు. అందుకని తక్షణమే రాష్ట్రంలో 3000 కొత్త బస్‌లను (రీ-ప్లేస్‌మెంటు కాదు) ఆగ్‌మెంటేషన్ కోసం తేవాలి. అందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి కేటాయించాలి.

తెలంగాణ రాష్ట్రంలో వున్న గృహాలలో 62.65% గ్రామీణ ప్రాంతంలో వుండగా, జనాభాలో 61.12% ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో వున్నారు. మొత్తం జనాభాలో 48.50% మహిళా జనాభా వుంది. కాబట్టి ఉచిత ప్రయాణం ప్రకటిస్తే వీరందరి ప్రయోజనాలను తీర్చ గలిగేలా వుండాలి. ఈ మొత్తం రీఎంబర్స్ చేయాలి. బడ్జెట్‌లో పెడ్తున్న డబ్బుల్లో సగం ఆర్టీసికి ఇవ్వని అనుభవం పునరావృతం కారాదు. విద్యార్థులకు, ఇతరులకు ఇస్తున్న రాయితీ విలువ రాష్ట్రంలో 1000 కోట్లు వుంటే, మహిళలకు ఉచిత ప్రయాణం విలువ మరెన్ని కోట్లు ఉంటుందో! ఈ మొత్తం రీయంబర్స్ చేయాలి. సరిపోయినన్ని బస్‌లు, సౌకర్యాలు కల్పించకపోతే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుంది. స్థూలంగా ఇవన్నీ జరిగితే ఆర్టీసి కూడా అభివృద్ధి చెందుతుంది. విస్తరిస్తుంది. దానితో పాటుగా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కూడా మెరుగవుతాయి. లేకపోతే మరో వాగ్దానం అయిన ఉద్యోగాల కల్పన అటకెక్కుతుంది. ఇవన్నీ జరిగితే మహిళల ఉచిత ప్రయాణం అనేది ఆర్టీసికి లాభం కలిగించేదే తప్ప భారం కాదు.

ఎల్బీ స్టేడియంలో సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల కోసం 30 వేల సీట్లను ఏర్పాటు చేశారు. దాదాపు లక్ష మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావిస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నేరుగా చూడలేని వారి కోసం స్టేడియం చుట్టూ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకు ండా సీసీ కెమెరాలతో పాటు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మహబూబా, అలియా కాలేజీల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గోండు, డప్పు, ఒగ్గు, బోనాలు, షేరీ బ్యాండ్ కళాకా రులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నారు. హుస్నా బాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్, నేతలు మల్లు రవి, వేం నరేం దర్ రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, మున్సీతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ పార్టీ నాయ కులు సైతం ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు.

పరిశీలించిన సీఎస్

ఎల్బీ స్టేడియంలో గురువారం జరగనున్న ప్రమాణ స్వీకార ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, అడిషనల్ డీజీలు సీవి ఆనంద్, శివధర్‌రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా, ముఖ్య కార్యదర్శులు శైలజా రామయ్యర్, రిజ్వీ, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్‌లతో కలిసి పర్యవేక్షించారు. శానిటేషన్ ఏర్పాట్లపై ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ఇతర ప్రముఖులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్టేడియంలో మంచినీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారని, వారికి ప్రత్యేకంగా గ్యాలరీల ఏర్పాటుతోపాటు తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాణ స్వీకారం పూర్తయ్యే వరకు కాంగ్రెస్ నేతలతో పాటు పోలీసులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.



నాకు తెలియకుండా ఒక్క ఫైల్ బయటకెళ్లొద్దు

బీఆర్ఎస్ నేతల కదలికలపై సీఎస్ దృష్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"నాకు తెలియకుండా ఒక్క ఫైల్ కూడా బయటకెళ్లొద్దు... మాజీ మంత్రులు తమ కార్యాలయాల ఫర్నీచర్, ఇతర వస్తువులు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి" అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరనున్న క్రమంలో పలువురు మంత్రుల పేషీల నుంచి ఫైళ్లు మాయమవుతున్నాయని వస్తున్న వార్తల నేపథ్యంలో సీఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. మంత్రుల కార్యాలయాల్లో పని చేసే సిబ్బందితో పాటు, బీఆర్ఎస్ కార్యకర్తలపై దృష్టి పెట్టాలని ఆమె అధికారులకు సూచించారు. సీఎస్ ఆదేశాల నేపథ్యంలో సచివాలయం నుంచి ఒక్క ఫైల్‌ను కూడా బయటకు వెళ్లనీయడం లేదు. చివరికి మాజీ మంత్రుల పర్సనల్ పేపర్లను కూడా తీసుకెళ్లనివ్వడం లేదని తెలుస్తోంది. కార్యాలయాలు ఖాళీ చేస్తున్న మంత్రుల పేషీల్లోకి జీఏడీ అధికారులు వచ్చి, తీసుకెళుతున్న వస్తువుల వివరాలను పరిశీలించి లెక్కలు రాసుకుంటున్నారు. ప్రతి బ్యాగును సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేస్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు మాజీ మంత్రుల పేషీలకు వెళ్లిన ఫైల్స్ అన్నీ వెనక్కి వచ్చాయా? ప్రస్తుతం ఎక్కడున్నాయని అధికారులు ఆరా తీస్తున్నారు.

అంబేద్కర్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాళులర్పించారు. 65వ వర్ధంతిని పురస్కరించుకుని ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలకు పౌర హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయంతో కూడిన విస్తృతమైన రాజ్యాంగాన్ని అందించడానికి ఆయన చేసిన నిర్విరామ కృషి యావత్ దేశం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా

- ప్రజాగొంతుకగా పనిచేస్తా : సన్మాన సభలో కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో మతోన్మాదం, మనువాదానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను విస్తృతంగా నిర్మించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా పిలుపునిచ్చారు. ఆపార్టీ మేడ్చల్, వికారాబాద్ జిల్లా సమితుల ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మాన సభను మఖ్దూం భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్‌పాషా మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా కూనంనేని ఉంటారని చెప్పారు. అందుకే ప్రజలు ఆయన్ని గెలిపించారని అన్నారు. పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువజనులు, మహిళల సమస్యలపైన పోరాడుతారని వివరించారు. దేశంలో బీజేపీ నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ మనువాదం పేరుతో ప్రజలను విభజిస్తున్నదని విమర్శించారు. ప్రజలపైన దాడులు చేయడానికి కుట్రలు పన్నుతున్నదని అన్నారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు.

దేశంలో ప్రతిపక్షాలపైన సీబీఐ, ఈడీ దాడులు చేస్తున్నాయని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. రాష్ట్రంలో పేదలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై స్పందిస్తాననీ, సమస్యల పరిష్కారాని కృషి చేస్తానని చెప్పారు. ప్రజాగొంతుకగా పనిచేస్తానని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదల స్థలాలను క్రమబద్ధీకరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్, వికారాబాద్ జిల్లా కార్యదర్శులు డిజి సాయిలుగౌడ్, విజయలక్ష్మి పండిత్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, కార్యావర్గ సభ్యులు సిహెచ్, దశరత్, ఆర్ కృష్ణమూర్తి, చందు, హరినాథ్ రావు, ధర్మేందర్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు సీపీఐ ఘన నివాళి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్థంతి సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ ఫాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, కూనంనేని, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ యాదవ్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

కూనంనేనిని ఏఐవైఎఫ్ శుభాకాంక్షలు

కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచిన కూనంనేని సాంబశివరావును ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీకాంత్ తదితరులు హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు యుగంధర్, మహేందర్, నాయకులు ఆర్ బాలకృష్ణ, షేక్ మహమూద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు పరిహారమివ్వాలి : కూనంనేని

మిగ్‌జా తుపాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కూనంనేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాల్లో పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న పంటలు తడిసి ముద్దయ్యాయని బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు పంటలు, ధాన్యం, కూరగాయలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. దెబ్బతిన్న పంటలను సర్వే చేసి పరిహారం చెల్లించాలని సూచించారు. ఇంకా రెండురోజులు తుపాను ప్రభావం ఉంటుందంటూ వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతాంగానికి నూతన ప్రభుత్వం భరోసా కల్పించాలని తెలిపారు. పత్తి, మిర్చికి ఎకరాకు రూ.40 వేలు, వరి ఎకరాకు రూ.20 వేలు, కూరగాయలు ఎకరాకు రూ.15 వేలు నష్టపరిహారమివ్వాలని కోరారు.

రైల్వే సేఫ్టీ కమిషనర్‌గా మాధవి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే సర్కిల్ సికింద్రాబాద్ రైల్వే సేఫ్టీ కమిషనర్‌గా మాధవి నియమితులయ్యారు. 1990 ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఎస్ఈ)కు చెందిన ఆమె అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలోని జాకీర్ హుస్సేన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బీఎస్సీ ఎలక్ట్రానిక్స్‌లో డిగ్రీ చేశారు. బెంగళూరులోని ఐఐఎమ్ నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా రైల్వేలో నియమితులయ్యాక నిర్మాణ ప్రాజెక్టుల ప్రణాళిక, పీఎస్‌యు (ఆర్‌వీఎన్ఎల్), ఓపెన్ లైన్ విభాగాల్లో తూర్పు, దక్షిణ, నైరుతి రైల్వేల్లో పనిచేశారు.

దివంగత ఇంజినీర్లకు నివాళులు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

నవాబ్ అలి నవాజ్ జంగ్ బహదూర్ వర్ధంతిని బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో తెలంగాణ ఇంజినీర్ల స్మారక దినంగా నిర్వహించారు. డిసెంబరు ఏడు, 2022 నుంచి డిసెంబర్ ఐదు 2023 వరకు చనిపోయిన అన్ని శాఖల ఇంజినీర్లకు నివాళులు అర్పించారు. ఈ ఏడాది సాగునీటి శాఖలో 24 మంది, పంచాయతీ రాజ్ శాఖలో 10 మంది, విద్యుత్ శాఖలో ఏనిమిది మంది, రోడ్లు భవనాల శాఖలో ఏడుగురు, పబ్లిక్ హెల్త్ శాఖలో ముగ్గురు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌లో ఇద్దరు, ఇతర ఇంజనీరింగ్ శాఖలలో ఏనిమిది మొత్తం 62 మంది వివిధ హెూదాల్లో పనిచేసిన ఇంజినీర్లు మృతిచెందారనీ, ఇందులో 17 మంది ఇంజినీర్ల సర్వీస్‌లో ఉండగానే చనిపోయారని సీనియర్ విశ్రాంత ఇంజినీర్ రాంరెడ్డి చెప్పారు. వారందరికీ పేరుపేరునా పూలు సమర్పించి వారి ఫోటోల ముందు కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. వారితో పాటు భారత రాజ్యాంగ రచన చేసిన భారత రత్న డా. బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్‌కు, భారత వ్యవసాయ విప్లవానికి సారధ్యం వహించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం ఎస్ స్వామినాథన్‌కూ ఈ సందర్భంగా నివాళి అర్పించడం జరిగింది. చనిపోయిన ఇంజినీర్లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ లు సి మురళీధర్, బి అనిల్ కుమార్, ఎన్ వెంకటేశ్వర్లు, చీఫ్ ఇంజినీర్లు అనిత, చంద్రశేఖర్, మోహన్ కుమార్, ఎస్ఈ శ్రీనివాస్, శ్రీధర్‌రావు దేశ్‌పాండే కోటేశ్వరరావు, వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఇంజినీర్ల తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు శ్యాం ప్రసాద్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు చంద్రమౌళి, సీనియర్ ఇంజినీర్లు రాంరెడ్డి, గణపతిరావు, హనుమంత రావు, దామోదర్ రెడ్డి, ముత్యంరెడ్డి, రాజనరసయ్య జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మేమంతా కేసీఆర్ వెంటే



- ఎన్నారై బీఆర్‌యస్ నాయకులు

నవతెలంగాణ-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వివిధ దేశాలకు చెందిన ఎన్నారై బీఆర్‌యస్ నాయకులు ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మేమంతా ఉద్యమ సమయం నుంచి మీ వెంటే ఉన్నామనీ, ఇక ముందు కూడా మీ నాయకత్వంలో పనిచేస్తామని బీఆర్ఎస్ ఎన్నారై అధ్యక్షులు, మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ కూర్మాచలం ఈసందర్భంగా కేసీఆర్‌తో చెప్పారు. ఒక ఎన్నారైగా పార్టీకి సేవలందించిన నాకు ఎలాంటి రాజకీయ అండ లేకపోయినా, నాకు అత్యుత్తమ రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇచ్చి గౌరవించినందుకు మాజీ సీఎం కేసీఆర్‌కు అనిల్ కూర్మాచలం కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీ పిలుపిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామని యూకే అధ్యక్షుడు దూసరి అశోక్‌గౌడ్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ఎన్నారై బీఆర్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేము తలచుకుంటే..

బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం పెద్ద కష్టమేమీ కాదు

- మా దగ్గర 56 సీట్లు ఉన్నాయి.. : ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

నవతెలంగాణ-జనగాం

మిత్రపక్షం ఎంఐఎంతో పాటు బీజేపీ, మరికొందరు ఎమ్మెల్యేలతో కలుపుకుంటే.. మా వద్ద 56 సీట్లు ఉన్నాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గందరగోళంలో ఉన్నారని, ఈ సమయంలో బీఆర్ఎస్ సర్కార్ రావడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 39 సీట్లు... మా మిత్ర పక్షం ఎంఐఎం పార్టీకి 8 సీట్లు.. కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగా ఉన్న బీజేపీ పార్టీ సీట్లను, కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది అసంతృప్తులను కలిపితే 56 సీట్లవుతాయని వివరించారు. సింహం రెండడుగులు వెనక్కి వేస్తోందంటే.. వేటకు సిద్ధమైనట్టే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అనే సింహం త్వరలోనే బయటకు వస్తుందని, ఎవరూ అధైర్యపడొద్దని బీఆర్ఎస్ శ్రేణులకు భరోసా ఇచ్చారు.

రవీంద్రభారతి నుంచి ఫర్నీచర్ తరలింపు..

- అడ్డుకున్న ఓయూ విద్యార్థులు



నవతెలంగాణ- కల్చరల్

రవీంద్రభారతి ఆవరణలో బుధవారం స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పర్యాటక, సాంస్కృతిక శాఖ మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ కార్యాలయం నుంచి ఫర్నిచర్, ఇతర వస్తువులను తరలిస్తున్న వాహనాలను ఓయూ విద్యార్థులు అడ్డుకున్నారు. నెంబర్ ప్లేట్ లేని డీసీఎం వాహనంలో ఫర్నీచర్‌ను నింపుతుండగా సమాచారం అందుకున్న విద్యార్థులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. ప్రభుత్వానికి చెందిన ఫర్నీచర్‌ను ఎక్కడికి తరలిస్తున్నారని ప్రశ్నించారు. దానికి వారు 'అవి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సొంత ఫర్నీచర్ అనుకున్నాం' అని తెలిపారు. అనంతరం పోలీసులు, మీడియా అక్కడకు చేరుకోవడంతో ఫర్నీచర్‌ను యథాస్థానంలో పెట్టి వెళ్లిపోయారు. ప్రభుత్వ ఫర్నీచర్‌ను టీఎస్‌జీఓ కార్యాలయానికి తరలించే ప్రయత్నం చేశారని, దీనికి వెనుక కొందరు అధికారులు, ఉద్యోగుల సహకారం ఉందని విద్యార్థులు ఆరోపించారు. సాధారణ పరిపాలన శాఖకు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా ఫర్నిచర్ ఎలా తరలిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

- దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రిగా ఎన్నికైన టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డికి దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల పోచయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు దళిత క్రైస్తవుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలనీ, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్టు రాష్ట్ర వికలాంగులశాఖ సంచాలకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు అర్హత కలిగిన వ్యక్తులు, సంస్థలు తమ దరఖాస్తులను డిసెంబర్ 10 లోపు ఆన్‌లైన్ ద్వారా తమ ధరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

ఏడాది తర్వాత వచ్చేది మా ప్రభుత్వమే

- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్
- ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ వర్థంతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఏడాది మాత్రమేననీ, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి రాజాసింగ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర జి.మనోహర్‌రెడ్డి, ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ..రాష్ట్రంలోని 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దళితలకిచ్చిన ఒక్క హామీని కూడా కేసీఆర్ నెరవేర్చలేదని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారుస్తానన్న కేసీఆర్‌నే రాష్ట్ర ప్రజలు మార్చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఎక్కువ రోజులు ప్రభుత్వాన్ని నడపలేదని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల్ని పూడ్చడానికే కాంగ్రెస్‌కు సరిపోతుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు.

సీఎం రేవంత్‌కు టీఎస్‌యూటీఎఫ్ అభినందనలు

- రాష్ట్రాభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరిస్తాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్న ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) అభినందనలు తెలిపింది. రాష్ట్రాభివృద్ధిలో ప్రభుత్వం చేపట్టే చర్యలకు సంపూర్ణంగా సహకరిస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సర్కారు విద్య బలోపేతానికి కృషి చేస్తుందని ఆశాభావం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వీలైనంత త్వరగా అమలు చేయాలనీ, రికగ్నిషన్ ఆఫ్ సర్వీస్ అసోసియేషన్స్ (రోసా) నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల గుర్తింపునకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని సూచించారు.

రేవంత్‌కు అభినందనల వెల్లువ

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. రేవంత్‌రెడ్డికి ఎస్టీయూ అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్, టీపీటీఎఫ్ అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి, డీపీటీఎఫ్ అధ్యక్షులు ఎం సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి, టీఎస్‌జీహెచ్ఎంఏ అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజు గంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎం అంజిరెడ్డి, సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు, ఎస్సీఎస్టీటీఎఫ్ అధ్యక్షులు జాడి రాజన్న, ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్, బీహెచ్ఎస్ఎస్ అధ్యక్షులు గుండు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తామని ప్రకటించారు.

రూ.500కే గ్యాస్ సిలిండర్ అంటూ వదంతులు



- భారత్ గ్యాస్ ముందు భారీ క్యూ
- వదంతులు నమ్మొద్దు
- వినియోగదారులు ఈకేవైసీకి మాత్రమే రావాలి : భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ గోపాల్

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రకటించినట్టు రూ.500కే సిలిండర్ ఇస్తున్నారన్న వదంతులతో వినియోగదారులు ఏజెన్సీ వద్ద బారులుతీరారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు బుధవారం వినియోగదారులు పెద్దఎత్తున లైన్ కట్టారు. అయితే, వదంతులు నమ్మొద్దని, ఈకేవైసీ చేయించుకోవాల్సిన వారు మాత్రమే రావాలని భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ గోపాల్ సూచించారు. 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నారన్న వదంతులను నమ్మి వినియోగదారులు ఇక్కడికి తరలివచ్చారని చెప్పారు. గత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వినియోగదారులంతా తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని, అదే తాము చెప్పామని అన్నారు. ఈ కేవైసీ ప్రక్రియకు ఇంకా సమయం ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈకేవైసీ చేయించుకోవాల్సిన వినియోగదారులు ఏజెన్సీ వద్దకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు.

వైద్యరంగంలో అక్రమాలను సరిదిద్దండి

- కోదండరాంతో వైద్యుల సంఘం నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ వైద్యరంగాన్ని నిర్వీర్యం చేశారని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం విమర్శించింది. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం నాయకులు టీజేఎస్ అధ్యక్షులు కోదండరాంను కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వైద్యులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అయితే బీఆర్ఎస్ పాలనలో వైద్యరంగంలో అక్రమాలు జరిగాయని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిని సరిదిద్దాలని వారు కోరారు. కోదండరామ్‌ను కలిసిన నాయకుల్లో డాక్టర్ బొంగు రమేశ్, డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ లాలూ ప్రసాద్, డాక్టర్ చీమ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల అగ్రికల్చర్ డిగ్రీ కోర్సులో ప్రవేశానికి రేపు కౌన్సిలింగ్

- ఎంజేపీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలోని వనపర్తి, కరీంనగర్ అగ్రికల్చర్ మహిళా కాలేజీల్లో బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశానికి శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కౌన్సిలింగ్ వివరాలు కేటగిరీల వారీగా వెబ్‌సైట్ లో పొందుపరిచామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అమ్మాయిలు పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అగ్రిసెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి రెండో విడత కౌన్సెలింగ్, ఎంసెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి మూడో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆయా ర్యాంకులతో పాటు గురుకుల అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ సీట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారే ఈ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని ఆయన సూచించారు. వెబ్‌సైట్‌లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం అన్ని సర్టిఫికెట్లతో హాజరు కావాలని డాక్టర్ మల్లయ్య బట్టు కోరారు.

కేసీఆర్‌ను కలవడానికి వచ్చిన.. చింతమడక గ్రామస్తులు

- 9 బస్సుల్లో 540 మంది



నవతెలంగాణ-మర్కుక్

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు ఆయన స్వంత గ్రామమైన చింతమడక గ్రామస్తులు 9 బస్సుల్లో 540 మంది ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌కు బుధవారం తరలివచ్చారు. వారిని పర్మిషన్ లేదన్న కారణంతో చెక్‌పోస్ట్ పోలీసులు అడ్డుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కలవాలని ఆయనతో మాట్లాడాలని పోలీసులతో గ్రామస్తులు చెప్పగా.. తమకు ఎలాంటి సమాచారం లేదని, అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని పోలీసులు వాగ్వాదానికి దిగారు. దాంతో గ్రామస్తులు రోడ్డుపైనే బైటాయించారు. విషయం తెలుసుకున్న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లోకి అనుమతించాలని పోలీసులను ఆదేశించారు. గ్రామస్థులను కేసీఆర్ పిలుచుకొని వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ తిరిగి వస్తుందని, ఎవరూ అధైర్యపడొద్దని కేసీఆర్ సూచించారని గ్రామస్థులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారన్నారు. చింతమడక గ్రామస్థులకు ప్రత్యేకంగా రుణపడి ఉంటానని కేసీఆర్ తెలిపినట్టు వారు తెలిపారు

విద్యలో మతోన్మాదాన్ని చొప్పిస్తున్న కేంద్రం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి



నవతెలంగాణ-ఓయూ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలోనూ మతోన్మాదాన్ని, కులాన్ని చొప్పిస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. అందుకు ఉదాహరణే నూతన విద్యావిధానం అని చెప్పారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మత, ప్రాంతాల భేదాలు లేకుండా అందరూ సమానమే అని చెప్పిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అందరికీ సమానంగా కల్పించాలని చెప్పారన్నారు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యలో మతోన్మాదాన్ని, కులాన్ని చొప్పించే ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీలో భూత వైద్య కోర్సులు ప్రవేశపెట్టి మూఢనమ్మకాలను పెంచి పోషించి అబద్ధాలను ముందుకు తీసుకొస్తోందన్నారు.

ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షకార్యదర్శులు ఆంజనేయులు, రవి నాయక్ మాట్లాడుతూ.. బీజేపీ మూఢ నమ్మకాలతో ప్రజల్లో విషం నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతూ పేద విద్యార్థులు బడిలో స్వేచ్ఛగా చదువుకోకుండా చేస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా మతోన్మాద శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. అనేక మంది విద్యార్థులు చదువు లేక.. కూలి పనులు చేస్తున్నారని.. వచ్చిన డబ్బులతో కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ నిరుపేద విద్యార్థి ఉండరాదని, ప్రతి ఒక్కరూ జ్ఞానం వైపు నడవాలని అంబేద్కర్ కోరుకున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం జరగాలని, అందరికీ విద్య, వైద్యం సక్రమంగా అందినప్పుడే దేశం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షులు, సాయి కిరణ్, కృష్ణ, సహాయ కార్యదర్శి రాజు, నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

చంద్రబాబుతో పవన్‌కళ్యాణ్ భేటి

- తాజా రాజకీయాలపై చర్చ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ బుధవారం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. బాబు నివాసనంలో తాజా రాజకీయాలపై ఇరువురు చర్చించినట్టు సమాచారం. టీడీపీ-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోపై గత నవంబరు నాలుగున భేటి అయిన సంగతి తెలిసిందే. తరచూ సమావేశమై పొత్తు ప్రక్రియ వేగవంతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గతంలో ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. అలాగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలపై కూడా మాట్లాడుకున్నట్టు తెలిసింది. బీఆర్ఎస్‌కు ఊహించనిరీతిలో పరాభవం ఎదురుకావడం, కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోవడం, జనసేన పోటీ, ఫలితాలు తదితర అంశాలపై కూడా చర్చించుకున్నట్టు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేగాక మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు, బీజేపీ పరిస్థితిపై కూడా మాట్లాడుకున్నట్టు సమాచారం. అయితే ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ భేటికి సంబంధించిన వివరాల కోసం సంప్రదించగా, తమకేమీ తెలియదని వివరణ ఇచ్చారు.

రేవంత్‌రెడ్డిని కలసిన షేక్ అక్బర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం సీఎంగా ప్రకటించింది. ఈ మేరకు బుధవారం మలక్‌పేట్ కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన షేక్ అక్బర్..రేవంత్‌రెడ్డిని కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ అక్బర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని, సామాన్యులకు ప్రజా పాలన అందబోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు.

'ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి'



నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీస్టేడియంలో రేవంత్ రెడ్డి నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా డివిజన్ నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలిరావాలని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెండి శశిధర్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దశాబ్ద కాలం పాటు గడీల పాలనలో బందీ అయిందని, బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు.

సీఐటీయూ నాయకుడు

నటరాజ్ అకాల మృతి తీరనిలోటు

- సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ కమిటీల సంతాపం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఐటీయూ నాయకుడు నటరాజ్ అకాల మృతి తీరని లోటని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నగర అధ్యక్షులు జే.కుమారస్వామి, నగర కార్యదర్శి ఎం. వెంకటేష్ అన్నారు. సీఐటీయూ, తెలంగాణ టెక్స్ట్‌బుక్ ప్రెస్-సీఐటీయూ నాయకుడు నటరాజ్(58) అకాల మృతికి సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ కమిటీలు సంతాపం తెలిపాయి. గత రెండు నెలలుగా అనారోగ్యానికి గురైన నటరాజ్ హైదరాబాద్‌లో చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కొడుకులు, కోడళ్లు, మనమల్లు, మనుమరాండ్లు ఉన్నారు. నటరాజ్ అకాల మృతికి సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ కమిటీలు తీవ్ర సంతాపాన్ని తెలిపాయి. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపాయి. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నగర అధ్యక్షులు జే.కుమారస్వామి, నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడారు. నటరాజ్ స్వతహాగా మృదు స్వాభావం గలవాడని, యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడన్నారు. అందర్నీ అప్యాయంగా కలుపుకుపోయే స్వభావం కలవాడన్నారు. సీఐటీయూ అభివృద్ధికి పట్టుదలగా కృషి చేసిన నటరాజ్‌కు జోహార్లర్పించారు. నటరాజ్ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో నాయకులు అజయ్‌బాబు, ఆర్.ఇ.బాబు తదితరులున్నారు.

అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి



డాక్టర్ ముజీబ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానముగా భారత రాజ్యాంగం ఏర్పడిందని, ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. అంబేద్కర్ చేసిన సేవలు భారతదేశ ప్రజలు ఎప్పుడూ మరిచిపోరాదని, ఆయన చూపించిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం సభ్యులు పర్వతాలు, చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, కోశాధికారి బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు ఖాలీద్ అహ్మద్, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, శ్రీధర్ నాయుడు, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత సుధీర్ రెడ్డి



- కటిక రెడ్డి అరవింద్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ అని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి కొనియాడారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని డివిజన్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాయత్రినగర్ కాలనీలో డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు సన్మానం

నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ పనితీరును ప్రశంసిస్తూ వనస్థలిపురం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ భీం రెడ్డి, సీఐ డి.జలంధర్ రెడ్డిలను జాగ్రుతి అభ్యుదయ సంఘం బృందం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తన డివిజన్ పరిధిలోని వనస్థలిపురం, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్, మీర్ పేట సర్కిల్స్‌లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదన్నారు. ఎన్నికల విధులు నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, ఓటర్లకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా తమ సిబ్బంది సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షించగలిగామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జాగ్రుతి అభ్యుదయ సంఘం సభ్యులు నిస్వార్థంగా నిర్వహించిన కార్యక్రమాలు.. బాధ్యతగా ఓటెయ్యండి, ఓటింగ్ శాతం పెంచండి, ప్రలోభాలకు లొంగకండి, బానిసలుగా మారకండి అంటూ ఓటర్లను చైతన్యపరిచారని వివరించారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల భారం తగ్గించుకోవాలంటూ చేసిన ప్రచార కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపి ధైర్యంగా, స్వతంత్రంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోగలగడానికి పోలీస్ శాఖ పాత్ర కీలకమన్నారు. వనస్థలిపురం ఏసీపీ తమ సిబ్బంది సహకారంతో ఆయా విధులు ఎంతో సమర్థతతో, అంకితభావంతో బాధ్యతగా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూసిన డివిజన్ పోలీస్ వారికి అభినందనీయమని జాగ్రుతి చైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్, జాగ్రుతి కార్యదర్శి శ్రీరంగనాథ్, ఇస్మాయిల్ గురూజీ, యాదా రామలింగేశ్వరరావు, సీతారామ శర్మ, ఓబులేష్ యాదవ్, లక్ష్మణరావు, రామకృష్ణ, వేమారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆశీర్వదించారు.. అభివృద్ధి చేస్తా : సబితమ్మ



నవతెలంగాణ - చైతన్యపురి

ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి.. గెలిపించారని, మహేశ్వరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళా రెడ్డి, డివిజన్ మాజీ మహిళా అధ్యక్షురాలు చామల శైలజ రెడ్డి, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డిలు సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు తనకు వెన్నుదన్నుగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవి, అనురాధ, స్వప్న రెడ్డి పాల్గొన్నారు.

మహేశ్వరం ఎమ్మెల్యేగా 3వ సారి ఎన్నికైన సబితా ఇంద్రారెడ్డిని బుధవారం కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయ పూజారులు ఆశీర్వదించారు. తర్వాత దేవాలయ సమితి సభ్యులకు సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బుధవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో అధ్యక్షుడు పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి సురేష్ గుప్తా, కోశాధికారి గందే వెంకటేశ్వర్లు గుప్తా, దేవాలయ కమిటీ, ట్రస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు, డైరెక్టర్స్ భారీ గజమాలతో ఎమ్మెల్యే సబితమ్మను సత్కరించారు.





నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీ 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ ఆధ్వర్యంలో బుధవారం కాలనీ వాసులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తర్వాత బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ ఇంచార్జి, నాదర్‌గుల్ రైతు సేవా సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగిరింత నర్సింహా రెడ్డి (శ్రీరాం రెడ్డి)లు మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు శాలువాలతో ఘనంగా



సన్మానించి..ప్రత్యేకంగాశుభాకాంక్షలు తెలిపారు.

నేడు ఆర్టీసీ నూతన సర్వీస్‌లు ప్రారంభం

నవతెలంగాణ - నాగోల్

నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా మూడు రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీస్‌లను ప్రారంభిస్తున్నట్లు నాగోలు డివిజన్‌లోని బండ్లగూడ టీఎస్‌ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్.రమేష్ తెలిపారు. గురువారం ప్రారంభమయ్యే ఉప్పల్ చౌరస్తా నుండి 126యూ నాగోల్, దిల్‌సుఖ్‌నగర్, మెహిదీపట్నంల మీదుగా కొండాపూర్‌కు వెళ్తుందని.. ఈ రూట్లో రెండు బస్సులను నడుపుతున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా ఉప్పల్ నుండి 203 యూ నాగోలు, ఎల్బీనగర్, మిధాని, నాదర్‌గుల్ మీదుగా నాలుగు బస్సులను నడుపుతున్నామని చెప్పారు. ఉప్పల్ నుండి మొదటి బస్సు ఉదయం ఐదు గంటల యాభై నిమిషాలకు కాగా చివరి బస్సు సాయంత్రం 6:45 నిమిషాలకు బయలుదేరుతుందని, ఆదిభట్ల నుండి మొదటి బస్సు ఉదయం ఏడు గంటల పది నిమిషాలకు, చివరి బస్సు సాయంత్రం ఎనిమిది గంటల ఐదు నిమిషాలకు బయలుదేరుతున్నట్లు ఆయన వివరించారు. మరో నూతన సర్వీసు రూట్ దిల్‌సుఖ్‌నగర్ నుండి 90 ఎస్/జె నాగోలు, ఉప్పల్, తార్నాక, మెట్టుగూడ, సికింద్రాబాద్‌ల మీద జూబ్లీ బస్టాండ్‌కు నాలుగు బస్సులను ప్రతి అర్ధగంటకు మారు ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తున్నట్లు డీఎం తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ నుండి మొదటి బస్సు ఉదయం ఏడు 50 నిమిషాలకు కాగా, సాయంత్రం ఎనిమిది గంటల 30 నిమిషాలకు చివరి బస్సు బయలుదేరుతుందని, అదేవిధంగా జేబీఎస్ బస్టాండ్ నుండి మొదటి బస్సు ఉదయం 6:30 కాగా, చివరి బస్సు రాత్రి 7:40 నిమిషాలకు బయలుదేరుతుందని ఈ సమయాలను ప్రయాణికులు గమనించి..నూతనంగా ప్రారంభిస్తున్న బస్సు సర్వీస్‌లలో ప్రయాణించి తమ తమ గమ్యాలకు చేరుకోవాలని డీఎం సూచించారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రాంతాల ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రమేష్ కోరారు.

ఇద్దరిపై రౌడీ షీటర్ నమోదు

- ఒకరు పరారీ, మరొకరు రిమాండ్

నవతెలంగాణ - వనస్థలిపురం



ప్రజలపై దౌర్జన్యం చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్న ఇద్దరి వ్యక్తులపై రౌడీ షీటర్ నమోదు చేసిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో బుధవారం చోటు చేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కేపిహెచ్‌బి కాలనీకి చెందిన పేరా ఈశ్వర్ గణేష్‌తో పాటు పోతం పోయిన మంజునాథ్ ఇద్దరు కలిసి వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈశ్వర్ గణేష్‌పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు నమోదు అవ్వడంతో వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ జలంధర్ రెడ్డి..ఈశ్వర్ గణేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరొకరు పరార్‌లో ఉన్నారు. ఈశ్వర్ గణేష్‌పై రౌడీ షీటర్ ఓపెన్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరార్‌లో ఉన్న మంజునాథుని వెతకడానికి పలు టీంలు కేటాయించినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

బంజారాలపై వివక్ష చూపిస్తున్న కాంగ్రెస్

- సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్



నవతెలంగాణ - సంతోష్ నగర్

కాంగ్రెస్ పార్టీ బంజారాలపై చూపిస్తున్న వివక్ష మారాలి అని, లంబాడీ ఎమ్మెల్యేకు క్యాబినెట్లో అవకాశం కల్పించాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర కార్యాలయంలోబుధవారం నిర్వహించిన సమావేశంలో మోతిలాల్ నాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో10 శాతం ఉన్న గిరిజనుల్లో అధికంగా ఉన్న లంబాడీలకు ఆనవాయితీగా జాతీయ, ప్రాంతీయ పార్టీ లు 12 ఎస్టీ రిజర్వేషన్ స్థానాల్లో ఏడు స్థానాలు బంజారాలకు సీట్లు కల్పించేదని గుర్తుచేశారు. కానీ 2023 అసెంబ్లీ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ ఐదుగురికి మాత్రమే అవకాశం కల్పించి వివక్ష చూపించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్పించిన ఐదు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రేమ అభిమానంతో బంపర్ మెజార్టీతో గెలిపించుకున్నట్లు పేర్కొన్నారు. తరతరాలుగా గిరిజనులు కాంగ్రెస్ పార్టీని ఎంతో అభిమానిస్తారని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డి సీఎం క్యాబినెట్లో లంబాడీ ఎమ్మెల్యే పేరు ఉండకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి, ఉపాధ్యక్షురాలు జుక్కి బాయ్, శాంతి బాయ్, సరిత భాయ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, నాయకులు దేవా నాయక్ రామ్ నాయక్, నానికియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన కొత్తపేట వాసవి కాలనీ అబాకస్ విద్యార్థులు



నవతెలంగాణ - చైతన్యపురి

ఇటీవల దేశంలోని అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ సిప్ అకాడమీ నిర్వహించిన జాతీయస్థాయి అబాకస్ పోటీలలో 23 రాష్ట్రాల నుండి రికార్డు స్థాయిలో 4700 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో కేవలం 11 నిమిషాల్లో 300 లెక్కలు చేయాల్సి ఉంటుంది. ఆర్కేపురం డివిజన్ సిప్ అబాకస్ వాసవి కాలనీ విద్యార్థులు సత్తా చాటి, మానవ క్యాలిక్యులేటర్లుగా నిరూపించుకున్నారు. వివిధ విభాగంలో పది ట్రోఫీలు గెలుచుకున్నారు. అన్విక్ రెడ్డి 1వ రన్నర్ అప్‌గా నిలువగా, హరిణి, అభినవ్ తేజ్, సహస్ర 2వ రన్నర్ అప్, వేదాంత రెడ్డి హవీషా రమణి, కార్తికేయ, ధీరజ్, విధిత్ సాయి, ఆశిష్ 3వ రన్నర్ అప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా వాసవి కాలనీ అబాకస్ నిర్వాహకురాలు కే. సంధ్యారాణి మాట్లాడుతూ అబాకస్ నైపుణ్యం అభివృద్ధి కోర్సు ద్వారా గణిత నైపుణ్యాలే కాకుండా ఏకాగ్రత వంటి అనేక నైపుణ్యాలను అందిస్తుందని తెలిపారు. అనంతరం విజేతలను, వారి తల్లిదండ్రులను అభినందించారు.

దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సీనియర్ పాత్రికేయులు మేకల సత్యనారాయణ, భాస్కర్ నేత, జంగయ్య గౌడులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నవతెలంగాణ - హస్తినాపురం

హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో బుధవారం హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన సుధీర్ రెడ్డికి స్థానిక ప్రజానీకం పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మోడల్ ఎల్బీనగర్‌గా ఎమ్మెల్యే తీర్చిదిద్దుతారని అన్నారు.



రేవంత్‌రెడ్డికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన టీ. ఆర్ రవీందర్ దంపతులు



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేయబోతున్న టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డికి తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు టీ.ఆర్ రవీందర్‌గౌడ్ దంపతులు బుధవారం ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో కుటుంబ, అవినీతి పాలనను అంతమొందించెందుకు అహర్నిశలు కృషి చేసి 64మంది ఎమ్మెల్యేలను గెలిపించారని కొనియాడారు. ఆయన శ్రమను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం సీఎల్పీ నాయకుడిగా ప్రకటించిందని హర్షం వ్యక్తం చేశారు.

అంబేద్కర్‌కు నివాళులర్పించిన టీడీపీ నాయకులు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబేద్కర్ వర్థంతి సందర్భంగా టీడీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట నియోజకవర్గ నాయకులు సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి ఎడెల్లి భాను ప్రకాష్, అంబర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు దశరత్, రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి చారీ, నరసింహ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

'పెరినాటల్ మెంటల్ హెల్త్ సేవల'పై శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లోని డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో బుధవారం పెరినాటల్ మెంటల్ హెల్త్ సేవలను (పుట్టుక ముందు, తర్వాత కాలం) ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అనుసంధానం చేయడం గురించి జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఏ.రవీనా, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ (స్టేట్ మాస్టర్ ట్రైనర్), డాక్టర్ శాంతి మోహన్ కె.జిల్లా సైకియాట్రిస్ట్ ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్‌స్వామి వైద్య అధికారులు మాతా, శిశు ఆరోగ్య సేవలను ఎలా ప్లాన్ చేసి నిర్వహించాలో వివరించారు.

ఈ సమగ్ర విధానం వివిధ కోణాలను కలిగి ఉంటుంది. అవి ఇలా..

1)ఎరినాటల్ పీరియడ్‌లో మానసిక ఆరోగ్య పరిస్థితులతో సంబంధం ఉన్న కళంకాన్ని తగ్గించడం.
2) సహాయం కోరుకునే వారికి గౌరవప్రదమైన సంరక్షణను నిర్ధారించడం
3)శిక్షణ పొందిన నిపుణులతో మందులను అందించడం, ప్రత్యేకించి మితమైన-తీవ్రమైన లక్షణాల కోసం, నిపుణుల సంరక్షణకు అవసరమయ్యే కేసులను సూచించడం
4) తల్లి, శిశుఆరోగ్య సేవల్లో మానసిక ఆరోగ్య పరిస్థితుల తేలికపాటి లక్షణాలను చికిత్స చేయడం
5) ఒత్తిడి నిర్వహణ పద్ధతులను సూచించడం
6) భాగస్వాములు, కుటుంబ సభ్యుల ప్రమేయంతో సహా సామాజిక మద్దతు నెట్‌వర్క్‌లను ప్రోత్సహించడం
7) జీవిత నైపుణ్యాల అభివృద్ధిని ప్రోత్సహించడం, గర్భధారణ, చనుబాలివ్వడం కాలంలో మానసిక ఆరోగ్య పరిస్థితులను గుర్తించి పరిష్కరించేందుకు క్రియాత్మక వ్యూహాలను ప్రోత్సహించడం.

సర్టిఫికెట్ల అందజేత

శిక్షణా కార్యక్రమం ముగిసిన అనంతరం పాల్గొన్న వైద్యాధికారులకు డీఎంఅండ్‌హెచ్ రఘునాథ్ స్వామి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఆనంద్, కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నారాయణరావు, ఎన్‌టీఈపీ పీఓడాక్టర్ సంధ్యారాణి, డీఐఓ డాక్టర్ సరస్వతి, ఎన్‌వీబీడీసీపీ పీఓ డాక్టర్ కౌశిక్, ఎంసీహెచ్ డాక్టర్ గీత, ఎన్‌సీడీ డాక్టర్ చంద్రకళ డీపీహెచ్‌ఎన్‌ఓ శేషు పద్మ, ఎన్‌హెచ్‌ఎం (డీపీఓ) మంజులారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అదిరేటి డ్రస్సు మేమేస్తే...



నవతెలంగాణ-సిటీబ్యూరో

లకోటీయా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆధ్వర్యంలో ఎవాల్వ్ పేరుతో నిర్వహించిన కిడ్స్ ఫ్యాషన్ షో లో చిన్నారులు అదరగొట్టారు. లకోటియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఫ్రెషర్స్ డే పార్టీ 2023 స్టూడెంట్స్ స్టెప్పులతో అదరహో అనిపించారు. ఆత్మవిశ్వాసానికి ప్రతికల్లా మెరిసిపోయిన చిన్నారులు తమదైన బుడి బుడి నడకలతో ర్యాంప్‌నకు అందాన్ని తెచ్చారు. ముద్దు లొలికే చిన్నారులు లకోటియా ఇనిస్టిట్యూట్ ఫ్యాషన్ స్టూడెంట్స్ డిజైన్ చేసిన డ్రెస్సుల్లో ర్యాంప్ పై క్యాట్ వాక్ చేశారు. చూడ ముచ్చటైన వస్త్రధారణలో తమదైన నడకతో చూపరులను కట్టిపడేశారు. ఒకరు సంప్రదాయ పంచె కట్టుతో క్యాట్ వాక్ చేస్తే మరొకరు మోడ్రన్ డ్రెస్‌లో అదరహో అనిపించారు. ఇలా రంగురంగుల దుస్తుల్లో చిన్నారులు ఆద్యంతం కనువిందు చేశారు. బంజారాహిల్స్‌లోని బంజారా ఫంక్షన్ హాల్‌లో లకోటియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఫ్రెషర్స్ డే పార్టీ-2023 నిర్వహించిన "కిడ్స్ ఫ్యాషన్ షో తో చిన్నారులు, ఫ్రెషర్స్ డే టి స్టూడెంట్స్ స్టెప్పులతో అదుర్స్ అనిపించారు. ఆత్మవిశ్వాసానికి ప్రతికల్లా మెరిసిపోయిన చిన్నారులు తమదైన నడకలతో ర్యాంప్‌నకు అందాన్ని తెచ్చారు. బంజారాహిల్స్‌లో జరిగిన కిడ్స్ ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. లకోటియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ బంజారాహిల్స్, అబిడ్స్ నిర్వహకులు అజహర్, అఫాన్, గుఫారన్, జాబీన్ వకీల్, రుషార్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిలను కలిసిన కౌన్సిలర్ మణికంఠగౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన మర్రి రాజశేఖర్ రెడ్డిలను బుధవారం కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. బోయిన్ పల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, నాయకులు సంతోష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రమేశ్, వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, దాను, ఎర్ర. విజయ్, విజయ్ ముదిరాజ్ ఉన్నారు.





నవతెలంగాణ, హిమయత్‌నగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి దళిత బహుజన పార్టీ జాతీయ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ వి.ఎల్.రాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ భాస్కర్ రావు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇంచార్జ్ పెండ్యాల సుచంద్రరావు తదితరులు కలిసి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులే..

- కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఎన్నికైన కూనంనేనికి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి విప్లవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి తెలిపింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నాయకులు బుధవారం హిమాయత్ నగర్‌లోని కార్యాలయంలో కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలుపొందిన కూనంనేని సాంబశివ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ కూనంనేని గెలుపు పార్టీకి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పట్ల అపార అనుభవం, గతంలో ఎమ్మెల్యేగా చిరస్మరణీయ సేవలు అందించారని, ఈ గెలుపుతో అసెంబ్లీలో సీపీఐ వాణిని వినిపిస్తారన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, విద్యార్థి, నిరుద్యోగ యువత, మహిళ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తి పరిష్కారం చూపిస్తారన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకుని, నిరుద్యోగులు, యువత, విద్యార్థులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని వారి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ యుగంధర్, మహేందర్, కార్యవర్గ సభ్యులు ఆర్.బాలకృష్ణ, షేక్ మహమూద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పుకార్లు నమ్మొద్దు.. పార్టీ మారడం లేదు



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారుతానని పుకార్లు వస్తున్నాయని ఈ పుకార్లను ప్రజలు ఎవరూ నమ్మవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ పద్మావెంకట్ రెడ్డి నివాసంలో కార్పొరేటర్లు పద్మావెంకటరెడ్డి, విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గతంలో చేసిన అభివృద్ధి పనులు నేడు గెలుపునకు కారణం అని అన్నారు. తన గెలుపునుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నేతలు, నాయకులు మద్దతు ఇచ్చారని చెప్పారు. మైనారిటీ ప్రజలు తాను చేసిన అభివృద్ధిని చూసి వాళ్లు కూడా మద్దతు తెలిపారని పేర్కొన్నారు. 2018లో కిషన్‌రెడ్డిపై కూడా గెలిపించారని తెలిపారు. 2023లో కూడా గెలిపించి నందుకు స్థానిక ప్రజలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్ నాయకులు మిరియాల రవీందర్, గోవింద అశోక్, కంచె మహేష్, మిరియాల శ్రీనివాస్, బాలకృష్ణ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక'



ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రాజ్యాంగ పితామహుడు డా.భీంరావు అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని, సమాజంలో సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. సామాజిక న్యాయం సృష్టికర్త డా.బీఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, డా.అంబేద్కర్ చెప్పిన సూత్రాలను పాటిస్తామని ప్రమాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు విద్య, అధికారం లభించిన తర్వాత బానిసత్వం, అన్యాయం నిర్మూలించబడుతుందని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు.డాక్టర్ అంబేద్కర్ పిల్లలను స్వతంత్రులుగా మార్చడానికి వారికి మంచి విద్యను అందించాలని కలలు కన్నాడని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందని, నిరుపేద కుటుంబాల పిల్లలకు విద్యనందించేందుకు అంకిత భావంతో వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు. సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ బోధనలను అనుసరించే ఏకైక పార్టీ దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమేనని అన్నారు.భారతదేశ సామాజిక, రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల అంబేద్కర్ వంటి నాయకుడి జీవితం, సేవలను ప్రజలందరూ స్మరించుకోవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆప్ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, ఆర్థిక కార్యదర్శి మంచాల శ్రీకాంత్, వికలాంగుల కమిటీ అధ్యక్షులు దర్శనం రమేష్, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్, నేతలు శ్రీనివాస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో



డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి తెలంగాణ దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్, ఓయూ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వలిగొండ శ్రీనివాస్, నాయకులు మంచికంటి వేణు, సంగీతం రాజలింగం తదితరులు కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, డాక్టర్ ఎన్.గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

సిక్స్ నెంబర్ ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అందుకు నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం కాంట్రాక్టర్లు అధికారులు దృష్టి సారించాలని మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. గౌతమ్ రావు అన్నారు. బుధవారం స్థానిక నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా సెంట్రల్ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్లైఓవర్ పనులను అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నత్తనడక సాగుతున్నాయని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైనల్ల ప్రభుత్వం అయినా ఈ సమస్యపై దృష్టి సారించి నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ రాజ్, అజయ్ కుమార్, ఎస్ ధనంజయ, కృష్ణ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో బీ.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అఫ్జల్‌గంజ్ రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయంలో బుధవారం భారత స్వాతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ గ్రంథ పాలకులు పీజీవి రాణి, గ్రేడ్‌వన్ లైబ్రరియన్ కేసరి హనుమాన్, సూపరింటెంట్ ఏ ప్రేమ కుమారి, ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రేడ్ 3 లైబ్రేరియన్లు ధర్మేందర్, శ్రీనివాసరావు, ప్రతాప్, రవి, సాజిత్, అక్తర్, ఈశ్వరి సులక్షణ, వినోద, మంజు,స్వాతి దీక్షిత్, సందీప్, సందేశ్, విక్రమ్, సుశీల, పావని, సుమలత పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి







నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం భోలకపూర్ డివిజన్ ఇంద్రానగర్ బస్తీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ, బీజేపీ నాయకులు నందగిరి నర్సింగరావు, చిలక ఎల్లయ్య మాదిగ, అమ్మగూడెం దశరథ్ మాదిగ, ఇల్లందు ఎల్లయ్య మాదిగ,పాపిడి రాజు మాదిగ,రాంపాక వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పించిన కార్పొరేటర్

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కవాడిగూడలోని ఫుల్‌బాగ్ బస్తీలో అంబేద్కర్ విగ్రహనికి కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్ రామ్ ,వెంకటేష్ ,బాలకృష్ణ, ఆంజనేయులు, ప్రభాకర్, దిలీప్, శివరాజ్ ,సిహెచ్ శ్రీనివాస్ ముదిరాజ్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముఠా గోపాల్ నివాళి

బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అడిక్‌మెట్ డివిజన్ కట్టం భాయ్ బస్తీలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, మాధవ్, అస్లాం ,రామస్వామి ,నాగులు యాదవ్ ,నాగు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం



- కాంగ్రెస్ నాయకులు నందీప్ గౌడ్

నవతెలంగాణ - ముషీరాబాద్

దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతోందని రాం నగర్ డివిజన్ నాయకులు పులి సందీఫ్ గౌడ్ అన్నారు. కృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతి కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి రాంనగర్ కృష్ణానగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందీప్ గౌడ్ ముఖ్య అతిథిగా హజరై, అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయం ఆలోచనల పేరుతో కేంద్రంలో బీజేపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను మోసం చేస్తోం దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాగానే ప్రగతి భవన్‌కు అంబేద్కర్ ప్రజా భవన్‌గా మారుస్తా మని చెప్పడమే అందుకు ఉదాహరణ అన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానంతో రాష్ట్ర పరిపాలనాలో కొత్త మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియంత పాలన స్థానంలో ప్రజా పాలన రాబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వామి రావు, రాము, రాజ్కుమార్, సుదర్శన్, విజయ్, నరేష్, ప్రేమ్, అనిల్, ఆనంద్ పాల్గొన్నారు.

'ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం డిమాండ్ చేసింది.బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముల సంపత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సుంకుసాల సంపత్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలో సీఎంగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలకు సంఘం అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, దళితులను పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి ఆర్థిక సహాయం కింద ప్రకటించిన రూ.12 లక్షల పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు జి.వీరన్న, గడిపే కుమార్, కొమ్ముల శ్రీనివాస్, పాత యాదగిరి, పాల్గొన్నారు.

11

నవతెలంగాణ

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

గురువారం | డిసెంబర్ 07, 2023 | www.navatelangana.com

శంభీపూర్ రాజును కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్/కుత్బుల్లాపూర్

తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జిగా తన గెలుపుకు కృషిచేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఎమ్మెల్సీ నివాసంలో కలిసి తన గెలుపుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు, భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్మికుల పక్షపాతి ముద్దాపురం మదన్ గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో గల వినాయక నగర్‌లోని శ్రీ జగదాంబ ట్రేడింగ్ కంపెనీలో ప్రేమ్ చంద్, వర్క్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు కుడిచేయి చిటికెన వేలు కట్ అయింది. అదే కంపెనీలో బిందు ప్రసాద్, వర్క్ చేస్తున్న సమయంలో ఎడమ చేయి చూపుడువేలు, మధ్య వేలు కట్ట అయినందుకు గాను, కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ యజమాన్యంతో మాట్లాడి ఒక్కొక్కరికి రూ. 90 వేల చొప్పున, మొత్తం రూ.1,80,000 బాధిత కార్మికులకు నష్టపరిహారం ఇప్పించారు.

'అంబేద్కర్' ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



● **మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆనంద్ బాగ్ చౌరస్తాలో మహనీయులు Dr.B.R అంబెద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ ఉప్పర్ గూడ ఏరియాలలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, సంతోష్ రాందాస్, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, ఇందిరా నెహ్రూ నగర్‌లలో గల అంబేద్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం సృష్టికర్త అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధిరాములు, కృష్ణ గౌడ్, రామచెర్ల నర్సింగ్, సాధు పరమేష్, నరహరి రావు, బిక్షపతి, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా, ఆయన గొప్ప తనాన్ని ఔన్నత్యాన్ని గురించి ఎంత చెప్పినా తక్కువే అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్ కొనియాడారు. అంబేద్కర్ ఒక అట్టడుగు వర్గంలో పుట్టి, అగ్రవర్ణాలు పెట్టిన వివక్ష, అంటరానితనం, వల్ల ఎన్నోఅవమానాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అయినా పట్టించుకోలేదు. వివక్షను ఎదురిస్తూనే మరింత పట్టుదల తో రాత్రి పగలు కష్టపడి చదివి దేశంలో, ప్రపంచ దేశాలు కొనియాడే విధంగా గొప్ప విద్యను అభ్యసించారు. ఈ దేశంలో ప్రతి పౌరునికీ దీంట్లో అనేక హక్కులు కల్పించారు. ఈరోజు ప్రమాణ స్వీకారం చేయబోయే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేయాలని డిమాండ్ చేశారు. కృపాసాగర్ నూతన ప్రభుత్వానికీ KVPS మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ శుభాకాంక్షలు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.



మల్కాజిగిరి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీమ్ రావు అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళులు అని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎస్.వినయ్ అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉపాధి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈనాడు విద్య, ఉద్యోగాల్లో, రాజకియల్లో ఎంతో మందికి అవకాశాలు వస్తున్నాయి. అలాంటి గొప్ప నాయకుడి వర్ధంతి, జయంతి జరుపుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్.కృష్ణ నాయక్,మ ఆర్.మల్లేశ్, జే.విజయ్ కుమార్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోనీ పీజెఆర్ నగర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, డివిజన్ బీఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ గుడ్ల శ్రీనివాస్, చిన్నోళ్ల శ్రీను, మోజేశ్, మైనారిటీ నాయకులు ముజీబ్, సౌకత్ అలీ మున్నా, ఫరూక్, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ 130 డివిజన్ రాజీవ్ గృహకల్ప, 60 గజాల చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే నేడు రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, రాజీవ్ గృహకల్ప వాసులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని అంబేద్కర్‌కి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రధానంగా కె.పి.హెచ్.బి కాలనీ 4 ఫేస్ మూసాపేట్ వై జంక్షన్, ఫతేనగర్, బోయిన్ పల్లి, మూసాపేట్‌లోని పలు కాలనీలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, మహిళా నాయకురాలు పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, బి బ్లాకు అధ్యక్షులు నాగిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: అల్వాల్ సర్కిల్ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి ఘనంగా నిర్వ హించారు. వెంకటాపురంలో నిర్వహించిన ఈ వర్ధంతి కార్యక్రమానికి బీఆర్ఎస్ నేత, ఎంటీసీ కార్పొరే షన్ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ హజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత, బలహీన వర్గాల అభివృద్ధికి పాటు పడిన నేత భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, సంతోష్ ,పవన్ కుమార్, కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.





అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మెన్ గట్టు అశోక్ .. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తీవ్రంగా సైబర్ ముప్పు

- సైబర్ భద్రత రంగంలో నిపుణుల కొరత తీవ్రం
- ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా పెరుగుతున్న మార్కెట్
- ఏఐతో అనుసంధానించి వినూత్నంగా భద్రత కల్పిస్తున్న టీసీపీ వేవ్
- సీటీవో సదస్సులో సంస్థ ప్రతినిధుల వెల్లడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

డీడీఐ, ఏడీసీ సొల్యూషన్లలో ముందంజలో ఉన్న టీసీపీ వేవ్ సంస్థ.. నగరంలోని ద వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్‌లో బుధవారం సీటీవో సదస్సు నిర్వహించింది. చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్లు (సీటీవోలు), చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు (సీఐఎస్‌వోలు), సైబర్ సెక్యూరిటీ నిపుణుల కోసం రూపొందించిన ఈ ప్రత్యేక సమావేశంలో దేశంలోని 30 సంస్థలకు చెందిన సీటీవోలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు సహా 40 మంది నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీసీపీ వేవ్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శాం పోరేపల్లి, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మురళి సప్ప తదితరులు మాట్లాడుతూ "సైబర్ సెక్యూరిటీ భారతదేశ వృద్ధికి, సుస్థిరతకు చాలా కీలకం. ఈ విషయాన్ని టీసీపీ వేవ్ పూర్తిగా అర్థం చేసుకుని, ఈ విషయంలో డిజిటల్ మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉంది. తన సజనాత్మక డీఎస్ఎస్ సెక్యూరిటీ సొల్యూషన్లతో ప్రస్తుత డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వ్యాపారాలు సజావుగా సాగేందుకు వీలు కల్పిస్తోంది. మన దేశంలో ఆర్థిక, వైద్య, ఐటీ/ఐటీఈఎస్, రీటైల్, ప్రభుత్వ రంగాలకు సైబర్ ముప్పు ఎక్కువగా ఉంది. ఈ పరిశ్రమలకు సైబర్ భద్రత కల్పించడంలో టీసీపీ వేవ్ ప్రత్యేకత సాధించింది. ప్రపంచవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ మార్కెట్ విస్తతంగా పెరుగుతోంది. భారతదేశం ఈ రంగంలో మంచి సేవలు అందిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవడంలో మా సంస్థ ముందుంది. అయితే ఎప్పటికప్పుడు సరికొత్త ముప్పులు వస్తున్నాయి. అదే సమయంలో ఈ రంగంలో నిపుణుల కొరత బాగా ఉంది. అందుకే మేం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆర్ అండ్ డీ మీద కృషిచేసి ఈ సవాళ్లను అధిగమిస్తున్నాం. ఏఐ-ఆధారిత డీఎస్ఎస్ సెక్యూరిటీ సొల్యూషన్లను అందించడం ద్వారా సైబర్ భద్రతను పునర్నిర్వచించాలన్నది టీసీపీ వేవ్ యోచన. తద్వారా ప్రతి ఒక్కరికీ డిజిటల్ ప్రపంచంలో భద్రత కల్పిస్తాం. ఇక సైబర్ సెక్యూరిటీ రంగంలో హైదరాబాద్ ప్రమాణాలు చాలా బాగున్నాయి. ఇక్కడి నిపుణులకు టీసీపీ వేవ్ పెద్దపీట వేస్తుంది. వారిని ఈ ప్రాంతంలో మంచి నిపుణులుగా తీర్చిదిద్దుతుంది" అని వారు తెలిపారు.

నైతిక విలువలే విద్యార్థి ఉన్నతికి సోపానం



● **క్రీక్ ప్లానెట్ స్కూల్ వీనస్ క్యాంపస్‌లో వార్షికోత్సవ వేడుకలు**

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలు కలిగి ఉంటేనే ఉన్నత విజయాలు సాధిస్తారని క్రీక్ ప్లానెట్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత నాయుడు సయన అన్నారు. ఎఫ్ఈఐ విద్యాసంస్థల అనుబంధ శాఖ బాచుపల్లిలోని క్రీక్ ప్లానెట్ స్కూల్ వీనస్ క్యాంపస్‌లో 'సంగం' పేరుతో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు మంచి భావాలే బాటలు వేస్తాయని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. 'కాస్మిక్ లాంబిగస్' అనే థీమ్ ఆధారంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంతం ఆహుతులను అలరించాయి. 'ప్లాస్టిక్ రీయూజ్‌'తో చేసిన మోడల్స్ చూపరులను ఆనందింపజేసి, ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రతిభను తిలకించడానికి భారీగా తరలివచ్చారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యయురాలు శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసముంటున్న, నిరుపేద కుటుంబానికి చెందిన కస్తూరి దీపా, కీ.శే కస్తూరి సురేందర్ దంపతుల కుమార్తె సాయి ప్రియ వివాహానికి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డి.వి.జి ట్రస్ట్ ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్, జాన్, మల్లేష్, గణేష్, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రియాజ్ అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని విజయ్ నగర్ కాలనీ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి కమిటీ సభ్యులు, పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు బాలునేత, నాయకులు పరుశురాం,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను దేశంలోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాద్ అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్, నందానగర్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి స్థానిక యువకులు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలగిరి, శ్రీనివాస్, రాజిరెడ్డి, జగన్, తిమ్మయ్య అల్లావుద్దీన్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



నవజ్యోతి పాఠశాలలో హనుమాన్ చాలీసా వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి చింతల్ డివిజన్ పట్వారి నగర్‌లో నవజ్యోతి పాఠశాల అదనపు నూతన భవనం బుధవారం నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరెస్పాండెంట్ మలిరెడ్డి ఇందిర రవీందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్లు రూపాంజలి, ఆదిత్యకృష్ణలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి లక్ష్మీగణపతి హెూమం, సత్యనారాయణ స్వామి వ్రతం, పాఠశాల ప్రాంగణంలో హనుమాన్ చాలీసా పఠనంతోపాటు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బంధువులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోలాటాలతో మహిళలు, ఆధ్యాత్మిక పాటలతో ఉపాధ్యాయులు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా హనుమాన్ వేషధారణలో చిరంజీవి సరస్వతి శ్రీకర్ రాజు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, రామచంద్ర బాబు, పాఠశాలల ఇన్‌చార్జిలు మారుతి, రామ్ రెడ్డి, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మీ రుణం జన్మలో తీర్చుకోలేనిది



● **ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు అఖండ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన మీ రుణం జన్మలో తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బుధవారం రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శ్ నగర్ ఆడిటోరియంలో స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతా అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ పట్టుదల, కార్యాచరణతో తనకు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు, కార్యకర్తలకు శిరస్సు వంచి వందనం చేశారు. గత రెండు పర్యాయాలు మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదాలు, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో అందరిని కలుపుకుపోతూ అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.సుధాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కటకం జయరాం, సుబ్బారెడ్డి, ఎండి.గౌస్, సిరాజ్ భాయ్, ఖాజా మియా, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : విద్యావంతుడు, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముచ్చటగా మూడవసారి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించినందుకు గాను, కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు వారి కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వహించినట్లయితే ప్రజల మద్దతు ఎల్లవేళలా ఉంటుందనడానికి నిదర్శనం కుత్బుల్లాపూర్ ప్రజలు నాకు అందించిన అఖండ మెజార్టీయేనన్నారు.



కుత్బుల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర - 2023 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలైన నాటి నుండి, ఎన్నికలు ముగిసే వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పగలు రాత్రి తేడా లేకుండా అహర్నిశలు కృషి చేసిన పార్టీ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ తెలియజేశారు. మీ అభిమానం.. మీ నమ్మకం..మీ ప్రేమ..మీ ఆప్యాయత ఎప్పటికీ తన మీద ఇలాగే ఉండాలని కోరుకున్నారు.



భావితరాలకు దిక్సూచి నేటి విద్యార్థులే



- ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ జాయింట్ డైరెక్టర్ శ్రీనాథ్ రెడ్డి
- ఉల్లాసంగా ఉత్సాహంగా శ్రీవిద్య కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భావితరాలకు దిక్సూచి నేటి విద్యార్థులేనని కష్టపడి చదివితే భవిష్యత్తులో కలలు సాకారం చేసుకోవచ్చని ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ జాయింట్ డైరెక్టర్ శ్రీనాథ్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి రంగారెడ్డి నగర్ డివిజన్, గాంధీనగర్ లోని సామ్రాట్ ఫంక్షన్ హాల్లో ఐడీపీఎల్‌లోని శ్రీవిద్య జూనియర్ కళాశాల " ఫ్రెషర్స్ డే అఘాజ్ 2023"వేడుకలు విద్యార్థుల కేరింతల మధ్య వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ప్రజా ప్రతినిధులు, అధ్యాపక బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు,శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేయాలని తెలిపారు. కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకుంటూ వారి మనోభావాలకు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పుతూ క్రమశిక్షణ మారుపేరుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి. డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ మహేష్ కుమార్, కళాశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయం లోని అంబేద్కర్ విగ్రహానికి హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ అంబేద్కర్ స్వాతంత్ర్య యోధు డు, న్యాయ కోవిదుడు, రాజ్యాంగ నిర్మాత అని అన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గం గొప్పదని అందరూ అనుసరించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎల్.రాంచందర్, ఎంవీఐలు శ్రీనుబాబు, జీ.ఆర్.రాజు, ఏవోలు శ్రీనివాస్ రావు, హేమంత్ కుమార్, పద్మావతి పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | డిసెంబర్ 07, 2023 | www.navatelangana.com



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్‌లోని పాఠశాలల కరస్పాండెంట్లు ఎం అగస్టిన్, ఖాజా ఖుద్బుద్దీన్, డీఎమ్ ఖాన్, ఎల్ సుధాకర్, ఎస్వీ రమణ, దేవప్రసాద్, రవికుమార్, నసిరుద్దీన్ తదితరులు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నకిలీ పెట్టి.. అసలు గోల్డ్ చోరీ

- నగలషాపులో బంగారు ఆభరణాలు దొంగిలించిన మహిళ అరెస్టు
- రూ. 2.08 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం : ఇన్‌స్పెక్టర్ పి.ఆంజనేయులు



నవతెలంగాణ-ఓయూ

ఆర్థిక సమస్యలను అధిగమించేందుకు బంగారు షాపుల్లో దొంగతనాలకు పాల్పడి నగలు దొంగిలించిన ఓ మహిళను ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు రూ.2.8లక్షల విలువైన 39.962 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా బంగారు గొలుసును కొన్న అట్టికా గోల్డ్ కంపెనీ మేనేజర్, సేల్స్ మెన్‌పై కూడా పోలీసులు కేసు నమోదు చేయగా వారు పరారీలో ఉన్నారు. ఓయూ పీఎస్ ఇన్ స్పెక్టర్ పారుపల్లి. ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ చిత్తూరు జిల్లా తిరుపతి భవానీ నగర్‌లో నివాసముండే వేమూరి భార్గవీ రెడ్డి స్థానికంగా టూర్స్ అండ్ ట్రావెల్స్ బిజినెస్ నిర్వహిస్తున్నారు. అలాగే ఆన్‌లైన్ బిజినెస్ కూడా నిర్వహిస్తున్న ఆమె ఈ బిజినెస్ సరిగా లాభాలు లేక పోవడంతో తీవ్రంగా నష్టపోయారు. దీంతో తీసుకున్న అప్పులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అందులో నుంచి బయట పడేందుకు ఆమె సులువుగా డబ్బులు సంపాదించాలని బంగారు షాపుల్లో దొంగతనాలు చేయాలని ప్లాన్ వేసుకుంది. అందులో భాగంగా ఈనెల 24న తిరుపతి నుంచి నగరానికివచ్చిన భార్గవీ రెడ్డి నేరుగా హబ్సిగూడలోని మలబార్ గోల్డ్ షాపునకు వచ్చింది. షాపులోకి వెళ్లి సేల్స్ మెన్‌ను నగలు చూపించమని కోరి చూపించిన నగల్లోని ఓ 39.962 గ్రాములబంగారు గొలుసును తీసుకుని మెడలో వేసుకుంది. మరో డిజైన్ చూపాలని కోరగా సేల్స్ మెన్ వెనక్కు తిరిగి బంగారు గొలుసులు ఉన్న మరో ట్రేను టేబుల్‌పై పెట్టే లోఆమె అప్పటికే తనతో తెచ్చుకున్న నకిలీ గొలుసును మెడలోనుంచి తీసి అసలు గొలుసును కనిపించకుండా చేసి నకిలీ గొలుసును ట్రేలో వేసింది. తర్వాత డిజైన్ నచ్చలేదంటూ షాపు నుంచి బయటకు వచ్చిన భార్గవీరెడ్డి హబ్సిగూడలో ఆర్టీసీ బస్సెక్కి పంజాగుట్టలో దిగింది. అక్కడ నుంచి పంజాగుట్టలోని అట్టికా గోల్డ్ కంపనీ షాపునకు వెళ్లి అక్కడ తాను దొంగిలించిన బంగారు గొలుసును విక్రయించింది. ఈ గొలుసుకు అట్టికా గోల్డ్ షాపు సేల్స్ మేనేజర్ ఆమెకు తిరుపతి లోని హెచ్‌డీఎఫ్సీ బ్యాంకు బ్రాంచ్ ఖతాలోకి రూ.2,08 500లు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఈ డబ్బులను తన అకౌంట్లోకి మారగానే మొత్తం డబ్బులను తిరుపతిలో ఉండే తన స్నేహితురాలి ఖాతాలోకి ఆమెకు సమాచారం ఇవ్వకుండానే భార్గవీ రెడ్డి ట్రాన్స్‌ఫర్ చేసింది. ఇదిలా ఉండగా, నకిలీ నగలు గుర్తించిన మలబార్ గోల్డ్ షాపు నిర్వాహకులు ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల్లో ఫుటేజీని పరిశీలించి ఆమె ఎక్కడ నుంచి ఎక్కడకు వెళ్లి నగలు ఎక్కడ విక్రయించారనే సమాచారాన్ని గుర్తించారు. అట్టికా గోల్డ్ కంపనీ నగదును బదిలీ చేసిన ఖాతా వివరాల ఆధారంగా ఆమె ఆచూకి గుర్తించి పంజాగుట్టలోనే ఉన్న ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె విక్రయించిన 39.962 గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అట్టిక గోల్డ్ కంపనీ మేనేజర్, సేల్స్‌మెన్ కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఎస్ఐ సీహెచ్.రవి, హెడ్ కానిస్టేబుల్స్ ప్రమీల, గిరిబాబు, భావని వీరి కృషిని ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.



తెలంగాణ ఉద్యమకారులకు ధన్యవాదాలు


- ఉద్యమకారుల సమితి రాష్ట్ర చైర్మెన్ ఎస్.యాదగిరి

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉద్యమ కారులు ఇటీవలే జరిగిన ఎన్నికల్లో నియంత సీఎం కేసీ ఆర్‌ను ఓడించడం హర్షణీయం అని తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర చైర్మెన్ ఎస్.యాదగిరి అన్నారు. గురువారం అడ్డగుట్ట పౌండర్స్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొరల గడిల పాలన,కుటుంబ దుష్ట పాలనను కూల్చడానికి నిరంతరం పోరాడిన టి.పి.సి.సి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అతనికి అన్ని రంగాల్లో ప్రజలందరు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందు పరచిన అన్ని అంశాలను, ఆరు గ్యారెంటీ లు అమలు పరచి బి.ఆర్.ఎస్ జరిపే దుష్ట ప్రచారన్ని తిప్పికొట్టాలన్నారు. ఉద్యమకారుల, అమరుల కుటుంబాలను అక్కున చేర్చుకుని వారి అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. రేవంత్ ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున తరలి వెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాం రెడ్డి, కేసీఎస్ ప్రతాప్, కో చైర్మెన్ డా.పద్మజ కొలను,సహాయ కార్యదర్శి హరికష్ణ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి : లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్రంలో కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు నూతన క్యాబినెట్‌లో అన్ని రంగాల్లో అధిక సంఖ్యలో అవకాశం కల్పించాలని కోరారు. గత బీఆర్ఎస్ సర్కారు బీసీలకు సముచిత స్థానం కల్పించకుండా అన్యాయం చేసినందుకే ప్రస్తుతం కాంగ్రెస్ విజయానికి బీసీలంతా కృషి చేశారని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తామన్న బీసీల కులగణను ప్రారంభించలన్నారు. బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలని జాజుల విజ్ఞప్తి చేశారు.



బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో కేక్ కటింగ్

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరును ప్రకటించిన శుభ సందర్భంగా ఓయూ జేఏసీ అధ్యక్షుడు బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ లో ఒంటి చేత్తో నిలబెట్టి, టీపీసీసీ అధ్య క్షుడు అయిన అప్పట్నుంచి అహర్నిశలు శ్రమించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చి అధికారంలో తేవడంలో బాహుబలి పాత్రను పోషించి. అదేవిధంగా రాబోయే రోజుల్లో సబ్బండ వర్గాల్లో సంక్షేమాన్ని పాటుపడి రాష్ట్రాన్ని సుభిక్షంగా చేయాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రాంబాబు నాయుడు, వీరేశ్, రాము,అభి,నవీన్, పాల్గొన్నారు.

బాబా సాహెబ్ అంబేద్కర్‌కు నివాళ్లు



నవతెలంగాణ-కంటోన్మెంట్

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అస్మత్ పెట్ చౌరస్తాలో బుధ వారం రాజకీయ నాయకులు ఆయనకు నివాళులర్పించారు. కార్పొరేటర్ నరసింహ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను అలంకరించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, మాక్కళ నర్సింగ్ రావు, శ్రీరామ్ జ్ఞానేశ్వర్, కర్రే లావణ్య, కర్రి జంగయ్య, ఏనుగుల తిరుపతి, మక్కల బలరాం, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, బీసీ ప్రెసిడెంట్ మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రి యాదగిరి, మైనార్టీ ప్రెసిడెంట్ జాంగిర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమల్, శశికళ, రోజా, సరోజ, దేవి తదితరులు పాల్గొన్నారు.



అస్మత్ పెట్ చౌరస్తాలో కాంగ్రెస్ కూకట్‌పల్లి నేత బండి రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దండుదల యాదగిరితో పాటు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



బోయిన్‌పల్లి చౌరస్తాలో మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వ ర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలలో ఎమ్మెల్యే లాస్య నందిత ముఖ్యఅతిథిగా పాల్గొని నివాళులర్పించారు. పికెట్ చౌరస్తా రసూల్‌పుర, గన్ బజార్‌తో పలు ప్రాంతాలలో బీఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్ దేవులపల్లి పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ : ఎల్లారెడ్డి గూడ బస్తీలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఇన్‌చార్జి కొమ్ము కృష్ణ.



ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్, ఎర్ర నగేష్, రాజు, సోను, మూర్తి ,కష్ణమూర్తి, గాంధీ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

బేగంపేట : బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయిగూడా ఐడీహెచ్ కాలనీ, పద్మారావు నగర్ హమాలీ బస్తి



ప్రారంభ ప్రాంతంలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ఎన్‌డీఎంఏ మాజీ ఉపాధ్యక్షులు, మర్రి శశిధర్ రెడ్ స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు .

ఓయూ : హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హబ్సిగూడా క్రాస్ రోడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, హబ్సిగూడా



డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయ్ కుమార్, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ జనరల్-సెక్రటరీ, ధర్మేందర్ నాయక్(ధర్మా), రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాలమన్ బాబు, భిక్షపతిగారు,నర్సిగ్, శివరాజ్, బాబు, ఉప్పల్ యూత్ కాంగ్రెస్, జనరల్-సెక్రటరీ వాసు నాయక్, ,శివ,టీంకు,సుమన్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

ఓయూ డా.బి.ఆర్ అంబేద్కర్ రిసెర్చ్ సెంటర్,మహాత్మ జ్యోతి బా పూలే రిసెర్చ్ సెంటర్, మహా లఖబాయి సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్,ఎస్సి ఎస్టీ ,బీసీ,



మైనార్టీ సెల్స్ ఆధ్వర్యంలో అంబ్కేదర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓయూ వీసీ ప్రో.డి. రవీందర్, రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణలు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను ప్రశంసించారు. ఓఎస్డీ ప్రో.రెడ్యా నాయక్, యూజీసీ డీన్ ప్రో.మల్లేశం, డైరెక్టర్స్ ప్రో.మంగు నాయక్, డా.చెలమల్ల.వెంకటేశ్వర్లు, డా. సైయద అజీమ్ ఉన్నిసా, ప్రొఫెసర్స్ పి.రోజారాణి, ప్రో.సి యచ్.శ్రీనివాస్, డా.ఎన్. నర్సింహులు, ప్రో.పి. నవీన్ కుమార్, ఎఫ్ఓ రామచంద్రము, విద్యార్థులు ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో పలిగొండ నరసింహ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ఓయూ ఆర్ట్స్ కాలేజ్ సోషల్



సైన్స్ డీన్ ప్రొ. అర్జునరావు విచ్చేసి మాట్లాడుతూ. విద్యార్థులకి అంబేద్కర్ ఆశయాలను, ఆలోచన విధానాన్ని కొనసాగించడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎర్ర స్వామి, సంజయ్, కే చంద్రశేఖర్, వేణుగోపాల్, అజయ్, ఏసు, విద్యార్థులు మల్లెపాకుల శేఖర్, అజయ్ పాల్గొన్నారు.

మెట్టుగూడ, సీతాఫల్మండి, తార్నాక, పార్సిగుట్టలలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్,కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.





అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా యూసుఫ్ గూడ బస్తీ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్, భవాని శంకర్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువకులు భారీగా పాల్గొన్నారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్



హ్యాట్రిక్ విజయం సాధించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయకులు, పెద్దలు, బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఖైరతాబాద్ రైల్వే గేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్, నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్కెషరీఫ్, ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షులు కష్మరి వెంకట్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎవరెన్ని కుట్రలు చేసినా రేవంత్ రెడ్డియే సీఎం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డియేననీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తెలిపారు. ప్రమాణ స్వీకారం చేయనున్న సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో పోచమ్మ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొని రేవంత్ రెడ్డి జిందాబాద్, సీఎం రేవంత్ రెడ్డియే అంటూ నినాదాలు చేస్తూ పూజల్లో భాగస్వాములు అయ్యారు.



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూని యన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, కోశాధికారి ప్రేమ్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డితో పాటు వారి కార్యవర్గం అధ్వర్యంలో బుధవారం డీఈవో ఆఫీసులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి డీఈవో ఆర్.రోహిణి, ఏడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏవో శ్రీనివాస్, చారి, సూర్య, రమేష్, మీర్జా, ఫరూఖ్, రాజ్‌కుమార్, అనురాధ, విజయలక్ష్మి, సరళారెడ్డి, తఖియాలి, ప్రవీణా, శ్రీకాంత్, రాజశేఖర్, బషీర్, ఇమ్రాన్, నర్సింహమ్మ, విలియం, సోహేల్, ఫయాజ్, అజ్మత్, హైమావతి, శశిరత్న, మంజు, రాజేందర్, కౌసర్, రాణి, రేణుక, హమీద్, జేమ్స్, శ్రీధర్, సాయిలేఖ, జాకీర్, గిరిజా, దేవిప్రసాద్, రాకేష్, కిరణ్, అని ల్, విజయకుమార్, సుదేష్ణ, కృష్ణ, శివజ్యోతి, గౌసియా, లక్ష్మిపతి, అరుణా, లావణ్య, చైతన్య, శ్రీకాంత్(ఎండీఎం) ప్రవీణా, సునీత, రవి, శంకర్,కుశాల్, అజీజ్, సాదత్, జమీ ల్, పూర్ణిమ, ఇమ్రాన్, సబ్బీర్, మహేందర్ పవన్, సర్ఫారాజ్, జాన్సీ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

బోధన నుంచి మినహాయింపు ఎలా ?

- ఓయూ చరిత్రలోనే మొదటిసారి.. పెదవి విరుస్తున్న ప్రొఫెసర్స్
- వీసీ ప్రత్యేక నిర్ణయ అధికారంతోనే : ప్రొ.రెడ్యా నాయక్

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు ఇటీవలే ఒక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సదరు ఉత్తర్వులలో సీసీఈ చైర్మెన్‌గా వ్యహరిస్తున్న ఓయూ ఓఎస్డీ ప్రో.రెడ్యా నాయక్ కు క్లాస్ వర్క్ తో పాటుగా ప్రాక్టికల్ క్లాస్ లను ఒక సెమిస్టర్ వరకు బోధించకుండా ఆయన పూర్తిస్థాయిలో సీసీఈ పై దృష్టి సారించాలని మినహాయింపు ఇస్తూ జారీ చేసిన ఉత్తర్వులు ఓయూలో చర్చనియాంశంగా మారింది. యూజీసీ నిబంధనల ప్రకారం ప్రతి ప్రొఫెసర్ అకడమిక్ హోదాలో లేదా అధికారిగా ఉన్న పక్షంలో కొన్ని పీరియడ్స్ వర్క్ లోడ్‌కు మాత్రమే మినహాయింపు ఇస్తారు . కానీ ఇలా ఒక సెమిస్టర్ వరకు అది సైన్స్ ప్రొపెసర్ కు మినహాయింపు ఎలా ఇస్తారు అని ? ఇలా ఉత్తర్వులు జారీ ఓయూ ప్రతిష్టాత్మక దిగజరుతుందని అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా వీసీకి ఓఎస్డీ అయి ఉండి మళ్ళీ సైన్స్ జువాలజీ (జంతుశాస్త్ర) సీనియర్ ప్రొఫెసర్ కు ఇలా మినహాయింపు ఇవ్వడంతో విభాగం విద్యార్థులు బోధన పరంగా తీవ్రంగా నష్టపోతారని ఓయూ అధికారులు ఈ ఉత్తర్వులు జారీ పై మరొక సారి పునరాలోచించాలని ఓయూ ప్రొపెసర్స్ కోరుతున్నారు. వాస్తవానికి సీసీఈ బాధ్యతలు కంట్రోలర్ కార్యాలయం అప్పగించాలని ఏకాంగా నిత్యం బిజీ బిజీ షెడ్యూల్ తో ఉండే ఓఎస్డీ కి అది ఒక సీనియర్ ప్రొఫెసర్ కు ఇలా మినహాయింపు ఎంత వరకు సమంజసం కాదన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి నిత్యం బోధన జరగాలని, అకడమిక్ గాడిలో పెట్టాలని పాఠాలు బోధించాల్సిందే అని ఉపన్యాసాలు ఇస్తున్న ఓయూ ప్రధాన అధికారులే, ఇలా మినహాయింపు ఏమిటి అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓయులో గతం న్యాక్‌కు కో ఆర్డినేటర్స్ గా వ్యవహరించిన , ఓయూ మాజీ వీసీలుగా పనిచేసిన నిత్యం బిజీ బిజీగా షెడ్యూల్ ఉన్న వారే గతంలో తిరిక చేసుకొని ఏదో ఒక సమయంలో వారి వారి విభాగంలో కేటాయించిన పాఠ్యంశాలు బోధించి సిలబస్ ను పూర్తి చేసి వృత్తి పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని ప్రదర్శించారు. కానీ నేడు అసలే తీవ్రమైన ప్రొఫెసర్స్ కొరత తో పాటుగా ఉన్న కొద్ది మంది ప్రొఫెసర్స్‌లో కొందరు లీవ్‌లో ఉండగా ఇలా ఉన్న ప్రొఫెసర్‌కు మినహాయింపు తగదని ఓయూలో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వీసీ ప్రత్యేక నిర్ణయ అధికారంతోనే ఉత్తర్వులు : ప్రొ.రెడ్యా నాయక్

ఓయూ వీసీ ప్రత్యేకంగా ఉన్న నిర్ణయ అధికారం తోనే సీసీఈ ని ప్రతిష్టాత్మకంగా అమలు కోసం తనకు ఒక సెమిస్టర్ నుంచి మాత్రమే తరగతులు మినహాయింపు ఇచ్చారని ప్రొ.రెడ్యానాయక్ చెప్పారు. నూతనంగా అమలు చేసే సీసీఈ రోజు వారీ పనులు పర్యవేక్షణతో పాటుగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయడం, అధ్యాపకుల్లో అవగాహన కల్పించడం కోసమే ఒక సెమిస్టర్ నుంచి మినహాయింపు ఇచ్చారన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | డిసెంబరు 07,2023 | www.navatelangana.com



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ రెండోసారి గెలుపొందిన సందర్భంగా ఏడుపాయల వన దుర్గమను దర్శించుకున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు భవాని ప్రసాద్, శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

సబితా ఇంద్రారెడ్డికి మైనార్టీల అభినందనలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కౌన్సిలర్ షేక్ అఫ్జల్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే ఘన విజయం సాధించిన పి.సబితా ఇంద్రారెడ్డికి జల్ పల్లి మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ షేక్ అఫ్జల్ ఆధ్వర్యంలో బుధవారం ఆమె నివాసంలో కాలనీ వాసులతో కలిసి పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి, బోకేను అందచేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు హుసేన్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయబోతున్న సీఎం రేవంత్ రెడ్డి

- ప్రభుత్వం నిరుద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షల నెరవేర్చాలి
- టీఎస్ఎస్‌టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి వాణి సక్కుబాయి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

"నీళ్లు, నిధులు, నియామకాలే" ఊపిరిగా... ఏర్పడిన తెలంగాణ స్వరాష్ట్రంలోగత పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ, ఉద్యోగ ,ఉపాధ్యాయ ఆకాంక్షలను నెరవేర్చే విధంగావిద్యారంగ సమస్యలను పరిష్కరిస్తూ.. విద్యాభివృద్ధిని చేయాలని టీఎస్ఎస్‌టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాణి సక్కుబాయి అన్నారు. బుధవారం కోఠిలో ఆమె మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం సీఎంగా రేవంత్ రెడ్డి చేయబోతున్న సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ నూతన ప్రభుత్వం విద్యార్థి విద్యారంగ సమస్యలను, నిరుద్యోగులకు ఊరటనిచ్చే విధంగా జాబ్ క్యాలెండర్‌ను రూపొందించాలన్నారు. ప్రతి సంవత్సరము కూడా ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీ అయిన అన్ని పోస్టులను గుర్తించిభర్తీ చేస్తూ.. నిరుద్యోగుల జీవితాలలో సంతోషాన్ని నింపాలని తెలిపారు. ఆడపిల్లలపై రోజు రోజుకి పెరిగి పోతున్న అఘాయిత్యాలను సైతం అరికట్టేలా నూతన ప్రభుత్వ విధానాలు ఉండాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఉనికిని, గౌరవాన్ని గుర్తిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా.. స్నేహపూర్వక ప్రభుత్వ విధానాలను ఉండాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేర్కొన్నారు. గత సంవత్సర కాలంగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, రాబోయే వేసవికాల సెలవుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. 317 జీవో ప్రకారం నష్టపోయిన ఉద్యోగులందరికీ సొంత జిల్లాలకు తీసుకొచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని, ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక హక్కు అయినటువంటి పాత పెన్షన్ విధానాన్ని(ఒపిఎస్) పునరుద్ధరించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు.

'పుష్ప కేశవ' అరెస్టు

- యువతిని బ్లాక్ మెయిల్ చేసినట్టు ఆరోపణలు



నవ తెలంగాణ- బంజారాహిల్స్

అల్లు అర్జున్ హీరోగా నటించిన పాన్ ఇండియా సినిమా పుష్పలో కేశవ పాత్రలో నటించిన నటుడు జగదీశ్‌ను హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. ఓ యువతిని అతను బ్లాక్ మెయిల్ చేసినట్టు ఆరోపణలు రావడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళ్తే.. గత నెల 27న ఓ మహిళ ఓ వ్యక్తితో ఉన్న సమయంలో ఆమెకు తెలియకుండా జగదీశ్ ఫోటోలు తీశాడు. అనంతరం ఆమెను బెదిరించాడు. దాంతో మనస్తాపానికి గురైన మహిళ గత నెల 29న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు మహిళ తండ్రి చేసిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో బుధవారం జగదీశ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆత్మహత్య చేసుకున్న మహిళతో గతం నుంచే జగదీశ్‌కు పరిచయం ఉందని తెలుస్తోంది.

'కుల వర్గ వివక్షతతో ఎన్నో అవమానాలు'



- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వెనుకబడిన కులంలో పుట్టి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, నాడు కుల వర్గ వివక్షతతో దేశంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని అంటరాని వాడిగా నిలబడి ఉన్నాడని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్.పి.ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి దినోత్సవ సందర్భంగా బుధవారం నారాయణగూడలోని ఎస్.పి.ఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, రాష్ట్ర నాయకులు ఆర్.రామచందర్, ఎస్.కె.ఆదామ్, ఎం.పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్ నగర్

ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి మలక్ పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ.అసదుద్దీన్ ఓవైసీ ఆదేశానుసారంగా మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా అన్నారు. నియోజకవర్గం ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండి సైఫుద్దీన్ షఫీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు సభ్యులు పెద్దలు పరిసర ప్రాంతాల్లో పాదయాత్రలో డివిజన్ బస్తీ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చ దిద్దడమే లక్ష్యంగా కార్యకర్తలు సభ్యులు ఎంఐఎం యాక్టివ్ సభ్యులతో కాలనీలలో పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలల డివిజన్ పరిధిలోని సీసీ రోడ్డు, డ్రయినేజీ, పలు అభివృద్ధి ప్రతి ఒక్కరూ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరాన్ని ఆదర్శంగా దిద్దడంలో ఎంఐఎం అధినేత అసహుద్దీన్ ఓవైసీ ఆదేశమేరకు ప్రజలందరూకి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్థానిక నాయకులు కార్పొరేటర్లకు ఎమ్మెల్యేకు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రజలలో ఉండి ప్రజల సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఉంటానని భరోసా కల్పించారు స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మలక్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు , సీనియర్ నాయకులు, సిబ్బంది కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ కమ్ ప్రిన్సిపల్ జిల్లా న్యాయస్థానము వనపర్తి
M.V.O.P.No. 43 OF 2022

Between:
Smt.కందూరు గోపమ్మ .....వాది(పిటిషనర్)
మరియు
1). అద్దాకుల శివశంకర్ రెడ్డి
2). &HDFC Ergo General Insurence Company Ltd. అనదర్ ....(ప్రతివాదులు(రెస్పాండెట్స్)

To,
1)అద్దాకుల శివశంకర్‌రెడ్డి S/o బాల్ రెడ్డి వయస్సు;42 సం॥రాలు R/o.plot No.58 అశ్విని కాలని శివాలయము వెనుకవైపు దుండిగల్,గండిమైసమ్మ మండలము,కొంపల్లి మేడ్చల్,హైదరాబాద్.

నోటీసు

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా పై తెలిపిన పిటిషినర్ కందూరు గోపమ్మ నష్టపరిహారము కొరకు పైఇరువురిపై కేసు. నెం.**M.V.O.P.No.43 OF 2022** పైకోర్టు నందు వేసియున్నది.కాని మొదటి పార్టి **(R1)** అగు అద్దాకుల శివశంకర్ రెడ్డి S/o బాల్‌రెడ్డి అగు నీకు కోర్టు నుండి నోటీసులు పంపినా తామీలు కావటములేదు.కావున కోర్టు వారి ఆదేశాల ప్రకారము మీకు **(R1)**ఈ బహిరంగ ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వటము జరిగినది.కావున మీరు గానీ మీ తరుపున న్యాయవాదికాని తేది.19-12-2023న ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు ప్రత్యక్షంగాకాని న్యాయ వాది ద్వారా కాని హాజరు అయ్యి మీ యొక్క జవాబును వేసుకోగలరు.లేనిచో ఈ ప్రకటన ద్వారా నోటీసు తామీలు అయినట్లుగా బావించి మీ పరోక్షములో కేసును తీర్మాణించబడును.

కోర్టు ఉత్తర్వుల మేరకు
K.MOHAN GOUD
B.THIRUPA THAIAH GOUD
G.RAJU
K.RAGHU VAMSHI
S.SRINIVAS GOUD
ADVOCATES
WANAPARTHY.Cell:9948524226 9440981413,9885646663

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 10/2023
in
O.S. 132/2020

బిట్వీన్:
శొంటి సత్య నారాయణ ...పిటీషనరు/ప్లెయింటిఫ్/D.Hr
మరియు
1. పరింకాయల నాగేశ్వరరావు
2. పరింకాయల వెంకటేశ్వర రావు
3. పరింకాయల ఏసు బాబు ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్/J.Drs

To,
Notice To J.Drs/Respondents 1,2,3 :
1. పరింకాయల నాగేశ్వరరావు, తండ్రి : వీరాస్వామి
2. పరింకాయల వెంకటేశ్వర రావు, తండ్రి : నాగేశ్వరావు
3. పరింకాయల ఏసు బాబు, తండ్రి : నాగేశ్వరరావు
పై అందరి నివాసం: డోర్ నెం. 5-107, ఆదర్శ్ నగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్.
పై నెంబరు E.P. 10/2023 in O.S. 132/2020 లో J.Drs/Respondents 1,2,3 వారులు అయిన మీ హాజరు నిమిత్తం ది. 14-12-2023నకు వాయిదా అయియున్నది కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని॥ లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరాలు తెలుపుకొనగలరు లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియ జేయటమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 14-12-2023
మచిలీపట్నం
ది. 03-12-2023
ఎ. సత్య నారాయణ
పిటిషనర్/ప్లెయింటిఫ్/ డి.హెచ్.ఆర్ తరపున అడ్వకేట్

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE R.R.COURT AT: HAYATHNAGAR
O.S.NO. 513 OF 2020

BETWEEN:
1.Karnti Sridhar Reddy .....Plaintiff
AND
N.Ravinder Reddy and another .....Defendents

NOTICE

To,
N.Ravinder Reddy,S/o.Pulla Reddy Occ: Business, R/o.H.no.2-245, DVK Road, Mallepallay village, Deverakonda Mandal, Nalgonda district.
2.A.Suman Kumar, S/o.A.Surya narayana, Occ: Service, R/o.H.No. 4-50, Saroornagar, R.R.District,
That the plaintiffs filed the above I.A.NO.884 OF 2020,I.A.NO.885 OF 2020 IN O.S.NO.513 OF 2020 for declaration and perpetual Injunction against the defendants herein in respect of open land bearing plot no.100, admeasuring 311 Sq.yds, in sy.no.238, 246/AA and 247/AA, situated at Turkayamajal village, Hayathnagar mandal, Rangareddy District and bounded by: **North:** 25 Wide road, **South:** Plot no.116, **East:** Plot no.101 and **West:** Plot no.99. The Hon'ble Court was pleased to order the substitute services and posted the above O.S.NO.513 OF 2020 for appearance of the respondents/ defendants on **15-12-2023.**
Please take notice in the above I.A.NO.884 OF 2020,I.A.NO.885 OF 2020, IN O.S.NO.513 OF 2020 and appear personally or through an advocate on **15-12-2023 at 10:30 A.M** before above said court Addi Junior Civil Judge R.R.Court At: Hayathnagar, failing to appear on the above time and date you will be set expartee and the matter will be decided on basis of the documents available on records.
(BY ORDER OF THE COURT)
K.SADA SIVA REDDY
J.NARENDER REDDY
ADVOCATES,
Off: 17-1-386/SN/9, S.N.Reddy Nagar, Saidabad. Hyderabad.
Cell: 9848996050.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :HYDERABAD:
OS NO. 1903 / 2017

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by Chief Manager ....Plaintiff
And
Sri.Penumala Prabhakar ....Defendant

To
Sri. Penumala Prabhakar, S/o Sri P Musalaiah, Flat No.303, Waton Residency, Near Sampoorna Market, Manikonda, Hyderabad. And also at: P No 40,41, Flat no.101, Sri shakti homes, Man jeera pipe line road, Madina guda, Hyderabad - 500050.
Office Address: Amphenol Advanced Sensors, Mahaveer Techno Park APIIC, P.No.6, Sy no:64, Software units layout HI-TECHCITY, Hyderabad-500081.
Please take notice that the above named plaintiff instituted the above suit against you for recovery of Rs 1,34,080-52Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 13-12-2023at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.
//BY ORDER OF THE COURT//
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
H.No. 8-90/34/5 & 8-90/35/5
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

గౌరవనీయులు III అదనపు జూనియర్ సివిల్ జడ్జిసంగారెడ్డి జిల్లా కోర్టులో, సంగారెడ్డి
O.S. NO. 453 OF 2021

మధ్య:
మేడి శాంత & మరొకరు. ...వాదిదారులు
మరియుజి
జూలకంటి నర్సింహులు & ఇతరులు ... ప్రతివాదులు

కు,
1. G. అశోక్ రెడ్డి G. మల్లా రెడ్డి, వయస్సు 50 సంవత్సరాలు, Occ: వ్యాపారం
2. P. రంగా రెడ్డి S/o సత్తి రెడ్డి, వయస్సు 39 సంవత్సరాలు, Occ: వ్యాపారం 1 & 2 రెండూ R/o ఫ్లాట్ నెం: 204, శిల్పా మనోర్, శిల్పా పార్క్, కొండాపూర్, సెరిలింగంపల్లి మండలం, R.R. జిల్లా, హైదరాబాద్

నోటీసు

వాదిదారులు పై దావా వేసినట్టు దయచేసి గమనించండి. అంటే, O.S. సంగారెడ్డిలోని గౌరవనీయులైన III అదనపు జూనియర్సివిల్ జడ్జి ఫైల్‌పై మీకు వ్యతిరేకంగా **O.S. NO. 453 OF 2021 along with I.A No. 140/2021** మరియు గౌరవనీయ న్యాయస్థానంఈ వార్తా పత్రిక ద్వారా మీపై ప్రత్యామ్నాయ సేవ కోసంఆదేశించడం జరిగింది. మీరు **19.01.2024**న ఉదయం **10.30** గంటలకు హాజరు కావడానికి మరియు పైన పేర్కొన్న తేదీ మరియుసమయానికి మీరు గౌరవనీయమైన కోర్టుకు హాజరుకావలెను. లేనిచో కేసుమీపరోక్షం లోనిర్ణయించబడుతుంది.

//కోర్టు ఆదేశానుసారం//
పి. అనిల్ కుమార్
న్యాయవాదిజి
5-24, సునీల్ కాంప్లెక్స్
చందానగర్
హైదరాబాద్ -50

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE: R. R. DISTRICT, AT:: KUKATPALLY
O. S. No.1218 of 2022

Between:
AVULA KRISHNA KANTH ...Plaintiff
AND
DANDU SUBBA RAJU & 2 OTHERS ...Defendants

To,
1.Sri. Dandu Subba Raju,
S/o. Not known to the plaintiff,
R/o. Flat No.203, H.No.6-3/203 Nallagandla, Serilingampally Mandal, Ranaga Reddy District, Hyderabad, Telangana State-500019
Also at:
C/o. Biological-E-Limited,
Dy.Manager, Prod. Planning,
Azamabad, Near VST Industries Ltd., Hyderabad, Telangana State - 500020
2. Smt D. Uma Maheswari,
W/o.Dandu Subba Raju, R/o. Flat No.203, H.No.6-3/203 Nallagandla, Serilingampally Mandal, Ranaga Reddy District, Hyderabad, Telangana State - 500019
3. Smt. M RAMA SITA,
D/o.Dandu Subba Raju, R/o. Flat No.203, H.No.6-3/203 Nallagandla, Serilingampally Mandal,Ranaga Reddy District, Hyderabad, Telangana State - 500019.
Please take notice that the above named Plaintiff has filed the above suit against you for recovery of money and the case is posted to 14-12-2023 for your appearance either in person or through your advocate. In default of your appearance before the Hon'ble Court, on the said date at 10.30 A.M., the suit will be decided in your absence. Hence, this notice.
//BY ORDER OF THE COURT//
(S.S.SARMA) Advocate
H.No.6-296/B/1, Plot No.91, Road No. 5, Venkateswara Nagar, Chintal, Hyderabad-54.
Mobile: 7842501268
Hyderabad, Date: 06-12-2023

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS :: AT :SECUNDERABAD:
OS.NO.844/ 2021

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre,SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by Chief Manager ....Plaintiff
And
Mr. Kadiyala Prabhakar ....Defendant

To
Mr. Kadiyala Prabhakar, S/o Nagendram, Flat no.301, H.No.11-3-176/1, Manikanta Pride, Srinivas Nagar, Seethaphalmandi, Near Tharuni, Super Market, Secunderabad - 500 061
Office address : Methodist College of Engineering & Technology King Koti Road, Abids, Hyderabad- 01
Please take notice that the above named plaintiff instituted the above suit against you for recovery of Rs 1,30,291-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 26-12-2023at 10.30 AM.In default of your appearance the suit will be heard and decided in your absence.
//BY ORDER OF THE COURT//
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
H.No. 8-90/34/5 & 8-90/35/5
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE R.R.COURT AT: HAYATHNAGAR
O.S.NO. 486 OF 2023

BETWEEN:
S.Rama Raju ....Plaintiff
AND
K.Venu Gopal and others .....Defendants

NOTICE

To,
1.K.Venu Gopal, S/o.K.Sada Shivam, Aged about 51 years, Occ: Business, R/o.H.No.1-8-118/2, Vegetable Market area, Bagh Lingampally, Chikkadpally, Hyd
2.V.N.S.D.M.Prasad,S/o.V.Chandra Mouli, Aged about 49 years,Occ: Software Engineer, R/o.H.No.8-3-690, G-1, Siva Sai Apartments,Yella Reddyguda, Hyderabad.
3.K.Subrahmanyam, S/o.Late K.Purnachandra, Aged about 38 years, Occ:Purohit, R/o.V.V.Nagar, Dilsukhnagar, Hyderabad.
That the plaintiffs filed the above O.S.NO.486 OF 2023 for declaration and perpetual Injunction against the defendants herein in respect of plot no.631 southern part, admeasuring 50 Sq.yds and plot no.632 Northern part, admeasuring 100 Sq.yds total admeasuring 150 Sq.yds, in sy.no.353, 354, 355, 358, 362, 365, 370 and 372, situated at Batasingaram village, presently Abdullapurmet mandal, (the than Hayathnagar mandal), Rangareddy District and bounded by : **NORTH:** Plot no.631 Northern part, **SOUTH:** Plot no.632 Southern part, **EAST:** Plot no.621 & 622 and **WEST:** 30' Wide Road. The Hon'ble Court was pleased to order the substitute services and posted the above O.S.NO.486 OF 2023 for appearance of the respondents/ defendants on **18-12-2023.**
Please take notice in the above O.S.NO.486 OF 2023 and appear personally or through an advocate on **18-12-2023 at 10:30 A.M** before above said court Prl Senior Civil Judge R.R.Court At: Ibrahimpatan, failing to appear on the above time and date you will be set expartee and the matter will be decided on basis of the documents available on records.
(BY ORDER OF THE COURT)
K.SADA SIVA REDDY
J.NARENDER REDDY
ADVOCATES,
Off: 17-1-386/SN/9, S.N.Reddy Nagar, Saidabad. Hyderabad.
Cell: 9848996050.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGER.
O.S.NO. 452 of 2023

Between:
Yasmeen Bhaidani S/o.Late Amir Ali Bhaidani. A/a.41 years, Occ: Household, R/o.H.No.2-4-46/VI/10, Ground Floor. Happy Homes Tower, Upperpally, Rajendra Nagar-500038, T.S.Presently resideng at: H.No.5-8-322/11, Flat No. 503, Uma Bagh, Osman Plaza, Nampally, Hyderabad, T.S. .....Plaintiff
AND
Hameed Ullah Narsi & All Concerned .....Defendants

To,
All Concerned .....Defendants
The above named plaintiff has filed the above suit for the relief of declaring the palintiff as the only legal heir of decesed Late Amir Ali Bhaidani as such anybody has got any Objection or claim may appear before the Hon'ble Court on **22/12/2023 at 10.30 am** either in person or through pleader, otherwise the matter will be decide according to law.
//BY ORDER OF COURT//
MIRZA SULEMAN BAIG
ADVOCATE
Office Shop No.11, Sagar Plaza Complex, Abids to Koti Main Road, Abids, Hyderabad-500001
Cell: 9440732060

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGES COURT RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 912 OF 2023

Between:
A.Krishna Reddy S/o.Bhagwan Reddy, age 46 yrs occ: Pvt Employee, R/o.1-29-136 Subhash nagar, Tirumalgiri Secunderabad,
A.Sanjay Reddy S/o.Bhagwan Reddy, age 46 yrs occ Pvt Employee, R/o.1-29-136 Subhash nagar, Tirumalgiri Secunderabad
(both are presently residing in plot no 497, Hari Hara puram Vanasthalipuram Hyderabad 70) ....Plaintiffs
AND
S.Vijay Kumar S/o.S.Ramesh Kumar age 46 Yrs Occ: Business, R/o.29-137, Subhash Nagar, Thirumalagiri, Hyderabad, Presently residing at Plot No.113, TV Colony, Vanasthalipuram, Hyderabad-72.
The Thasildhar Hayatnagar Mandal R.R.Dist.
All Concerned. .....Defendants

CLAIM :: SUIT FOR DECLARATION FOR STATUS OF THE PLAINTIFFS AND RELIEF OF PERPETUAL INJUNCTION

It is to bring to your notice that my client A.Krishna Reddy and another had filed Os No.912/2023 on the file of the Prl. Junior civil judge's Court RR dist. Hayat nagar for declaration of Status and the Honble Court was pleased to order publication in Navatelangana Local Paper and the case is being posted to **29-12-2023.**
U.V.SURESH KUMAR
ADVOCATE

IN THE COURT OF THE HON'BLE XI ADDL.DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT: L.B. NAGAR.
O.S.NO. 1739 OF 2022

BETWEEN:
T. VENKATESWAR REDDY ... Plaintiff
AND
SEELAM JAGADEESHWAR REDDY .... Defendant

To
Seelam Jagdeeswar Reddy, S/o. S. Janardhan Reddy, Plot No. A221, Near Sub Station, Champapet Green Park Colony, Saroornagar, Ranga Reddy District- 500079.
Please take notice that, my client Sri. T. Venkateswar Reddy, S/o. Late Narsimha Reddy has filed a suit for specific performance of contract of Agreement of Sale relaying upon the receipt issue for receiving of sale part sale consideration by you in respect of the agriculture land and the same is bounded by NORTH: land Sy. No.752, SOUTH: Land in Survey No. 6060 part, EAST: Land in survey No. 606 part, WEST: Lingampally Shivar Road, before the Hon'ble Court XI Addl. District Judge, Ranga Reddy, At L.B.Nagar. My client also has filed certain IAs vide I.A. No. 1621 of 2022 seeking to not to alienate the said property in fevour any third parties pending disposal of the above said main suit. After hearing over the above said main suit and IA, the Hon'ble Court was pleased to direct the Plaintiff i.e., my client to issue summons / notice in the above said matter by way of substitute service the said matter is posted for your appearance on 21-12-2023 at 10:30 AM before the above said court. Therefore, please take notice that, you should appear before the above said court on the said date either in person or through your Advocate on the said date i.e., 21-12- 2023 at 10;30 AM before the Hon'ble XI Addl. District Judge, Ranga Reddy District AT. L.B.Nagar, otherwise matter will be exparte.
|| By court order ||
Sd/- M/s. D. KULASHEKHAR & ASSOCIATES. Advocates
Office at SRT-733, Sanathnagar, Hyderabad-500018
Cell: 9292107342

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII ADDL. M.M PRASHANTHNAGAR, KUKATPALLY
O.S.NO. 148 of 2023

Between:
Anumola Bhaskara Rao,
S/o. Anumola Venkateswara Rao, Aged about: 35, Occupation. Employee, Plot No.35 & 36, Flat No.101,Sri Sai Manikanta Residency,Hydernagar Village, Kukatpally Mandal, Medchal-Malkajgiri District, Telangana State - 500085. ... Plaintiff
AND
1) K. Kondaiah, S/o.Ranganayakulu,Aged about: 44 years, Occupation: Business,Flat No.502, Sri Sai Manikanta Residency, Survey No.114, Srinivasa Colony, Hydernagar Village, Kukatpally Mandal,Medchal-Malkajgiri District, Telangana State - 500085.
2) C. Malleswari, W/o.Not known, Aged about: 60 years, Occupation:Household,Flat No.503, Sri Sai Manikanta Residency,Survey No.114, Srinivasa Colony, Hydernagar Village,Kukatpally Mandal, Medchal-Malkajgiri District, Telangana State - 500085. ...... Defendants
Please take notice that the plaintiff herein has filed the above suit for Mandatory Perpetual Injunction against the Defendants in O.S.No.148/2023 on the file of the above Hon'ble Court and the above Hon'ble Court has ordered to serve the notice to the Defendant No.2, through the substituted service in the NAVA TELANGANA DAILY NEWS PAPER EDITION, Kukatpally, Balanagar, Mandal, Medchal-Malkajagiri District that the Defendant No.2 has to appear on 22-12-2023 at10.30AM before the above Hon'ble Court, failing which the matter will be decided expartee according to the law.
///By order of the Hon'ble Court///
Sd/-
V.S.CHARY,
Advocate,
OFF: Adj. to old IX M.M. Court
Allwyn Colony X Roads, Miyapur, Hyderabad-49
Cell No:8341158619

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.No. 106 of 2023

Between.
Smt.Balamreddy Ajantha & others .....PLAINTIFES
AND
Smt.V.Soni & others .....DEFENDANTS

NOTICE

To,
D-2.Smt. A.Laxmi, W/o.A.Srinivas. Aged about29 years. Occ: House hold, R/o.1-10/1/E. Madinaguda, Miyapur
Please take notice that my clients filed above said suit for Declaration and Perpetual Injunction. The Hon'ble Court has posted the above said matter on **22-12-2023** for your appearance. Please appear at **10.30 am** before the above mentioned Hon'ble Court on **22-12-2023** either personally or through a Counsel. failing to do so, the matter shall be heard and determined on merits in your absence.
//BY ORDER OF THE COURT//
MD.NAYMATHULLAH
ADVOCATE,
3-4-526/2, OPP: Bank of Baroda, Barkatpura, Hyderabad- 500027
Ph:9848844548.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM II AMSJ CUM PRL. FAMILY COURT MEDCHAL MALKAJGIRI DIST. AT: KUKATPALLY
E.P.NO. 313 of 2022.

Between:
Ashwin Phafat S/o.Prakash Chand Phafat, A/a.43 years, Occ: Pvt. Employee, R/o.2-2-1167/A/62,Tilak Nager, Hyderabad ...DHR
AND
Satyanarayana Soni & others ...JDRs

To,
1.Satyanarayana Soni S/o.Late Suraj khan Soni, A/a.93 years, Occ:Nil,
2.Purshothamdas Soni S/o.Late Suraj Karan Soni, A/a.88 years, Occ: Nil, Both Are R/o.4-7-290, Esamia Bazar, Hyd.
3.hanumaiah S/o.Narayana,A/a.86 years, Occ: Nil, R/o.K-2-21,Kamalamma Colony, Shamshigua, Kukatpally, R.R.Dist. ...JDRS
The above named petitioner/DHR filed the above EP for relief of delivery of possession, since the JDRs are avoiding with the report of death of JDR No.1 & 2 and not Knowing the whereabouts of JDR. No.3 as such the Honble court ordered for Publication of Notice and the matter is posted to **23/01/2024 at 10:30 am** as such the JDRs may appear either in person or through pleader, otherwise the matter will be decide according to law.
MIRZA SULEMAN BAIG
ADVOCATE
Office: Shop No11. Sagar Plaza Complex, Abids to Koti Main Road, Abids, Hyderabad-500001
Call: 94407390

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT AT SANGAREDDY
O.S. NO. 453 OF 2021

Between:
Medi Shanta & another. ... Plaintiffs
AND
JulakantiNarsimhulu & others ... Defendants

To,
1. G Ashok Reddy S/o G.Malla Reddy, Aged 50 years, Occ : business
2. P. Ranga Reddy S/o Sathi Reddy, Aged 39 years, Occ : business 1 & 2 Both are R/o Flat No. 204, Shilpa Manor, Shilpa Park, Kondapur, Serilingampally Mandal R.R.District, Hyderabad

NOTICE

Please take notice that the Plaintiffs have filed the above suit. i.e., O.S. No. 453 of 2021 along with I.A No. 140/2021 against you on the file of the Hon'ble III Additional Junior Civil Judge at Sangareddy, and the Hon'ble Court was pleased to order for substituted service on you through this news paper for your appearance on 19.01.2024 at 10.30 AM, and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.
//By order of the Court//
P. ANIL KUMAR
Advocate
5-24, Sunil Complex
Chandanagar
Hyderabad -50

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO. 413 OF 2023
IN
O.S.NO. 1396 of 2021

Between:
Yaluri Shiva Kumar Goud S/o. Late Yaluri Yadaiah goud, A/a. 26 years, Occ: Employee,R/o.13-6-267/115/C, Jafferguda, Karwan, Hyderabad, Telangana state. .....Plaintiff
AND
Yaluri Vijaya Lakshmi & others .....Defendants

To,
1.T.S.Dwarakeshwar S/o.T.S. Chandrakanth,A/a.18 years, Occ: Student,
2.T.S.Jyoteshwar S/o.T.S.Chandrakanth, A/a. 16 years, Occ: student,
3.T.S.Harsihwar S/o.T.S.Chandrakanth, A/a.13 years, Occ: Student,
4.T.S.Chanikyeshwar S/o. T.S.Chandrakanth. A/a.11 years, Occ: Student,
All are rep. by their Natural grand Father as Guardian Sri Thotla Sreeramulu, R/o.18-1-98, Uppuguda, Near Mahakali Temple,Hyderabad, T.S. ...Proposed Defendants
The above named plaintiff filed the above suit for Declaration and Recovery of possession and the above named proposed defendants are avoiding the service of notices in IA.No.413/2023 as such the Hon'ble court ordered for paper publication and the date is posted to **19/12/2023 at 10.30** am as such the Proposed defendants may appear either in person or through pleader, otherwise the matter will be decide according to law.
MIRZA SULEMAN BAIG
ADVOCATE
Office: Shop No11. Sagar Plaza Complex, Abids to Koti Main Road, Abids, Hyderabad-500001
Call: 94407390

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO. 414 OF 2023
IN
O.S.NO. 1396 of 2021.

Between:
Yaluri Shiva Kumar Goud S/o. Late Yaluri Yadaiah goud, A/a.26 years, Occ: Employee, R/o.13-6-267/115/C, Jafferguda, Karwan, Hyderabad, Telangana state. ....Plaintiff
AND
Yaluri Vijaya Lakshmi & others .....Defendants

To.
1.T.S.Dwarakeshwar S/o. T.S.Chandrakanth, A/a.18 years, Occ: Student,
2.T.S.Jyoteshwar S/o.T.S.Chandrakanth, A/a.16 years, Occ: student,
3.T.S.Harsihwar S/o.T.S.Chandrakanth, A/a.13 years, Occ: Student,
4.T.S.Chanikyeshwar S/o. T.S.Chandrakanth. A/a.11 years, Occ: Student,
All are rep. by their Natural grand Father as Guardian Sri Thotla Sreeramulu, R/o.18-1-98, Uppuguda, Near Mahakali Temple,Hyderabad, T.S. ...Proposed Defendants
The above named plaintiff filed the above suit for Declaration and Recovery of possession and the above named proposed defendants are avoiding the service of notices in I.A.No.414/2023 as such the Hon'ble court ordered for paper publication and the date is posted to **19/12/2023 at 10.30 am** as such the Proposed defendants may appear either in person or through pleader, otherwise the matter will be decide according to law.
MIRZA SULEMAN BAIG
ADVOCATE
Office: Shop No11. Sagar Plaza Complex, Abids to Koti Main Road, Abids, Hyderabad-500001
Call: 94407390

శిఖరాగ్రానికి చేరిన రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీనివెనుక కఠోర శ్రమ దీక్ష పట్టుదలతో పనిచేసిన వ్యక్తులలో అగ్రభాగాన నిలిచే వ్యక్తి టీపీసీసీ అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి. 83కు పైగా సభలు,లెక్కకుమించి అంతర్గత సమావేశాల్లో పాల్గొని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించాడనడంలో సందేహం లేదు. నమ్మిన, తెలిసిన దాని గురించి ఎవరు చెప్పినా వినకపోవడం, తూటాల్లాంటి మాటలతో ఎదుటివారిపై విరుచుకోవడం, ఏ విషయంపైన అయినా స్పష్టమైన అవగాహనతో మాట్లాడడం రేవంత్ శైలి.

2006లో మిడ్జిల్ మండల జెడ్పీటీసిగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం ఎన్నో మలుపులు తీసుకుంది సొంత గ్రామం కాదు, సొంత మండలం కాదు. అప్పటి సీఎం,బలమైన రాజకీయ నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఆయన హవా కొనసాగుతున్న సమయంలో 2006లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మిడ్జిల్ మండల జెడ్పీటీసీ పోటీ చేసి గెలుపొందడంతో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం త్వరితగతిన ఊపందుకుంది. 2007లో స్వతంత్ర అభ్యర్థిగా మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొందడం ఆయన రాజకీయ జీవితంలో మొదటి టర్నింగ్ పాయింట్‌గా చెప్పవచ్చు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని వదిలి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీలో చేరిన రేవంత్ రెడ్డి సొంత నియోజవర్గం కాకుండా ఎక్కడో కర్ణాటక బార్డర్‌లో ఉన్న కొడంగల్ నియోజకవర్గం ఎంచుకోవడంకూడా సాహసమని చెప్పాలి. ఎందుకంటే 1983 నుంచి టీడీపీని పెట్టినప్పటి నుండి కూడా పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో అది ఒకటి. అప్పటి ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి ఎంతో బలమైన నాయకుడు అప్పటికే ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి. అయినా భయపడకుండా టీడీపీ సీటును కేటాయిస్తే 2009లో ధైర్యంగా పోటీ చేసి గెలవడంతో పాటు 2014లో రెండోసారి అదే గుర్నాథ రెడ్డి పై ఘన విజయం సాధించారు.తెలుగుదేశం శాసనసభ పక్ష ఉప నాయకుడిగా, టీడీపీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశాడు 2014 ఎన్నికల తర్వాత తెలంగాణలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులతో టీడీపీ క్రమంగా బలహీనపడటం పార్టీ తరఫున గెలుపొందిన 15 మంది ఎమ్మెల్యేలలో 12 మంది టీఆర్ఎస్ లో చేరడం, తనపై ఓటుకు నోటు కేసులో జైలు పాలు చేసినా వెనుకడుగు వేయలేదు. మరింత కసిగా మొండి ధైర్యంతో ఒంటరి పోరాటం చేశారు. టీడీపీని వీడి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్న రేవంత్ తెలుగుదేశం పార్టీలోని తన సహచరులందరితో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. టీడీపీలో క్రియాశీలకంగా ఉన్నటువంటి నాయకులు అందర్నీ కూడా తనతో పాటు కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువెళ్లడంలో కృతకృత్యులయ్యారు. 2018 ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ఓటమి చవి చూసినప్పటికీ వెనుకడుగు వేయలేదు. గతంలో తాను టీడీపీలో ఉన్నప్పుడు 2014లో పోటీ చేయాలనుకున్న మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. విజయం సాధించినప్పటి నుండి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీపై పోరాటం మరింతగా పెంచారు.జన్వాడలో కేటీఆర్ ఫామ్ హౌస్ వద్ద డ్రోన్ ఎగరేసిన కేసులో జైలు పాలైనా కూడా పోరాటం ఆపకుండా తీవ్రతరం చేశాడు. 2021లో టీపీసీసీ అధ్యక్షుడు కాగానే తన యొక్క చాణక్యనీతిని ప్రదర్శించాలనుకున్నప్పటికి వరుసగా జరిగిన పార్టీ వైఫల్యాలు కాంగ్రెస్ పార్టీని అయోమయానికి గురిచేశాయి. 2020 ఆఖరిలో జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితం కావడం, 2021లో జరిగిన దుబ్బాక హుజురాబాద్ నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలు కావడం ఒక దశలో ఆయన నాయకత్వంపై కూడా నీలి నీడలకు కమ్ముకున్నాయి. కానీ పడ్డ చోటే గెలవాలంటే రిపేర్లు మొదలు పెట్టిన రేవంత్ క్రమంగా పార్టీని గత ఆరు నెలలుగా పరుగులు పెట్టించారు. 2020 నుంచి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామే అంటూ ఒకవైపు వడివడిగా ఎదిగిన బీజేపీని తట్టుకుంటూనే బీఆర్ఎస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అంటూ ఎదిగే క్రమంలో జరిగిన పోరాటం అంతా ఇంతా కాదు. ఆయన దూకుడు అన్ని రకాలుగా ప్లస్ అయి తదనంతర కాలంలో కాంగ్రెస్ పార్టీకి హైప్ తీసుకొచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు.

కేసీఆర్ రెండోసారి సీఎం అయ్యాక ఆయన క్రమంగా ప్రజలను దూరం అవుతున్నట్టు కనిపించింది. కేవలం సంక్షేమ పథ కాలు ఓట్లు రాల్చుతాయనేటువంటి సిద్ధాంతాన్ని నమ్ముకున్నట్టుగా కనిపించింది. అప్పుడే తన యుద్ధం మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి తన మైండ్ లోని ఆలోచనలకు పదును పెట్టారు అన్ని వర్గాల ప్రజలను, పౌర సంఘాలను, ప్రజాసంఘాలను కూడగట్టుకొని బీఆర్ఎస్ పై యుద్ధం ప్రకటించారు. దాదాపుగా కాంగ్రెస్ పార్టీ 30 నియోజవర్గాల్లో బలహీనంగా ఉన్న చోట్ల ఇతర పార్టీలో ఉన్నటు వంటి నాయకులను తీసుకువచ్చి వారికి పార్టీ టికెట్లు కేటాయిం చేలా చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులందరూ కూడా కేవలం తమ నియోజకవర్గాలు,జిల్లాలోని ఒకటి రెండు నియోజకవర్గాల్లో జరిగే సమావేశాలకు మాత్రమే పరిమితమై నటువంటి నేపథ్యంలో ఒంటి చేత్తో రాష్ట్ర మొత్తం 80 కి పైగా సభలు సమావేశాలు కార్నర్ మీటింగులలో పాల్గొని కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు చేర్చారనటంలో ఎలాంటి సందేహం లేదు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్సీ ఎస్టీ డిక్ల రేషన్, బీసీ డిక్లరేషన్,మైనార్టీ డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, స్టూడెంట్ డిక్లరేషన్ పేరుతో సభలు నిర్వహించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడంలో విజయం సాధించారు.





ముక్కుసూటితత్వం కుండబద్దలు కొట్టేలా మాటలు రేవంత్ శైలి

ఏ విషయమైనా స్పష్టంగా మాట్లాడడం, ముక్కుసూటితత్వంతో దూకుడుగా వ్యవహరించడం రేవంత్ శైలి అది ప్రజల్లో ఆయనకు మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. అప్రతిహంగా సాగుతున్న బీఆర్ఎస్ ప్రభంజనంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి అవే దోహదపడ్డాయి. కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం పార్టీని వీడిన వారు పార్టీలోకి వస్తామంటే ఎన్ని మెట్లు అయినా దిగడానికి తాను సిద్ధమే అంటూ ఆయన స్పందించిన తీరు ఇతర పార్టీల్లోకి వెళ్లిన నాయకులు కూడా తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ఉపయోగపడింది. వారితో మాట్లాడి తిరిగి పార్టీలోకి తీసుకురావడానికి అయన ఎలాంటి మొహమాటం పడలేదు, అంతేకాకుండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు కోరుకున్న నియోజకవర్గాలు కేటాయింపజేశారు. వారి గెలుపు మార్గాన్నికూడా సులభం చేశారని చెప్పవచ్చు.. స్థూలంగా చెప్పాలంటే 17 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీ స్థానం నుండి ముఖ్యమంత్రి స్థాయి దాకా ఎదగడం గొప్ప విషయమే. ప్రజలను నాడిని పసిగట్టడం దానికి తగ్గట్టుగా తన వ్యూహాలను రూపొందించడం వాటిని సరిగా అమలు చేయడం ఏదైనా తెగించి కొట్లాడాలనే ధోరణి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది సీనియర్స్ నాయకులు ఉన్నపటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఆయనని శిఖరాగ్రానికి చేర్చిందనడంలో సందేహం లేదు. రేవంత్ రెడ్డి రేటెంత రెడ్డి, ఓటుకు నోటు దొంగ, పార్టీలు మార్చేవాడు, దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్సు అంటూ వ్యతిరేక పార్టీలు ఆయనను వ్యతిరేకించే వాళ్ళు ఎంత తీవ్రంగా తనని విమర్శించిన వారందరికీ తన పనితీరుతో తాను అనుకున్న లక్ష్యం వైపు రేవంత్ రెడ్డి దూసుకెళ్లి శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యమంత్రిగా ఎదగటానికి ఎంత కసిగా కష్టపడ్డాడో, తన యొక్క శక్తిసామర్థ్యాలను పూర్తిస్థాయిలో చూపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఆశిద్దాం. ఆల్ ది బెస్ట్ రేవంత్.

ఎల్బీ స్టేడియం పరిసరాల్లో భారీ బందోబస్తు



- రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు
- స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- శానిటేషన్ ఏర్పాట్లను పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నూతన సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో గురువారం ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్టేడియంతోపాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బుధవారం డీజీపీ రవిగుప్తాతోపాటు హైదరాబాద్ కమిషనర్ సందీప్‌శాండిల్య, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్‌చౌహాన్, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్ర నాయకులతోపాటు తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, వీవీఐపీలే కాకుండా ఇతర జిల్లాలు, దేశవిదేశాల నుంచి ప్రముఖులు తరలిరానుండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. సివిల్, టాస్క్‌ఫోర్సు, ఎస్బీతోపాటు ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టారు. ఎల్బీస్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన ట్రాఫిక్ పోలీసులు, ప్రమాణ స్వీకారోత్సవానికి వాహనాలపై వచ్చేవారి కోసం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. పోలీసులు సూచించిన విధంగా వాహనాలను నిలుపాలని పోలీస్ ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పాసులు కలిగిన వారు సిబ్బంది సూచించిన విధంగా వెళ్లాలన్నారు. పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

శానిటేషన్ ఏర్పాట్లను పూర్తి చేసిన జీహెచ్ఎంసీ

ఎల్బీస్టేడియంలో నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సభ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు శాని టేషన్ ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ఎత్తున అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలి రానుండడంతో ఎలాంటి అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లపై ప్రత్యే దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఈ.వీ.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రె, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, యాదగిరిరావు, ఉపేందర్ రెడ్డి, ఎంటమాలజి చీఫ్ డా.రాంబాబు, చీఫ్ వెటర్నరీ డా. అబ్దుల్ వకీల్, సీ.ఎం అడ్ హెచ్.ఓ డా. పద్మజలతో కలిసి జీహెచ్ఎంజీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఎల్బీస్టేడియంలో పరిశీలించారు. ఏర్పాట్లపై ఉన్నతాధికారులకు వివరించారు.



గ్రేటర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎట్టకేలకు దాదాపు పదేండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసే అవకాశం లభించింది. తాజాగా జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ విజయదుందుభి మోగించిన విషయం తెలిసిందే. గురువారం కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయనున్నారు. గురువారం మధ్యాహ్నం 1.04గంటలకు ఎల్బీస్టేడియంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఇతర ఏఐసీసీ నేతలు, రాష్ట్ర సీనియర్ నేతలు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలతో పాటు తెలంగాణ ప్రజల సమక్షంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే పదేండ్ల సుదీర్ఘ కాలం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం పాలన ఎలా ఉంటుందనే అంశంపై చర్చ జరుగుతుంది. ముఖ్యంగా ఐటీ రంగంలో శరవేగంగా దూసుకెళ్తోన్న గ్రేటర్ హైదరాబాద్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి ఫోకస్ పెడుతుందనే అంశమే ఇప్పుడు ప్రధాన చర్చకు వస్తోంది. ముఖ్యంగా గ్రేటర్ ప్రజలు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తీసుకుపోయే అంశాలపై ఆసక్తి చూపుతున్నారు.

తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం గుండెకాయలాంటిది. పలు ఐటీ సంస్థలను ఆకర్షించడంలో కొంత అసం పూర్తిగా ఉన్నప్పటికీ.. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు తీసుకున్న చోరవతో నగరవాసులు సంతృప్తిగా ఉన్నారు. అంతేగాక హైదరాబాద్ నుంచి దేశంలోని ఏ ఇతర మహానగరానికి గరిష్టంగా రెండు గంటల్లో వెళ్లడానికి ఎయిర్ కనెక్టివిటీ ఉంది. అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతిగాంచిన పలు ఐటీ సంస్థలు ఇక్కడ కోలువుదీరాయి. ఐటీరంగానికి కావాల్సిన నిపుణులు అందుబాటులో ఉండటంతో పాటు నగరం ఒక మీనిఇండియా విరాజిల్లుతూ.. అన్ని ప్రాంతాల వారితో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తోంది. వాతావరణపరంగా, శాంతిభద్రతలపరంగా నగరం ఎంతో అనువైనదిగా ఉంది. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోల్చితే కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా నగరంలోనే తక్కువ. మధ్యతరగతి ఉద్యోగులకు ఇది చాలా సానుకూల అంశం. ఇన్నిరకాలుగా అనుకూల పరిస్థితులు ఉండటంతో గడిచిన 15ఏండ్లలో హైదరాబాద్ నగరం ఎంతో గణనీయంగా అభివృద్ధి చెందింది. దీనివల్లనే తెలంగాణ రాష్ట్రానికి భారీ స్థాయిలో ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపేనా రెవెన్యూ సమకూర్చే స్థాయికి హైదరాబాద్ ఎదిగింది. ఇక్కడ ఏర్పాటైన కార్పొరేట్ కంపెనీలు, అందులో పనిచేసే ఉద్యోగులు చెల్లించే ఆదాయపన్నుల్లో రాష్ట్రం వాటాగా భారీమొత్తంలో ఏటేటా లభిస్తోంది. వీటితో పాటు ఇక్కడ నివసించే ఉద్యోగులు కొనుగోళ్ల ద్వారా జీఎస్టీ, వృత్తి పన్నుల రూపేనా రాష్ట్రానికి భారీ ఆదాయం లభిస్తోంది. ఇక భారీ స్థాయిలో ఉద్యోగులు స్థిరనివాసం ఏర్పాటు చేసుకోనుండటంతో దానికి తగ్గట్టుగా.. నగరంలో 15 ఏండ్లలో రియల్‌ఎస్టేట్ భారీగా వృద్ధి చెందింది. తద్వారా వివిధ పన్నుల రూపేనా భారీ ఆదాయం లభిస్తోంది. అంతేగాక ఇతర మెట్రో నగరాలతో పోల్చితే ఇక్కడ రియల్ ఎస్టేట్ ధరలు నామమా త్రంగానే ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం లభించే రెవెన్యూలో దాదాపు 40శాతం గ్రేటర్ నుంచే లభించడం విశేషం. గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఐటీ రంగం నుంచే 2.40లక్షల కోట్ల విలు వైన ఐటీ ఎగుమతులు జరగడంతో పాటు 9లక్షలకుపైగా ఉద్యోగులు ఈ రంగంలో ప్రత్యక్షంగా పనిచేస్తున్నారని తెలుస్తోంది. దీన్నిబట్టి హైదరాబాద్‌కి ఐటీ రంగానికి తెలంగాణ అభివృద్ధిలో ఉన్న ప్రాధాన్యత ఇట్టే అర్థమవుతోంది. ఐటీ రంగం తర్వాత... నగరంలో ఫార్మా కంపెనీలు భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు రెవెన్యూ అర్జిస్తున్నాయి. ఏది ఏమైనా గత ప్రభుత్వం హైదరాబాద్ నగరంపై మంచి దృష్టి పెట్టడంతో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో నగరవాసులు అధికారపక్షానికి అండగా నిలిచారు. గ్రేటర్‌వ్యాప్తంగా 24 అసెంబ్లీ సెగ్మెంట్‌లలో దాదాపు 16 స్థానాల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించారు. తెలంగాణలో నేడు కొత్తగా ఏర్పటయ్యే ప్రభుత్వం సైతం ఈ రకమైన దృష్టి పెట్టాల్సి ఉంటుంది. అప్పుడు నగరవాసులు ప్రస్తుత ప్రభుత్వానికి అండగా నిలుస్తారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే భారీ అభివృద్ధి పనులు జరగాయి. మరికొన్ని ప్రధాన ప్రాజెక్టులు పెండింగ్‌లో లేదా ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఇందులో కీలకమైన మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటుతో పాటు ప్రతిపాదిత రింగ్ రైల్ ప్రాజెక్టు ఉన్నాయి. అంతేగాక నగరంలో పలుచోట్ల రోడ్డు కనెక్టివిటిని మెరుగుపర్చడంతో పాటు డ్రైయినజీ, వరదల నీటి వ్యవస్థలనూ మెరుగుపర్చాల్సి ఉంది. గత ప్రభుత్వాల మాదిరిగానే ఫోకస్ పెట్టి కొత్త ప్రభుత్వం వీటిని పూర్తిచేయాలని నగర జనం కోరుకుంటున్నారు. నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకువెళ్తే.. ఇక్కడికి మరికొన్ని అంతర్జాతీయ, జాతీయస్థాయి సంస్థలు వస్తాయి. ఫలితంగా ఉపాధి అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ కూడా మరింత పెరిగే అవకాశం ఉంటుంది. ఐటీ రంగంతో పాటు ఫార్మా రంగం కూడా హైదరాబాద్‌లో పెద్దఎత్తున్న ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఈ రంగం అభివృద్ధికి ఇంకా అవకాశాలున్న నేపథ్యంలో ఫార్మా మీద నూతన ప్రభుత్వం నజర్ పెట్టాల్సిన అవసరముంటుంది. కొత్త ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టిపెడితే.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వపరంగా ఖాళీగావున్న ఉద్యోగ నియమాకాలను కొత్త ప్రభుత్వం త్వరగా భర్తీ చేసినప్పటికీ.. రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉన్న నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు లభించాలంటే అది ప్రయివేటు వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ద్వారా మాత్రమే సాధ్యం కానుంది. ఏరకంగా చూసిన తెలంగాణకు హైదరాబాద్ గుండెకాయ లాంటిది. దీనిని పరిరక్షించుకోవడం.. మరింతగా అభివృద్ధి చేసుకోవడం నూతన ప్రభుత్వానికి మరి ముఖ్యం.

చేప చేపకో రుచి...

వండటానికి కొంచెం సమయం పట్టినా... తినేందుకు మహా రుచిగా ఉండేది చేపల కూర. చేపలను పులుసుగానో, ఫ్రైగానో లేదంటే బిర్యానినో చేసుకుంటే ఆ రుచే వేరు.. రోజు కంటే కొంచెం ఎక్కువే లాగించేస్తారు. అయితే చేపలలో అనేక రకాలుంటాయి కదా.. అందులో ఏ చేప ఏ విధంగా, ఎలా చేసుకుంటే బాగుంటుందో తెలుసుకుందాం..!



బటర్ గార్లిక్ ఫ్రైడ్ ఫిష్

కావాల్సిన పదార్థాలు :
చందువా చేప ముక్కలు - పావు కేజీ, మైదా - చెంచా, కార్న్‌ఫ్లోర్ - చెంచా, వెన్న - రెండు చెంచాలు, బేకింగ్ పౌడర్ - చెంచా, వెల్లుల్లి, కొత్తిమీర తురుము - రెండు చెంచాల చొప్పున, ఉప్పు - తగినంత

తయారుచేసే విధానం : వెల్లుల్లి తురుము, ఉప్పు, మైదా, కార్న్ ఫ్లోర్, బేకింగ్ పౌడర్ అన్నింటినీ ఓ గిన్నెలో వేసి కలపాలి. కొద్దిగా నీళ్ల పోసి మిశ్రమాన్ని కాస్త జారుగా కలపాలి. ఇప్పుడు దీన్ని చేపముక్కలకు పట్టించి కాసేపు నాననివ్వాలి. నాన్‌స్టిక్ పాన్‌ను స్టవ్‌మీద పెట్టి వెన్న వేసి కరిగాక చేప ముక్కలు కొద్దికొద్దిగా వేసి బంగారు వర్ణంలోకి మారేవరకూ వేయించి తీయాలి.



సొర పొట్టు

కావాల్సిన పదార్థాలు : సొరచేప ముక్కలు - పావు కేజీ, ఉల్లిపాయలు - రెండు, పచ్చిమిర్చి - మూడు, కొత్తిమీర - కట్ట, అల్లం వెల్లుల్లి - చెంచా, గరం మసాలా - పావు కేజీ, పసుపు - పావు చెంచా, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - రెండు చెంచాలు, కారం - చెంచా, కరివేపాకు - రెండు రెబ్బలు

తయారుచేసే విధానం : చేపముక్కల్ని శుభ్రంగా కడగాలి. ఓ గిన్నెలో నీళ్ల పోసి, ఉప్పు, పసుపు వేసి చేపముక్కలు కూడా వేసి పది నిమిషాలు ఉడికించాలి. ముక్కల్ని పక్కకు తీసి చిదిమి పొరటులా చేయాలి. నూనెలో ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి మూడు నిమిషాలు వేయించాలి. అల్లంవెల్లుల్లి వేసి వేగాక, పసుపు, కారం, గరంమసాలా, ఉప్పు వేసి కలపాలి. కొత్తిమీర తురుము వేసి రెండు నిమిషాలు వేయించాక, మెదిపిన సొరచేప పొట్టు వేసి సిమ్‌లో ఐదు నిమిషాలు వేయించి దించాలి.

పులస చేప పులుసు

కావాల్సిన పదార్థాలు : పులస చేప - కిలో, నూనె - 100 గ్రా., ఉల్లిపాయలు - పావుకిలో, రాక్ సాల్ట్ (సైంధవ లవణం) - తగినంత, పసుపు - చెంచా, చింతపండు గుజు - అర కప్పు, బెండకాయలు - ఆరు, కొత్తిమీర - కట్ట, వెల్లుల్లి - మూడు రెబ్బలు, కరివేపాకు - రెండు రెబ్బలు, జీలకర్ర - రెండుచెంచాలు, ఆవ కాయలో తేలే నూనె - రెండు చెంచాలు, చేప కారం - రెండు చెంచాలు (కారం, దనియాలు, జీలకర్ర, ఆవాలు అన్నీ సమంగా తీసుకుని విడి విడిగా వేయించి పొడి చేయాలి), కొబ్బరి బోండాలు : రెండు (లేదంటే నీళ్ల వాడవచ్చు).



తయారుచేసే విధానం : చింతపండుని గుజ్జులా చేసి కొబ్బరినీళ్లలో నాన బెట్టాలి. కాస్త నూనెలో ఉల్లి ముక్కలు, పచ్చి మిర్చి, కరివేపాకు వేసి వేయించి వీటికి జీలకర్ర, వెల్లుల్లి జోడించి ముద్దలా చేయాలి. కడాయిలో మిగిలిన నూనె వేసి ఉల్లిముద్దని వేయించాలి. శుభ్రంగా కడిగిన చేప ముక్కలు వేసి, కారం చల్లి ఓ నిమిషం ఉడికించాలి. చింతపండు గుజ్జు, కొబ్బరినీళ్ల మిశ్రమం పోసి బెండకాయ ముక్కలు వేసి ఉడికించాలి. చివరగా ఆవకాయలో పైన తేలే నూనె, వెన్న, కొత్తిమీర తురుము వేసి దించి వేడివేడిగా వడ్డించాలి.

చేప బిర్యానీ

కావాల్సిన పదార్థాలు : చేప ముక్కలు (పండుగప్ప) - అర కేజీ, షాజీరా - చెంచా, బాస్మతి బియ్యం - నాలుగు కప్పులు, ఉల్లి పాయలు - పావుకేజీ, పచ్చిమిర్చి - పన్నెండు, పుదీనా - కట్ట, కొత్తిమీర - కట్ట, కారం - చెంచా, పసుపు - పావు చెంచా, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - వేయించడానికి సరి పడా, మిరియాలపొడి - చెంచా, నెయ్యి - 50గ్రాములు, గరం మసాలా - అర చెంచా, పెరుగు - కప్పు, నిమ్మరసం - మూడు చెంచాలు, కుంకుమపువ్వు - కొద్దిగా (నాలుగు చెంచాల గోరువెచ్చని పాలల్లో నానబెట్టాలి), అల్లంవెల్లుల్లి పేస్టు - 2 చెంచాలు

తయారుచేసే విధానం : ప్రెషర్ పాన్ లేదా మందపాటి గిన్నెలో నెయ్యి వేసి అల్లం వెల్లుల్లి పేస్టు, నాలుగైదు చీల్చిన పచ్చిమిర్చి, కొద్దిగా పుదీనా ఆకులు, ఉప్పు, గరం మసాలా వేసి ఓ నిమిషం వేయించాక బాస్మతి బియ్యం వేసి తగినన్ని నీళ్ల పోసి సగం ఉడికించాలి. కడిగిన చేపముక్కలకు కొద్దిగా నిమ్మరసం, కారం, పసుపు, పెరుగు, ఉప్పు పట్టించాలి. కడాయిలో చెంచా నూనె వేసి మిగిలిన వాటిలో సగం పచ్చిమిర్చి, సగం పుదీనా ఆకులు, కొత్తిమీర తురుము వేసి రెండు నిమిషాలు వేయించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. తర్వాత ముద్దలా చేసి, మిరియాల పొడితో సహా చేపముక్కలకు పట్టించాలి. కడాయిలో కొద్దిగా నూనె వేసి గుండ్రంగా కోసిన ఉల్లిముక్కలు వేసి వేయించి తీసి పక్కన ఉంచాలి. అలాగే పొడవుగా చీల్చిన మిగిలిన పచ్చిమిర్చి, పుదీనా, కొత్తిమీర తురుము కూడా వేసి వేయించి తీసి పక్కన ఉంచాలి. తర్వాత మందపాటి గిన్నెలో ఓ చెంచా నూనె వేసి, అన్నీ పట్టించి ఉంచిన చేప ముక్కల మిశ్రమాన్ని పరిచి, దాని మీద ఉల్లిముక్కల మిశ్రమాన్ని చల్లి నిమ్మరసం పిండాలి. వీటి మీద సగం ఉడికించిన అన్నం వేయాలి. ఆపైన ఓ చెంచా వేడి నూనె, చెంచా నెయ్యి చల్లాలి. వాటి మీద కుంకుమపువ్వు కలిపిన పాలు పోసి మూత పెట్టి సిమ్‌లో 25 నిమిషాలు ఉడికించి దించాలి.



జుట్టు సమస్యలకు...


కర్పూరం : తలలో పేలను వదిలించుకునేందుకు కర్పూరం మంచి ఔషధం. మీరు వాడే షాంపూలో కాస్త కర్పూరం కూడా కలిపి షాంపూ చేసుకోవాలి. అలాగే మీరు వాడే కొబ్బరి నూనెలో కూడా కర్పూరం కలిపి తలకు రాసుకోండి. దాంతో పేలు చచ్చిపోతాయి. ఎందుకంటే క్రిములనూ, సూక్ష్మజీవుల్నీ సర్వనాశనం చేయగలిగే శక్తి కర్పూరానికి ఉంది.

వేప : వేపలో సూక్ష్మజీవుల్ని చంపేసే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు బోలెడన్ని ఉన్నాయి. వేప నూనె లేదా వేప పేస్ట్ ఏదైనా సేకరించండి. లేదా వేపాకుల్ని గుజ్జులా చేసి పిండితే రసం వస్తుంది... దాన్ని సేకరించుకుని తలకు బాగా పట్టించండి. ఓ పావు గంట అలా జుట్టును ఆరనిచ్చి షాంపూ చేసుకుంటే సరి... చుండ్రుతో పాటూ పేలూ పోతాయి.

యాపిల్ సైడెర్ వెనిగర్ : జుట్టుకు అత్యద్భుతమైన ఔషధంగా యాపిల్ సైడెర్ వెనిగర్‌ను చెప్పుకోవచ్చు. ఎందుకంటే జుట్టును మెరిసేలా చెయ్యగలిగే శక్తి దానికి ఉంది. ముఖ్యంగా చుండ్రును, దాన్ని పోగేసే సూక్ష్మక్రిములను పోగొడుతుంది. అందువల్ల దీన్ని కొద్దిగా జుట్టుకు అప్లై చేసుకొని ఓ పావు గంట తర్వాత తల స్నానం చేస్తే సరి..

వెల్లుల్లి కలిపిన తైలం : వెల్లుల్లి ఒక రకమైన వాసన వస్తుంది. ఆ వాసన అంటే పేలకు అస్సలు పడదు. అందుకే పూర్వకాలం నుంచీ జుట్టులో పేలకు వెల్లుల్లి రసంతో చెక్ పెడుతున్నారు. జుట్టు త్వరగా పెరిగేందుకు కూడా వెల్లుల్లి బాగా ఉపయోగపడుతోంది. ఇందుకు ఏం చెయ్యాలంటే... కొబ్బరినూనె లేదా జుట్టుకు వాడే నూనె ఏదైనా సరే అందులో ఓ నాలుగైదు చుక్కలు వెల్లుల్లి రసం కలపాలి. ఇందుకోసం రెండు వెల్లుల్లి రెబ్బలను చితక్కొట్టి మిక్సీలో వేసి గుజ్జులా చేసి పిండితే రసం వస్తుంది. అంతే దాన్ని తలకు ఉపయోగించే నూనెలో కలిపి రాసుకోవాలి. ఓ గంట తర్వాత తల స్నానం చేసేస్తే సరి... సమస్య దూరం అవుతుంది.





ఆరోగ్యమే మహాభాగ్యం..మన మొదటి ప్రాధన్యం దానికే. అది బాగంటేనే మనిషి మనగడ. ప్రతి రోజూ గంటపాటు వ్యాయామం చేసినట్టయితే వారు 80 నుంచి 90 సంవత్సరాలు జీవించే అవకాశ ముందని అధ్యయ నాలు తెలియ జేస్తున్నాయి. ముఖ్యంగా స్త్రీలు ఉదయం లేచి వ్యాయమం చేస్తే ఆయుష్షు పెంచుకోవచ్చని పరిశోధకులు తెలిపారు. అలాగే పురుషులు గంటకు మించి రోజు వ్యాయమం చేస్తే వారు ఎక్కువకాలం జీవించడం ఖాయం అని అధ్యయన కారులంటున్నారు.

పరుగు మంచిదే...

కొన్నేండ్లపాటు దాదాపు ఎనిమిది వేల మంది స్త్రీ పురుష లపై జరిపిన పరిశోధనలలో ఈ విషయం వెల్లడైంది. ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయడం ఉత్తమం. దాంతో రోజంతా ఉల్లాసంగా కనిపించడం తో పాటు ఆయిష్షు పెంచుకోవచ్చని అధ్యయనం తేల్చింది. నాన్ రన్నర్స్, రన్నర్స్‌ను పోల్చి చూసినప్పుడు ఉదయం పరిగెత్తే వారు దాదాపు మూడెండ్ల పాటు అదనంగా జీవిస్తారని ఇలా గంట పాటు అన్నీ వ్యాయామాలు చేస్తే కొన్ని ఏండ్ల పాటు అదనంగా జీవించే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు ఉన్నవారు జాయింగ్ చేయడం వల్ల జీవిత కాలాన్ని పెంచుకో వచ్చని వైద్యులు తెలిపారు. మనిషి లైఫ్ స్పాన్ పేరగాలంటే 60 నిమిషాల పాటు వ్యాయామం ఎంతో అవసరం. వారంలో ఐదారుసార్లయినా వ్యాయమం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు ఆమడదూరంలో వుంటా యంటున్నారు నిపుణులు. వివిధ పోషకాహారం కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోంది. వ్యాయా మంలో అలసట రాకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా వుండి, కొవ్వు తక్కువగా వుండే పదార్థాలు ఆహారంగా తీసుకోవాలి.

ఇట్ల చేద్దాం

గాజు, అద్దాలపై పడిన మరకలు పోవాలంటే... టూత్ పేస్టును రాసి పేపర్‌తో కానీ, గుడ్డతో కానీ తుడవాలి.



అంబేద్కర్.. సామాజిక విప్లవవేత్త

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అంబేద్కర్.. సామాజిక విప్లవవేత్త అని, మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడిక్కడ ఏఐఏడబ్ల్యూయూ, డీఎస్ఎంఎం ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సభలో సీతారాం ఏచూరి మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ అనేక అనుభవాలు దేశానికి ఇచ్చారన్నారు. దేశానికి సామాజిక న్యాయం, అణగారిన వర్గాల ప్రయోజనాల కోసమే రాజ్యాంగం తీసుకొచ్చారన్నారు. కానీ ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడికి పూనుకుంటుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనువాదన్ని మనుస్మృతిని తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. దేశంలో పేదరికం పోవాలంటే భూములు జాతీయం చేసి, భూములు పంచాలని బాబాసాహెబ్ కోరుకున్నారని గుర్తు చేశారు. కానీ బీజేపీ నేడు భూములను, దేశంలో సహజ వనరులను కార్పొరేట్ వర్గాలకు ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. దేశంలో మతోన్మాదానికి, కార్పొరేట్ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ప్రొఫెసర్ రమేష్ చంద్ర, ఆలిండియా కిసాన్ సభ నాయకులు హన్నన్ మొల్లా, డీఎస్ఎంఎం నాయకులు నత్తు ప్రసాద్, ఏఐడీఆర్ఎం నేత నిర్మల్ మాట్లాడారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు. బీజేపీ గెలిచిన రాష్ట్రాల్లో కులాలు, మతాల వారీగా విభజన చేస్తున్నదని విమర్శించారు. రాజకీయ స్వలాభం కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందుతుందని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించకుంటే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, సామాజిక న్యాయం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. కొంత మంది అంబేద్కరిస్టులు కూడా బీజేపీ చేస్తున్న కులాల విభజన కుట్రలో భాగమతున్నారని, అది బాధాకరమని అన్నారు. భవిష్యత్‌లో మెరుగైన భారత్ కోసం బీజేపీకి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితో మతోన్మాదం, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

కాంగ్రెస్ కర్తవ్యం ఏమిటి?

(మొదటిపేజీ తరువాయి)

నేతల స్థానంలో యువ నాయకులకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే ప్రయోజనం కలుగుతుంది. తెలంగాణలో ఈ ప్రయోగం విజయవంతమైన విషయం తెలిసిందే. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఉంది. ఇండియా కూటమిలోని ఇతర పార్టీలకు కాంగ్రెస్ సముచిత స్థానాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉంది. తొలి అడుగుగా ఇండియా కూటమి కన్వీనర్ పదవిని శరద్ పవార్‌కో, నితీష్ కుమార్‌కో అప్పగించడం మంచిది. బీజేపీ యేతర కూటమికి సోనియా గాంధీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగాలన్న అభిప్రాయానికి ఇప్పుడు ఎంతమాత్రం ప్రాధాన్యత లేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఉత్తరప్రదేశ్ కీలకమవుతుంది. ఆ రాష్ట్రం ప్రియాంక గాంధీ రాజ్యం కాదనే విషయాన్ని కాంగ్రెస్ అంగీకరించాల్సి ఉంది. ఒకప్పుడు గాంధీ కుటుంబ వారసత్వాన్ని, త్యాగాలను యూపీ గుర్తించింది. కానీ ఇప్పుడు అది పాత పురాణం. ఆ విషయాన్ని ప్రియాంక గుర్తించాల్సిన అవసరం ఉంది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమాజ్‌వాదీ పార్టీతోనో, బీఎస్పీతోనో అవగాహన కుదుర్చుకోవడం మంచిది. రాష్ట్రంలో ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు కుదుర్చుకుంటే కాంగ్రెస్‌కు రెండు స్థానాలు మాత్రమే వస్తాయి. ప్రస్తుతం అక్కడ ఆ పార్టీ బలం అంతే.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఓటుబ్యాంకు చెక్కుచెదరకపోవడం కొంత ఊరట కలిగించే అంశం. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని మట్టి కరిపించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఆ పార్టీకి ఉందని 'ది ట్రిబ్యూన్' పత్రిక మాజీ ఎడిటర్-ఇన్-చీఫ్ హరీష్ ఖారే తెలిపారు.

తుఫాన్‌తో అతలాకుతలం

(మొదటిపేజీ తరువాయి)

వరి పంట నీటమునిగింది. మొక్కజొన్న నేలకొరిగింది. కుసుమంచిలో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పరిశీలించారు. వైరా మండలంలో 6516 మంది రైతులకు చెందిన 9530 ఎకరాల్లోని వరి పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు నివేదిక ఇచ్చారు. ఏన్కూరు మండలంలో 2650 ఎకరాల్లో వరి, కొణిజర్ల మండలంలో 3760 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. సింగరేణి మండలంలో 2390 ఎకరాల వరి నష్టపోయారు. నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామంలో మట్టిగోడలతో ఉన్న ఇంటి గోడ కూలడంతో ఇంట్లో నిద్రిస్తున్న నూకతోటి పుల్లారావు(45), లక్ష్మి(42) దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంతో పాటు ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సీత వాగు, చిన్నగుబ్బలమంగి వాగు, తూరుబాక వాగు, పార్కెల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సున్నంబట్టి, బైరాగులపాడు గ్రామాల మధ్య రహదారి వరదతో నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం, మొద్దుల గూడెం గ్రామాల మధ్య వాగు పొంగుతుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుర్రాలచెరువు గ్రామంలో ఓ రైతు కాకరకాయ తోట ఈదురుగాలులకు నేలకొరింది. పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి 8వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అశ్వాపురం మండలం భీమవరం గ్రామానికి చెందిన బొల్లు ఉప్పలయ్య తన 40 గొర్రెలు, మేకలను సీతారాంపురం గ్రామంలో ఓ వ్యక్తి వద్ద ఉంచి పెంచుతుండగా.. పిడుగుపడి అవి మృత్యువాత పడ్డాయి.

వరంగల్ జిల్లా నల్లబెల్లిలో చేతికందే సమయంలో వరి, పత్తి, మిర్చి నీటి పాలయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తిబుగ్గలు తడిసి ముద్దయిపోయి నల్లగా మారడంతో నాణ్యత తగ్గి తగిన గిట్టుబాటు ధర రాదని ఆందోళన చెందుతున్నారు. లక్షలు అప్పులు తెచ్చి వేసిన మిర్చి పంట చేతికొచ్చే సమయంలో తుఫానుతో నష్టపోతున్నామని, చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వరంగల్ జిల్లా నడికూడ మండలంలోని 15 గ్రామాల్లో పత్తి దాదాపు 7,500 ఎకరాలు, మిర్చి 3,800 ఎకరాలు, వరి 6,500 ఎకరాల్లో పంట సాగు చేయగా.. తుఫాన్ ప్రభావంతో 40శాతం వరకు పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు తెలిపారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్, మంగపేట మండలాల్లో కొన్నిచోట్ల వరి ధాన్యం కోసి కళ్ళల్లో ఆరవేగా అకాల వర్షాలతో తడిసి ముద్దయింది. జిల్లాలో వందల ఎకరాలకు పైగా వరి పంట నీట మునగగా, వేలాది బస్తాల వరి ధాన్యం కల్లాల్లో తడిసి ముద్దయింది. వందల ఎకరాల మిర్చి పంట కూడా తుఫాన్‌తో పూత ఖాతా రాలి రైతు నిరాశతో కుమిలిపోతున్నారు.

ప్రాణాలకు తెగించి.. వాగు దాటిన ఉపాధ్యాయుడు

విద్యార్థులకు పాఠాలు బోధించడానికి వాగులో లోతు సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణే ధ్యేయంగా భావించిన ఓ ఉపాధ్యాయుడు చేసిన సాహసం అందరినీ ఆశ్చర్యపరిచింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన ఎలిసెట్టిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒకరు ఈ మధ్యనే బదిలీపై వెళ్లారు. ఒకడే ఉపాధ్యాయుడు కొనసాగుతున్నాడు. అయితే రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో జంపన్న వాగులో వరద ఉధృతి ఎక్కువైంది. కాగా, బుధవారం పాఠశాలకు రావాలనుకున్న ఉపాధ్యాయుడు సామల సతీష్ వరదను లెక్కచేయకుండా నడుములోతులో వాగును దాటి పాఠశాలకు వెళ్లాడు. దాంతో గ్రామస్తులు ఉపాధ్యాయుడి ధైర్య సాహసాన్ని మెచ్చుకున్నారు. కాగా, ఈ గ్రామంలో 150 కుటుంబాలు ఉండగా, పాఠశాలలో 20 మంది విద్యార్థులున్నారు. వర్షాలతో ఎగువ నుంచి వస్తున్న వరదతో ఆ ఊరితో మండలానికి సంబంధాలు తెగిపోతున్నాయని, వాగుపై వంతెన నిర్మించాలని కొత్త ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాక్టర్‌తో లాగించి.. గర్భిణీ ప్రాణాలు కాపాడి..

రోడ్డుపై దిగబడిన అంబులెన్సును ట్రాక్టర్‌తో లాగి గర్భిణీని రక్షించిన ఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రాంనగర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన గర్భిణీ బొల్లె రమ్యకు నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో ఏటూరునాగారం మీదుగా వెళుతుండగా.. జీడివాగు వద్ద అప్రోచ్‌రోడ్డుకు పోసిన మట్టి.. వర్షానికి బురదమయంగా మారడంతో దాట్లో వాహనం దిగబడిపోయింది. దాంతో గ్రామస్తులు వెంటనే ట్రాక్టర్ ద్వారా అంబులెన్స్‌ను బయటకు లాగారు. దాంతో అంబులెన్స్ కమలాపురం నుంచి ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి గర్భిణీని సురక్షితంగా చేరుకుంది. కాగా, ఈ రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని స్వీకరించడం కంటే ఆయనలోని అహంభావాన్ని ప్రజలు ఓటు రూపంలో తిరస్కరించారని తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజా సమస్యల పట్ల కేసీఆర్ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారని, దీంతో ప్రజలు తమ అసంతృప్తిని ఓట్ల రూపంలో వ్యక్తం చేశారని స్పష్టమైందన్నారు. రాష్ట్రంలో బీజేపీ గతంలో కంటే ఓట్లు, సీట్ల రూపంలో కొంత వేగంగా ముందుకు వచ్చిందన్నారు. మునుగోడు ఎన్నిక అనంతరం కొంత చతికిలబడినా, ఈ ఎన్నికల్లో ఓట్లు సీట్లు పెంచుకుందన్నారు. రానున్న ప్రమాదాన్ని గుర్తించి రాబోవు కాలంలో బీజేపీ భావజాలాన్ని ఎదుర్కోవాలని, లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని తమ్మినేని చెప్పారు. పోటీ చేసిన 19 స్థానాల్లో ఏ ఒక్కటీ గెలుస్తామని ఎప్పుడూ అంచనా వేయలేదన్నారు. కానీ తమకు రావలసిన ఓట్లు రాలేదని, ఓటు బ్యాంకు చెదిరిన మాట వాస్తవమని చెప్పారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలు డబ్బు ప్రభావంతో ప్రజలను ప్రలోభాలకు గురి చేశాయన్నారు. ఈ ధోరణులతో రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీలు పోటీలో నిలబడే పరిస్థితి లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పార్టీలో సంస్థాగతంగా, నిర్మాణపరంగా జరిగిన లోపాలు ఏంటో అన్ని నియోజకవర్గాల ద్వారా రిపోర్టు తెప్పించుకుని వాటిపై సమీక్షించుకుంటామని చెప్పారు. కమ్యూనిస్టులు ఎన్నికల్లో గెలుపోటములు సర్వసాధారణంగా భావిస్తారన్నారు. గెలిస్తే పొంగిపోవడం, ఓడితే కుంగిపోవటం లాంటివి కమ్యూనిస్టులకు ఉండవన్నారు.

నిరంతరం ప్రజల వెన్నంటే ఉంటూ ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా వాటి పరిష్కారానికి అవసరమైన ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతూ పార్టీని పటిష్టం చేస్తామని తెలిపారు. తమ పార్టీ మీద, తమ మీద విశ్వాసంతో ఈ ఎన్నికల్లో ఓట్లు వేసిన ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఖర్చు చేయని ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు

(మొదటిపేజీ తరువాయి)

నిధులు ఖర్చు చేయకపోవడంతో రద్దవుతున్నాయని పేర్కొన్నారు. ఐదేండ్లలో మొత్తం రూ.71,686.43 కోట్లు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు కాకుండా మురుగునపడ్డాయి.

ఏడాది	ఖర్చు కాని, రద్దయిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు
2018-19	రూ.9,818.24 కోట్లు
2019-20	రూ.11,042.26 కోట్లు
2020-21	రూ.19,922.35 కోట్లు
2021-22	రూ.16,942.04 కోట్లు
2022-23	రూ.13,961.54 కోట్లు
మొత్తం	రూ.71,686.43 కోట్లు

సర్పంచ్ ఎన్నికలొస్తున్నాయ్

(మొదటిపేజీ తరువాయి)

నమోదు చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల సంఘం కార్యదర్శి ఎమ్.అశోక్ కుమార్ ఒక సర్క్యులర్‌ను జారీ చేశారు. ఆ కాపీని పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారులకు, డిప్యూటీ కలెక్టర్లకు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, ఎన్నికల అథారిటీ డైరెక్టర్, ఎమ్‌పీడీఓ, అసిస్టెంట్ డీఈవోలకు పంపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మూడు దశల్లో నిర్వహించే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశముంది.

పంచాయతీరాజ్ యాక్టు 243(3)(ఎ) ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రతి ఐదేండ్లకోసారి జరపాలి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 14(2) ప్రకారం గ్రామ పంచాయతీలకు వాటి పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించాలి. 2019 జనవరిలో తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. సర్పంచులు, వార్డు మెంబర్ల పదవీకాలం ఫిబ్రవరి 1, 2024తో ముగియనున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తును మొదలుపెట్టింది. దీనికి సంబంధించిన పనులు ప్రారంభించాలని కలెక్టర్లకు ఆదేశాలను జారీ చేసింది. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి ఎంపిక, నియామకానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. సిబ్బంది నియామకం, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, తదితర అంశాలపై కీలకమైన సూచనలను చేసింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి వార్డుకూ ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వార్డులో 200 మంది ఓటర్లుంటే ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ అధికారిని నియమించాలని పేర్కొంది. వార్డులో 201-400 వరకు ఓటర్లుంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 ఓట్లుంటే ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలీంగ్ అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎన్నికల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకుగానూ అవసరమైన దానికంటే 20 శాతం సిబ్బందిని అదనంగా నియమించాలని స్పష్టం చేసింది. వీలైనంతమేరకు గెజిటెడ్ అధికారులనే ప్రిసైడింగ్ అధికారులుగా ఎంపిక చేయాలని కోరింది. అర్హతగల పోలింగ్ సిబ్బంది డేటాను టీపోల్‌లో నమోదు చేయాలని సూచించింది. పేరు, లింగం, హోదా, సంప్రదించాల్సిన చిరునామా, కార్యాలయం, వేతనం, పోస్ట్ స్కేలు, పనిస్థలం తదితర అంశాలను టీపోల్ సాఫ్ట్‌వేర్‌లో పొందుపర్చాలని స్పష్టం చేసింది. దానికి సంబంధించిన మార్గదర్శకాలనూ పొందుపర్చింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో అందుబాటులో ఉన్న ఉద్యోగుల డేటాను కూడా వాడుకోవచ్చునని సూచించింది. ప్రతి జిల్లాలోనూ మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించింది. ఈ డేటాను 30వ తేదీ లోపు టీపోల్‌లో నమోదు చేయాలని నొక్కిచెప్పింది.

ప్రజల్లో ఉందాం.. ఫైట్ చేద్దాం...

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'ప్రజల్లో ఉందాం..ఫైట్ చేద్దాం...' అంటూ ఆయన వారికి దిశా నిర్దేశం చేశారు. గజ్వేల్‌కు దగ్గర్లోని ఎర్రవెల్లిలోగల కేసీఆర్ ఫాంహౌస్‌కు బుధవారం ఆయన స్వగ్రామమైన చింతమడక నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలొచ్చారు. వారందరూ కేసీఆర్‌ను చూడగానే 'కేసీఆర్ జిందాబాద్.. జై తెలంగాణ.. జై కేసీఆర్...' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు పలువురు నేతలు, ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


నితిన్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'. వక్కంతం వంశీ దర్శకుడు. శ్రేష్ఠ మూవీస్, రుచిర ఎంటర్టైన్మెంట్స్, ఆదిత్య ఎంటర్టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల పై ఎన్. సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులు. ఈనెల 8న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో హీరో నితిన్ మీడియాతో పలు విశేషాలు షేర్ చేసుకున్నారు.

- రెండున్నరేళ్ల క్రితం వక్కంతం వంశీ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' లైన్ చెప్పారు. ఈ మూవీలోని ప్రతీ సీన్, ప్రతీ డైలాగ్ వక్కంతం వంశీనే రాశారు. ఈ సినిమా పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది. ఇందులో జూనియర్ ఆర్టిస్ట్ క్యారెక్టర్ పోషించాను. అలా అని వారికి ఉండే కష్టాలను చూపించలేదు. ఈ మూవీలో స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుంది. హీరో క్యారెక్టరైజేషన్ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా అనిపిస్తుంది. ఇప్పటి వరకు వక్కంతం వంశీ రాసిన క్యారెక్టర్లలో ఈ కారెక్టర్ ది బెస్ట్ అని చెప్పొచ్చు.

కుటుంబ సమేతంగా చూడదగ్గ
వినోద భరిత చిత్రం

- ఇందులో ఫాదర్ అండ్ సన్ సెంటిమెంట్ కాకుండా ఫాదర్ అండ్ సన్ ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. ఇలాంటి ఫుల్ లెంగ్త్ ఎంటర్టైన్మెంట్ సినిమా ఈ మధ్య కాలంలో రాలేదని మా అభిప్రాయం. కుటుంబమంతా చూడదగ్గ వినోదాత్మకంగా చిత్రంగా తెరకెక్కించాం. ఈ చిత్రంలో రావు రమేష్ పాత్ర తరువాత సంపత్ పాత్రకే జనాలు ఎక్కువగా కనెక్ట్ అవుతారు.
- ఓ కమర్షియల్ సినిమాలో హీరోయిన్ పాత్ర ఎలా ఉంటుందో.. శ్రీలీల పాత్ర అలానే ఉంటుంది. రాజశేఖర్ పాత్ర సెకండాఫ్‌లో ఉంటుంది. ఆయన వచ్చాకే సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్తుంది. హారిస్ జయరాజ్ సంగీతం నాకు చాలా ఇష్టం. ఆయన మంచి మెలోడీస్ ఇస్తారు. ఇందులో అన్ని రకాల పాటలు బాగా ఇచ్చారు. ఆర్ఆర్ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది.
- నాగవంశీతో నాకు మంచి సాన్నిహిత్యం ఉంది. నెక్స్ వారి బ్యానర్‌లో ఓ సినిమా చేస్తున్నాను. నాకు దైవ చింతన, భక్తి ఎక్కువ. మళ్లీ ఆ జోనర్‌లో ఓ సినిమా చేయాలని ఉంది. 'శ్రీ ఆంజనేయం' తరువాత మళ్లీ నాకు అలాంటి కథలు ఎవ్వరూ చెప్పలేదు. ఎవరైనా అలాంటి కథతో వస్తే సినిమా చేస్తా.
- వెంకీ కుడుములతో చేస్తున్న సినిమాలో ముందుగా రష్మికను హీరోయిన్‌గా అనుకున్నాం. కానీ ఆమెకు డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చారు. ఈ సినిమాలో శ్రీలీల పాత్ర నిడివి తక్కువగా ఉంటుంది. ఈ చిత్రంలో నేను కామెడీ చేస్తే.. ఆ సినిమాలో శ్రీలీల కామెడీ చేస్తుంది. అందులో శ్రీలీల క్యారెక్టర్ ఇంకా బాగుంటుంది.

వేణు కుడుముల మూవీని మూడు వారాలు షూట్ చేశాం. అలాగే వేణు శ్రీరామ్ తమ్ముడు సినిమాకు రెండు వారాలు చిత్రీకరణ చేశాం. ఇకపై ఈ రెండూ సమాంతరంగా చేస్తాను. 'మాస్ట్రో' లాంటి డిఫరెంట్ కథలు, క్యారెక్టర్లు వస్తే చేయటానికి రెడీగా ఉన్నాను.

నవచిత్రం

ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది

నాగార్జున హీరోగా విజయ్ బిన్ని దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'నా సామి రంగ'. ఆశికా రంగనాథ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది' త్వరలో విడుదల కానుంది. లిరికల్ వీడియోను లాంచ్ చేయడానికి ముందు పాట ప్రోమోను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

రైతు గెటప్‌లో నాగార్జున చాలా ఎలిగెంట్‌గా కనిపించారు. గ్లింప్స్‌లో అద్భుతమైన బీజీఎంతో మంత్రముగ్ధులను చేసిన ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి అదిరిపోయే సౌండ్‌ట్రాక్‌లను అందించారు. ఆల్బమ్‌లోని అన్ని పాటలకు చంద్రబోస్ లిరిక్స్ రాయడం విశేషం. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది

దర్శకుడు కరుణ కుమార్ ఓ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సాహిత్యం: చంద్రబోస్.


నాగార్జున

హాయ్ నాన్న.. అలాంటి గొప్ప అనుభూతినిచ్చింది

నాని నటించిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్ మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషించారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఈ సినిమా నేడు (గురు వారం) గ్రాండ్‌గా విడుదలౌతుంది.

ఈ నేపథ్యంలో హీరో నాని మీడియాతో మాట్లాడుతూ, "హాయ్ నాన్న' చాలా హ్యాపీ ఫిల్మ్. 'జెర్సీ' చూసి బయటికి వచ్చినప్పుడు ప్రేక్షకుల్లో ఒక రకమైన ఎమోషన్ ఉంటుంది. కానీ ఈ సినిమాకి మాత్రం ప్రేక్షకులు నవ్వులతో బయటికి వస్తారు. ఈ ఆనందంలోనే మనసుని హత్తుకునే ఎమోషన్ హై ఉంటుంది.

దసరా తర్వాత మాస్ ఇమేజ్ వచ్చింది కదా మళ్ళీ ఇలాంటి సాఫ్ట్ సినిమా చేశారేంటి అని చాలా మంది అడుగుతున్నారు. నేను ఇమేజ్ కోణంలో చూడను. కథ నచ్చిందనే 'దసరా' చేశాను. ఈ కథ నచ్చిందనే ఇప్పుడు ఈ సినిమాలో నటించాను. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా. టార్గెట్ ఆడియన్స్‌కి ఇది ఫేవరేట్ ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలుస్తుంది. దర్శకుడు శౌర్యువ్ ఈ కథ చెప్పినప్పుడే చాలా హై ఇచ్చింది. యాక్షన్ సినిమాల్లో ఒకరకమైన ఎనర్జీ ఉంటుంది. 'యానిమల్'తో సహా ఈ ఏడాది వచ్చిన చాలా యాక్షన్ సినిమాలు కావాల్సిన దానికంటే ఎక్కువగానే స్పైసీని పంచాయి. అయితే స్పైసీ తర్వాత స్వీట్ క్రేవింగ్ ఉంటుంది. ఆ స్వీట్‌ని ఇచ్చే సినిమాలే లేవు.

ఈ సినిమా ఆ లోటుని తీరుస్తుంది.

ఈ ఏడాది అన్ని ఐటమ్స్ పెట్టారు కానీ ముగించే ఐటెం నేను పెడతా(నవ్వుతూ).

ఈ సినిమా ఫలితంపై నమ్మకంగా ఉండటానికి కారణం 'హాయ్ నాన్న' కంటెంటే. ఏదైనా సినిమాని చూసినప్పుడు అది నచ్చితే మొదట సోషల్ మీడియాలో సినిమాని అభినందిస్తూ పోస్ట్ పెడతాను. తాజాగా వచ్చిన 'యానిమల్' కూడా అలా చేశాను. అది ఒక ప్రేక్షకుడిగా నా అనుభూతి. 'హాయ్ నాన్న'ని ఒక ప్రేక్షకుడిగా చూసినప్పుడు అదే గొప్ప అనుభూతి కలిగింది.


నాని

వైర బ్యానర్‌లో ఇది తొలి సినిమా కాబట్టి ప్రమోషన్ బాధ్యతలను కూడా నేనే తీసుకున్నా. అంతేకాదు ఓ నటుడిగా నేనే చేయాలి. ఇది వాళ్ళకి మొదటి సినిమా. ఎన్నో విషయాలని వాళ్ళు అర్థం చేసుకోవాలి. గైడెన్స్ అవసరం. నాకున్న అనుభవంతో అన్నీ చేశా.



న్యాయం చేయండి...
దళిత, ఆదివాసీ మహిళల వేడుకోలు

- పలురూపాల్లో దాడులకు గురైన బాధితులు : లీగల్ క్లినిక్ సమావేశంలో వివరాలు వెల్లడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వారు దళిత మహిళలు. వారు ఆదివాసీ మహిళలు. ఒకరు కాదు... ఇద్దరు కాదు... 40 మంది మహిళలు, యువతులు... రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు. వివిధ రూపాల్లో దాడులకు, దోడిడీకి గురైనవారు. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అధ్యక్షతన హైదరాబాద్‌లో నిర్వహించిన లీగల్ క్లినిక్ ముందు హాజరై తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు సత్వర న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ లైంగిక దాడులకు పాల్పడ్డారు... కులం పేరుతో దూషించారు... నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నారు.... పొలం దున్నుకోనివ్వడం లేదు... ప్రేమ పేరుతో వంచించారు... న్యాయం పొందడంలో ఆలస్యమవుతున్నది.... ఛార్జ్ షీట్లు దాఖలు చేయడంలో ఆలస్యం... పరిహారం ఇవ్వడంలో జాప్యం...తదితర సమస్యలను ఏకరవు పెట్టారు. వీటిలో కొన్నింటిలో కేసులు నమోదు కాకపోవడం, మరి కొన్నింటిలో నమోదైనా ఛార్జ్ షీట్ సకాలంలో దాఖలు చేయకపోవడం, పరిహారం రాకపోవడం, సెకెండ్ స్టేజ్ పరిహారంలో జాప్యం జరగడం వంటివి ఉన్నాయి. నిత్యం కులం పేరుతో వేధిస్తున్న కేసులను కూడా లీగల్ క్లినిక్ ముందుకు తెచ్చారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ క్లినిక్‌కు జ్యూరీ సభ్యులుగా సీఐడీ పీసీఆర్ సెల్ ఎస్పీ లావణ్య, డీటీపీ ప్రతినిధి పీ.పీ.శ్రీవాణి, మహిళా కమిషన్ కార్యదర్శి సుభద్ర, సభ్యులు కవిత, ఎస్సీ అభివృద్ధి శాఖ నుంచి ప్రతినిధిగా సుబ్బలక్ష్మి, ప్రొఫెసర్ పద్మజా షా, ఖలేదా పర్వీన్, ప్రొఫెసర్ శోభా, ట్రాన్స్ కో డీ.ఇ మాణిక్యం, సోషల్ వర్కర్ అంబిక వ్యవహరించారు. ప్రతి కేసును దళిత స్త్రీ శక్తి జాతీయ కో ఆర్డినేటర్ సత్య జ్యూరీ సభ్యులకు కూలంకుషంగా వివరించారు. ఆయా కేసులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకున్న జ్యూరీ సభ్యులు సత్వర పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. చాలా కేసుల్లో నిందితులు అరెస్టు కాలేదన్న విషయాన్ని తెలుసుకున్న వారు సంబంధిత అధికారులతో మాట్లాడి నిందితులు అరెస్ట్ చేసేలా, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ల దృష్టికి తీసుకెళ్లి జాప్యాన్ని నివారించేలా ప్రయత్నిస్తామన్నారు.

ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ జెండర్ క్యాంపెయిన్‌లో భాగంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు నిర్వహిస్తున్న ప్రచార ఉద్యమ ప్రధాన లక్ష్యం మహిళలు, బాలికలపై హింసను రూపుమాపడమే అని చెప్పారు.

వాట్సప్ నెంబర్ 94905 55533

బాధిత మహిళలు, యువతులు, పిల్లలు ఎవరైనా సరే తగిన సలహాలు, సహాయం కోసం వాట్సప్ నెంబర్ 94905 55533ను ఉపయోగించుకోవాలని సుభద్ర సూచించారు. తమను ఆశ్రయించిన వారికి ఏ రకంగా, ఎవరి నుంచి సహాయం అందుతుందనే విషయాలను వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ సిద్ధోజీ రావు తదితరులు పాల్గొన్నారు.

టి20 ప్రపంచకప్‌కు రోహిత్ సారథ్యం
బిసిసిఐ అధికారిక ప్రకటనే తరువాయి

న్యూఢిల్లీ: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు సెలెక్టర్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కోచ్ రాహుల్ ద్రావిడ్‌తో బుధవారం సమావేశమయ్యారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి లండన్‌లో కుటుంబ సభ్యులతో గడుపుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ జూమ్‌లో హాజరయ్యాడు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ సెలెక్టర్లకు టి20 ప్రపంచకప్‌కు తనను ఎంపిక చెయ్యాలనుకుంటే తాను ఏ పాత్ర పోషించాలనే విషయాన్ని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ప్రదర్శనతోపాటు ఫైనల్లో టీమిండియా ఓటమిపై ప్రధానంగా చర్చ జరిగింది. అలాగే అమెరికా, వెస్టిండీస్‌ల వేదికగా త్వరలో జరగనున్న టి20 ప్రపంచకప్‌లో సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగించాలి? అనే అంశంపైనా సెలెక్టర్లు ప్రధానంగా చర్చించారు. అలాగే 2024 టీమిండియా ఆరు నెలల రోడ్ మ్యాప్‌తోపాటు దక్షిణాఫ్రికా టూర్‌కు వన్డే, టెస్ట్, టి20 ముగ్గురు కెప్టెన్ల ఎంపిక, తదితర అంశాలపై చర్చ నడిచింది. వైట్‌బాల్ సిరీస్‌లకు యువ క్రికెటర్లకు ప్రాధాన్యత కల్పించాలని సెలెక్టర్లు భావిస్తే.. సీనియర్ల పరిస్థితి ఏమిటి? అనే విషయాలపై చర్చ నడిచింది. సమావేశం అనంతరం ఓ అధికారి మాట్లాడుతూ.. టి20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ సరైన నాయకుడని కోచ్ రాహుల్ ద్రావిడ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు అజిత్ అగార్కర్ అభిప్రాయపడినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశానికి బిసిసిఐ సెక్రటరీ జే షాతోపాటు ఉపాధ్యక్షులు రాజీవ్ శుక్లా, ట్రెజరర్ ఆశీశ్ షెలర్, సెలెక్షన్ కమిటీ అధ్యక్షుడు అజిత్ అగార్కర్, తదితరులు హాజరయ్యారు.

షెఫాలీ మెరిసినా..
తొలి టి20లో ఇంగ్లండ్ మహిళల చేతిలో ఓటమే.. వాట్, బ్రంట్ అర్ధసెంచరీలు

ముంబయి: తొలి టి20లో ఇంగ్లండ్ మహిళల చేతిలో భారత మహిళలజట్టు పరాజయాన్ని చవిచూసింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 198పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 159పరుగులే చేయగల్గింది. అంతకుముందు టాస్ గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ తొలిగా బౌలింగ్ ఎంచుకొన్నా ఫలితం లేకపోయింది. తొలి రెండు వికెట్లను త్వరగా పెవీలియన్‌కు చేర్చినప్పటికీ ఆ తర్వాత భారత బౌలర్లు తేలిపోయారు. పూజ వస్త్రాకర్(0/44), శ్రేయాంక(2/44), ఇషాక్(1/38) నిరాశపరచడంతో ఇంగ్లండ్ బ్యాటర్స్ చెలరేగారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 197పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. తొలుత సోఫియా(1), ఆలీసా(0) త్వరగా ఔటైనా.. వాట్(75), బ్రంట్(77) 2వ వికెట్‌కు ఏకంగా 138పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత జోన్స్(23; 9బంతుల్లో 3ఫోర్లు, సిక్సర్)తో ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడింది. తొలి రెండు వికెట్లు కోల్పోయాక ఇంగ్లండ్ బ్యాటర్లు అద్భుతంగా పుంజుకొని భారీస్కోర్‌కు దోహదపడ్డారు. భారత బౌలర్లు రేణుకకు మూడు, శ్రేయాంక పాటిల్‌కు రెండు, శిఖా ఇషికాకు ఒక వికెట్ దక్కాయి.

ఛేదనలో షెఫాలీ వర్మ(52) అర్ధసెంచరీ మినహా మిగతా బ్యాటర్స్ నిరాశపరిచారు. మంధాన(6), రోడ్రిగ్స్(4) సింగిల్ డిజిట్‌కే పెవీలియన్‌కు చేరగా.. కెప్టెన్ హర్మన్(26), వికెట్ కీపర్ రిచా ఘోష్(21) పర్వాలేనిపించారు. చివర్లో లక్ష్యం భారీగా పెరిగిపోవడంతో నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ 6వికెట్లు నష్టపోయి 159పరుగులే చేయగల్గింది. ఎక్లెస్టోన్‌కు మూడు, బ్రంట్, కెంప్, గ్లెన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బ్రంట్‌కు లభించగా.. రెండో టి20 శనివారం వాంఖడే వేదికగా జరగనుంది.

స్కోర్‌బోర్డు..

ఇంగ్లండ్ మహిళల ఇన్నింగ్స్: సోఫియా డంక్లే (బి)రేణుక సింగ్ 1, వాట్ (స్టంప్)రిచా ఘోష్ (బి)షికా ఇషికా 75, ఆలీసా కాప్సే (బి)రేణుక 0, స్కీవర్ బ్రంట్ (సి)రిచా ఘోష్ (బి)రేణుక సింగ్ 77, హీథర్ నైట్ (బి)శ్రేయాంక 6, అమీ జోన్స్ (సి)రోడ్రిగ్స్ (బి)శ్రేయాంక 23, కెంప్ (నాటౌట్) 5, అదనం 10. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 197పరుగులు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేసీఆర్‌తోనే సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు

- యువతకు ఉపాధి ఇచ్చాం..యువ సారథ్యానికి అవకాశమిస్తాం :టీబీజీకేఎస్ నేతల భేటీలో ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది కేసీఆరే అనీ, కారుణ్య నియామకాలను పునరుద్ధరించింది కూడా ఆయనేనని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, తదితరులతో ఆమె సమావేశమయ్యారు. సింగరేణి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సింగరేణిలో యువతకు ఉపాధి కల్పించామనీ, యువ సారథ్యానికి అవకాశమిస్తామని ఆమె చెప్పారు. నాయకత్వ బాధ్యతల్లో యువతకు 66 శాతం వరకు అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. కోల్ ఇండియాలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు. సంస్థను లాభాలబాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు 32 శాతానికి పెంచారని వివరించారు.

రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం పట్ల ఐఎన్‌టీసీ హర్షం

నవతెలంగాణ-హైదరాబాద్



రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం పట్ల ఐఎన్‌టీసీ రాష్ట్ర నాయకులు మున్సిపల్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర విజయవంతంగా పూర్తి చేసినందుకు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆమ్‌ఆద్మీ పార్టీకి షాక్..

- ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 53 మంది అభ్యర్థుల ఓటమి
- కేవలం ఐదుగురికి మాత్రమే 5000 కంటే ఎక్కువ ఓట్లు



రాయ్‌పూర్: ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ఆప్ పార్టీ సత్తా చాటింది. అయితే ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఆశించిన ఫలితాలను సాధించ లేక పోయింది. ఛత్తీస్‌గఢ్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ఎన్నికల్లో మొత్తం 53 మంది ఆప్ అభ్యర్థులు భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ రెండోసారి అదృష్టాన్ని పరీక్షించు కుంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 53 స్థానాల్లో పోటీ చేసి 0.93 శాతం ఓట్లు సాధించింది. 2018 ఎన్నికల్లో ఆప్ 85 స్థానాల్లో పోటీ చేసి 0.87 శాతం ఓట్లు సాధించింది. 2018లో పార్టీ అభ్యర్థులందరికీ డిపాజిట్లు గల్లంతయ్యాయి.

ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన 53 మంది అభ్యర్థుల్లో కేవలం ఐదుగురు అభ్యర్థులు మాత్రమే 5 వేలకు పైగా ఓట్లు సాధించారు. అలాగే ఎంతమంది అభ్యర్థుల డిపాజిట్లు జప్తు అయ్యాయన్న డేటాను ఎన్నికల సంఘం ఇంకా వెల్లడించలేదు. ఆప్ రాష్ట్ర విభాగం చీఫ్ కోమల్ హుపెండి 15,255 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. భానుప్రతాపూర్ స్థానం నుంచి వరుసగా రెండోసారి ఓటమి పాలయ్యారు. ఐదు వేలకు పైగా ఓట్లు పొందిన మిగిలిన నలుగురు అభ్యర్థులలో సంత్రమ్ సలామ్ (అంతగఢ్), బాలు రామ్ భవాని (దంతేవాడ),ఖడ్గరాజ్ సింగ్ (కవార్ధా), జస్వీర్ సింగ్ (బిల్హా) ఉన్నారు.

నోటా కంటే తక్కువ ఓట్లు

53 మంది అభ్యర్థులలో, తొమ్మిది మందికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. ఈ స్థానాల్లో చిత్రకోట్, జగదల్‌పూర్, బస్తర్, కేష్కల్, సాజా, అరంగ్, రామానుజ్‌గంజ్, లుంద్రా, కుంకూరి స్థానాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి సంబంధించి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి అమితం శుక్లా బుధవారం మాట్లాడుతూ, "ఎన్నికలలో పార్టీ ఓటమిని ఎదుర్కొంది, అయితే బస్తర్ ప్రాంతంలో మంచి పనితీరు కనబరిచింది."

మా పార్టీ అభ్యర్థులు ఐదు వేలకు పైగా ఓట్లు సాధించిన ఐదు స్థానాల్లో మూడు (భానుప్రతాపూర్, అంతగఢ్, దంతెవాడ) బస్తర్ ప్రాంతానికి చెందిన వారున్నారని తెలిపారు.

"మేం మెరుగ్గా చేయగలిగినంతా చేశాం. కానీ ఫలితాలు మాత్రం మా అంచనాల ప్రకారం లేవు. అలాంటి పనితీరుకు కారణాలను మేం పరిశీలిస్తాం" అని శుక్లా చెప్పారు.

అన్ని ఎన్నికల సర్వేలలో ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసిన విషయం విదితమే. అయితే ఫలితాలు మరింత ఆశ్చర్యకరంగా ఉన్నాయని, మేం కొన్ని స్థానాల్లో మంచి పనితీరును ఆశించామని, కానీ అది జరగలేదని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత మెరుగ్గా పనిచేసేలా ప్రయత్నిస్తామని శుక్లా చెప్పారు.

పది హామీలిచ్చినా ఫలితమివ్వలే..



ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడితే ఉచిత విద్యుత్, మహిళల కు నెలవారీ 'సమ్మాన్ రాశి', నిరుద్యోగులకు నెల కు రూ. 3,000 భృతి సహా పది హామీలను ఇచ్చారు. 90 స్థానాలున్న ఛత్తీస్‌గఢ్‌లో ఐదేండ్ల విరామం తర్వాత బీజేపీ 54 సీట్లు గెలుచుకుని అద్భుతంగా పునరాగమ నం చేసింది.


కాంగ్రెస్ 35 స్థానాలకు తగ్గగా, గోండ్వా నా రిపబ్లిక్ పార్టీ ఒక స్థానాన్ని గెలుచుకుంది.

పర్యావరణాన్ని కాపాడండి..



దుబాయ్, కాప్ 28 యూఎన్ క్లైమేట్ సమ్మిట్‌లో పర్యావరణనష్టం, నష్ట నిధిని ఏర్పాటు చేయాలంటూ పర్యావరణ వేత్తల ప్రదర్శన

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్న సీజేఐ డి.వై చంద్రచూడ్

ముంచెత్తిన మిగ్జామ్ తుఫాన్



చెన్నై: మిగ్జామ్ తుఫానుతో ముంచెత్తిన వరదలు

మహిళలకు ప్రేరణగా..



కాశ్మీర్: భదర్వాకు చెందిన మహిళా ఇ-రిక్షా డ్రైవర్ మీనాక్షి దేవి. తమ కుటుంబానికి జీవనోపాధిని కల్పిస్తూ.. ఇతర మహిళలకు ప్రేరణగా నిలిచిన మీనాక్షి.

బాబ్రీ విధ్వంసానికి వ్యతిరేక ప్రదర్శన



కోల్‌కతా: బాబ్రీ మసీదు కూల్చివేత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సంస్థల ప్రజల ర్యాలీ

ఆకట్టుకున్న కళాకృతులు



లాహోర్: మాల్ రోడ్‌లో ఉన్న హంగేరియన్-భారతీయ చిత్రకారిణి అమృత షేర్-గిల్ నివాసంలో నిర్వహించిన ప్రదర్శనలో సందర్శకులు.

ఆరాధన కాదు...ఆచరణ ముఖ్యం

అంబేద్కర్ సిద్ధాంతాలను విస్మరిస్తున్న పాలకులు

- అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం
- దళితులపై ఆగని దాష్టీకాలు
- ధనికులు, పేదల మధ్య పెరుగుతున్న అంతరాలు



న్యూఢిల్లీ : మన దేశంలో ఎందరో గొప్ప వ్యక్తులు, మార్గనిర్దేశకులు జన్మించారు. వారు తమ దృష్టి కోణం నుండి భవిష్యత్తును దర్శించి మనకు పథ నిర్దేశం చేశారు. అలాంటి దూరదృష్టి కలిగిన మహా నేతల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒకరు. ప్రస్తుత కాలంలో అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే దురదృష్టవశాత్తూ ఆయన బోధనలకు మన దేశంలో తగిన గౌరవం లేకుండా పోతోంది. అవి అణచివేతకు గురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాబాసాహెబ్ మానవతావాద సిద్ధాంతానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం రోజున...అంటే నవంబర్ 26న ఒక మంచి పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ చొరవతో సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

రాజ్యాంగ అసెంబ్లీని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో డాక్టర్ అంబేద్కర్ ఏమన్నారంటే... "భారత్ ఈ రోజు పూర్తి వైరుధ్యాలతో కూడిన జీవితంలో ప్రవేశించింది. ఈ జీవితంలో రాజకీయాలలో సమానత్వం ఉండవచ్చు. కానీ సామాజిక-ఆర్థిక జీవనంలో అసమానతలు ఉన్నాయి. మనం ఎంతకాలం వైరుధ్యాలతో కూడిన ఇలాంటి జీవితాన్ని కొనసాగించాలి? మనకు దీర్ఘకాలం సామాజిక ప్రజాస్వామ్యం నిరాకరించబడితే మన రాజకీయ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది."

గళం విప్పిన దళితులు

ఈ నెల 4న దేశ రాజధానిలోని జంతర్‌మంతర్ వద్ద దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం అనేక సంస్థలు నిరసన తెలిపిన ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. దళితుల డిమాండ్లపై ఆయా సంస్థలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మెమొరాండం సమర్పించాయి. ఈ సంస్థలన్నీ దళితుల హక్కులు, వారికి సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నాయి. దళితులకు భూమి కోసం డిమాండ్ చేస్తున్నాయి. దీనితోపాటు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం కూడా ఉద్యమిస్తున్నాయి. ఇదంతా ఎందుకోసం? రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వపు హక్కులు దళితులు కూడా పొందాలని. వారు కూడా గౌరవప్రదంగా, హుందాగా జీవించాలని. సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ కావాలని. దేశ ప్రజలందరూ రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్ సిద్ధాంతాలను గౌరవించి ఆచరిస్తే దళితులు జంతర్‌మంతర్ వద్ద తమ హక్కుల కోసం, న్యాయం కోసం నిరసన తెలపాల్సిన అవసరమే ఉండేది కాదు. దేశంలోని కుల వ్యవస్థ దోపిడీకి దారితీస్తోంది. ఈ వ్యవస్థలో అగ్ర కులాలుగా చెప్పుకుంటున్న వారు దళితులను అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారు. కుల వ్యవస్థ నశించాలని బాబాసాహెబ్ కోరుకున్నప్పటికీ ఈ రోజు అది సమాజంలో బాగా వేళ్లూనుకుపోయింది. కుల వ్యత్యాసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక ప్రజాస్వామ్యం గురించి మనం ఎలా మాట్లాడగలం? ఆ న్యాయం కోసమే దళితులు దేశ రాజధానికి తరలివచ్చి తమ హక్కులు, న్యాయం కోసం గళం విప్పాల్సి వచ్చింది. నిరసన వ్యక్తం చేయాల్సి వచ్చింది.

ఇదేనా ప్రజాస్వామ్యం?

రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర పోషించిన బాబా సాహెబ్ ఆ రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామిక విలువలను ప్రవచించారు. అందువల్లే మన రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షకురాలుగా నిలిచింది. కానీ ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే అంబేద్కర్ సిద్ధాంతాలకు మరింత ప్రాధాన్యత ఏర్పడిందని అర్థమవుతోంది. ఈ రోజు మన భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి జరుగుతోంది. ఇప్పుడు మనం అప్రకటిత ఎమర్జెన్సీ వంటి కాలంలో ఉన్నాము. రాజ్యాంగ విలువలు ఉల్లంఘనకు గురవుతున్నాయి. లౌకిక దేశంలో 'హిందూ రాష్ట్రం' ఏర్పాటు చేయాలని చూస్తు న్నారు. ప్రజాస్వామిక విలువల గురించి మాట్లాడితే ద్రోహులుగా ముద్ర వేస్తు న్నారు. మతతత్వం పెచ్చరిల్లి పోతోంది. వేధింపులు, దౌర్జన్యా లు పెరుగుతున్నాయి. దళితుల పై దాడులు సర్వసాధారణమయ్యాయి. అమానవీయ పరిమితులన్నీ దాటేసి దళితుల పై మూత్ర విసర్జన చేసే స్థాయికి చేరుకున్నారు. మానవత్వం సిగ్గుతో తలదించు కోవాల్సిన దుస్థితిని కల్పించారు. నవంబర్ 23న ఉత్తరప్రదేశ్ లోని జాన్‌పూర్ జిల్లా అసారోపూర్ గ్రామానికి చెందిన దళిత యువకుడిని అగ్ర కులాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు తొలుత కులం పేరుతో దూషించి తీవ్రంగా కొట్టారు. దళిత యువకుడు మంచినీరు అడిగితే అతని ముఖంపై మూత్రం పోసి పైశాచిక ఆనందం పొందారు.

ప్రబలిన మనువాద ధోరణులు

బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా బుధవారం జాతి యావత్తూ ఆయనను స్మరించుకుంది. అనేకమంది రాజకీయ నాయకులు ఆయనను కీర్తిస్తూ ఉపన్యాసాలు దంచేశారు. బాబాసాహెబ్‌ను ఆరాధించే మనువాద ధోరణి ఇప్పుడు ప్రారంభమైంది. ఆయనను ఆరాధించే వారు చాలా మందే ఉన్నప్పటికీ ఆయన సిద్ధాంతాలు అనుసరించే వారు మాత్రం చాలా తక్కువ మందే. ఈ ఆరాధనా ధోరణిని బాబాసాహెబ్ అప్పట్లోనే వ్యతిరేకించారు. అంబేద్కర్ ఏం చెప్పారంటే...నా పేరును కీర్తించడం కంటే నేను చూపిన మార్గాన్ని అనుసరించడం మంచిది. ఇప్పటి రాజకీయ నాయకు లు డాక్టర్ భీంరావ్ అంబేద్కర్‌ను 'గౌరవనీయుడిగా' సంబోధిస్తున్నారు. కానీ ఆయన ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడం లేదు. వాస్తవానికి వారు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి మనువాదాన్ని ఆచరిస్తున్నారు. ఈ ధోరణులు ఇప్పుడు బాగా ప్రబలిపోయాయి.

పెరుగుతున్న ఆర్థిక అసమానతలు

ఆర్థిక ప్రజాస్వామ్యం విషయానికి వస్తే అగ్రకులాలు, దళితుల మధ్య ఆర్థిక అసమానతలు అంతకంతకూ పెరిగిపోతూనే ఉన్నాయి. ధనికులు మరింత సంపన్నులుగా, పేదలు మరింత పేదరికంలో మగ్గిపోతున్నారు. వాస్తవం ఏమిటంటే 90 శాతం జాతి సంపద దేశంలోని 10 శాతం మంది సంపన్నుల చేతిలో బందీ అయింది. సంపద, వనరుల పంపిణీలో అసమానతల కారణంగా ధనికులు, పేదల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి.

మహిళాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

సమాజం పురోభివృద్ధి చెందడాన్ని చూడాలంటే ఆ సమాజంలోని మహిళలు ఎంత అభివృద్ధి సాధించారో చూడాలని అంబేద్కర్ సూచిం చారు. సమాజ అభివృద్ధికి మహిళా భివృద్ధిని కొలమానంగా పరిగణించారు. ఒక పురుషుడు విద్యా వంతుడైతే అతనొక్కడే విద్యావంతుడవు తాడని, అదే ఓ మహిళ విద్యా వంతురాలైతే కుటుంబంలోని అందరూ విద్యా వంతులవుతారని ఆయన చెప్పే వారు. మహిళా హక్కులకు సంబంధి ంచిన హిందూ కోడ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించేలా వారు ప్రయత్నించారు.

శతాబ్దపు మెగాస్టార్

స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవానికి సంబంధించి దళితుల హక్కులపై అంబేద్కర్ ఎప్పుడూ మాట్లాడే వారు. అందుకే ఈ రోజుకు కూడా దళితుల ఆత్మగౌరవ పోరాటం ఆయన నుండి ప్రేరణ పొందుతోంది. బాబా సాహెబ్ భీంరావ్ అంబేద్కర్ తన జీవితాంతం మానవతా వాద సిద్ధాంతం కోసం ప్రజలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.

ఛత్తీస్‌గఢ్‌లో సంపన్న ఎమ్మెల్యేలు

72 మంది కోటీశ్వరులే

- బీజేపీ నుంచి అత్యధికంగా 43 మంది
- కాంగ్రెస్ నుంచి 29 మంది
- ఏడీఆర్-ఛత్తీస్‌గఢ్ ఎలక్షన్ వాచ్ నివేదిక



రాయ్‌పూర్ : ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అసెంబ్లీ కోటీశ్వరులైన సభ్యులతో కొలువుదీరనున్నది. అసెంబ్లీకి ఎన్నికైన 90 మంది ఎమ్మెల్యేల్లో 72 మంది (80 శాతం మంది) కోటీశ్వరులే ఉన్నారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), ఛత్తీస్‌గఢ్ ఎలక్షన్ వాచ్ విశ్లేషణలో ఇది వెల్లడైంది. దీని ప్రకారం.. కోటీశ్వరుల జాబితాలో బీజేపీ నుంచే అత్యధికంగా 43 మంది కోటీశ్వరులు ఉండటం గమనార్హం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోటీశ్వరుల సంఖ్య 68గా ఉండగా.. అది 72కు పెరిగింది. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 54 నియోజకవర్గాల్లో విజయం సాధించి ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ సిద్ధమవుతున్న విషయం విదితమే. ఈ 54 మందిలో 43 మంది(80 శాతం మంది) ఒక్కొక్కరు రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆస్తులను కలిగి ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 35 మంది ఎమ్మెల్యేలతో ప్రధాన ప్రతిపక్షంగా ఏర్పడిన కాంగ్రెస్‌లో 29 మంది (83 శాతం మంది) కోటీశ్వరులు కావటం గమనార్హం.

సగటు ఆస్తులు రూ.5.25 కోట్లు

2018 అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఎమ్మెల్యే ఆస్తుల సగటు రూ.11.63 కోట్లుగా ఉంటే అది ఈసారి రూ.5.25 కోట్లుగా ఉన్నది. రూ.33.86 కోట్ల ఆస్తులతో కోటీశ్వరుల క్లబ్‌లో బీజేపీకి ఎమ్మెల్యే (ఈయన మొదటిసారిగా ఎమ్మెల్యేగా విజయం సాధించారు) భవన్ బోహ్రా (పండరియా స్థానం) అగ్రస్థానంలో ఉన్నారు. రూ.33.38 కోట్ల ఆస్తులతో తాజా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు భూపేష్ బఘెల్ (పటాన్ నియోజకవర్గం) తర్వాతి స్థానంలో ఉన్నారు. బీజేపీకి చెందిన అమర్ అగర్వాల్ (బిలాస్‌పూర్ స్థానం) రూ.27 కోట్లకు పైగా ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. చంద్రాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్‌కుమార్ యాదవ్(రూ.10 లక్షలు), బీజేపీ ఎమ్మెల్యేలు రామ్‌కుమార్ టోప్పో (రూ.13.12 లక్షలు), అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రస్తుత ఎంపీ గోమతి సాయి (రూ.15.47 లక్షలు)లు అత్యల్ప ఆస్తులున్న ఎమ్మెల్యేల జాబితాలో అట్టడుగున ఉన్నారు.

విద్యార్హతలు ఇలా..

90 మంది ఎమ్మెల్యేలలో 33 మంది (37 శాతం) 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించారని నివేదిక పేర్కొన్నది. అలాగే, 54 మంది ఎమ్మెల్యేలలో గరిష్ఠంగా 60 శాతం మంది గ్రాడ్యుయేట్ డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువ అర్హతలు కలిగి ఉన్నారు. మరో ఇద్దరు డిప్లొమాలు కలిగి ఉండగా, ఒక ఎమ్మెల్యే తనను తాను కేవలం "అక్షరాస్యుడు" అని ప్రకటించుకున్నారు.

గెలుపొందిన ఎమ్మెల్యేల్లో 44 మంది (49 శాతం) తమ వయస్సు 25- 50 సంవత్సరాల మధ్య ఉన్నదని ప్రకటించుకోగా.. 46 మంది (51 శాతం) 51-80 సంవత్సరాల మధ్య ఉన్నట్టు వివరించారు. అహివారా (ఎస్సీ) స్థానం నుంచి ఎన్నికైన బీజేపీకి చెందిన దోమన్‌లాల్ కోర్సేవాడ (75) కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలో అధిక వయసున్న ఎమ్మెల్యేగా కాగా.. కాంగ్రెస్‌కు చెందిన బిలాయిగఢ్ (ఎస్సీ) శాసనసభ్యురాలు కవితా ప్రాణ్ లహ్రే (30) అందరికంటే పిన్న వయస్కులు కావటం గమనార్హం.



ఢిల్లీ మత ఘర్షణల కేసులో వ్యక్తిగతంగా హాజరవ్వండి

- ఇడి ప్రత్యేక డైరెక్టర్‌కు ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలో 2020లో చోటుచేసుకున్న మత ఘర్షణలకు సంబంధించిన కేసులో ఈ నెల 8న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రత్యేక డైరెక్టర్‌కు ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును ఇడి విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే మంగళవారం కోర్టుకు విచారణకు ప్రాసిక్యూషన్ లాయర్లు హాజరు కాకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు దాదాపు 30 నిమిషాల పాటు వేచి చూసినా. ప్రాసిక్యూషన్ తరపున ఎవ్వరూ హాజరు కాలేదని అదనపు సెషన్స్ జడ్జి అమితాబ్ రావత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ పరిస్థితుల్లో ఇడి స్పెషల్ డైరెక్టర్ తదుపరి విచారణ తేదీ అంటే డిసెంబర్ 8 మధ్నాహ్నం 2 గంటలకు వ్యక్తిగతంగా హాజరుకావాలి' అని జడ్జి ఆదేశించారు. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. మత విద్వేషంతో రగిలిపోయిన కాషాయ మూకలు స్థానిక ప్రజలపైనా, విశ్వవిద్యాలయాల్లోకి చొరబడి విద్యార్థులపైనా దాడులు సాగించాయి. అయితే శాంతియుత నిరసనలకు హింసను అంటగట్టి మైనార్టీలపై మరింత విద్వేషాన్ని రాజేంసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పెద్దలు కుయుక్తులు పన్నారని సర్వత్రా విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇడిని రంగంలోకి దింపిన కేంద్ర ప్రభుత్వం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని దాడులను చేయించిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ ఘర్షణలకు ఆజ్యం పోయడానికి డమ్మీ కంపెనీలను ఉపయోగించి అనేక కోట్ల రూపాయలను ఆప్ మాజీ కౌన్సిలర్ తాహిర్ హుస్సేన్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలపై ఇడి విచారణ చేస్తోంది. ఈ కేసుపై కోర్టులో విచారణ జరగగా..ఇడి తరుపునే ప్రాసిక్యూషన్ న్యాయవాదులు గైర్హాజరవ్వడం గమనార్హం.

శాశ్వత కాల్పుల విరమణే పరిష్కారం

- అమెరికా ప్రజల డిమాండ్
- ప్రత్యేక సర్వేలో 61 శాతం మంది ఓటర్ల మద్దతు

వాషింగ్టన్ : గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే విరమించాలని, శాశ్వత కాల్పుల విరమణ జరగాలని అమెరికా ప్రజానీకం అక్కడి ప్రభుత్వ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు. శాశ్వత కాల్పుల విరమణతోనే గాజా సమస్యకు పరిష్కారం లభిస్తుందని నినదిస్తున్నారు. డేటా ఫర్ ప్రొగ్రెస్ సంస్థ ఈ మేరకు నిర్వహించిన ప్రత్యేక సర్వేలో 61 శాతం మంది అమెరికన్ ఓటర్లు శాశ్వత కాల్పుల విరమణకు మద్దతు తెలిపారు. కాగా కేవలం 11 శాతం మంది అమెరికా చట్టసభల సభ్యులు మాత్రమే ఇజ్రాయిల్ యుద్ధం ముగింపునకు మద్దతిస్తున్నారని ఆ సంస్థ పేర్కొంది. డెమోక్రటిక్ కాంగ్రెస్‌కి చెందిన మహిళా ప్రతినిధి రషిదా తలైబ్ ఈ పోల్ వివరాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

బిజినెస్

ఇక డిజిటల్ తనిఖీతోనే సిమ్ కార్డుల జారీ

- కొత్త ఏడాది నుంచి

అమలు : ట్రాయ్



న్యూఢిల్లీ : ఇప్పటి వరకు కాగితపు ఆధారిత గుర్తింపుతో ఇస్తున్న సిమ్ కార్డుల జారీని టెలికం శాఖ (డిఒటి) నిలిపివేస్తోంది. వచ్చే జనవరి 1వ తేది నుంచి పూర్తిగా డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనివల్ల సిమ్ కార్డుల మోసాలను సైతం అరికట్టవచ్చని భావిస్తుంది. ఎప్పటికప్పుడు మారుతున్న కెవైసి నిబంధనల్లో భాగంగా మార్పులు చేపట్టామని టెలికాం శాఖ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న కాగితపు విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు స్పష్టం చేసింది. కొన్ని టెలికం సంస్థలు ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంభిస్తున్నప్పటికీ.. పేపర్ ఆధారిత కెవైసిని కూడా అనుమతిస్తున్నాయి. కాగా.. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నాయి. డిఒటి తీసుకున్న నిర్ణయం పట్ల భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తం చేశాయి. డిజిటల్ విధానం వల్ల వినియోగదారులను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని భావిస్తున్నాయి.

నవంబర్‌లో 28.54 లక్షల వాహన అమ్మకాలు

న్యూఢిల్లీ : పండగ సీజన్‌లో రికార్డ్ వాహన అమ్మకాలు నమోదయ్యాయి. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో మొత్తంగా 18.45 శాతం వృద్ధితో 28,54,242 యూనిట్ల విక్రయాలు జరిగాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడా) బుధవారం తెలిపింది. ప్యాసెంజర్ వెహికల్స్, ద్విచక్ర వాహన విక్రయాలు భారీగా పుంజుకోవడంతో రికార్డ్ అమ్మకాలు చోటు చేసుకున్నాయని తెలిపింది. 2022 నవంబర్‌లో 24,09,535 యూనిట్ల అమ్మకాలు జరిగాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు పుంజుకోవడం, కొత్త మోడళ్ల అందుబాటులోకి రావటంతో ద్విచక్ర వాహన అమ్మకాలు పెరిగినట్లు వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన నవంబర్‌లో ద్విచక్ర వాహన విక్రయాలు 21 శాతం పెరిగి 22,47,366 యూనిట్లుగా నమోదయ్యాయి.

21వేల చేరువలో నిఫ్టీ మూడో రోజూ లాభాలు

ముంబయి : వరుసగా ఏడో రోజూ దేశీయ స్టాక్ మార్కెట్లు రాణించాయి. బుధవారం సెషన్‌లోనూ పెరిగి నూతన రికార్డ్‌లను చేరాయి. ఐటి, ఇంధన రంగ షేర్ల ప్రధాన మద్దతుతో బిఎస్ఇ సెన్సెక్స్ 358 పాయింట్లు పెరిగి 69,654 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 82.60 పాయింట్లు లాభపడి 20,938కి చేరింది. ఇంట్రాడేలో 20,962 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్-30 సూచీలో విప్రో, ఐటిసి, ఎల్అండ్‌టి, టిసిఎస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, రిలయన్స్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, మారుతీ, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్లపై 10.50% వడ్డీ



హైదరాబాద్ : బ్యాంకింగేతర విత్త సంస్థ, మైక్రోఫైనాన్స్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ సమస్తా రూ.1,000 కోట్ల నిధులను సమీకరించనున్నట్లు ఆ సంస్థ ట్రెజరీ హెడ్ మోహన్ కుమార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందుకోసం తమ సంస్థ జారీ చేయనున్న నాన్ కన్వర్టెడ్ డిబెంచర్ (ఎన్‌సిడి) సెక్యూర్డ్ బాండ్లపై 10.50 శాతం వడ్డీ రేటు అందించనుందన్నారు. 24, 36, 60 నెలల కాలపరిమితితో కూడిన బాండ్లపై నెలసరి లేదా ఏడాదికి ఒక్క సారి వడ్డీ రేటును పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఇష్యూ డిసెంబర్ 4న ప్రారంభమై.. 15న ముగుస్తుందన్నారు. తమ సంస్థ వ్యవసాయ కార్మికులు, కూరగాయలు, పూలు అమ్మేవారు, టైలర్లతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మికుల కోసం తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వనున్నామన్నారు.

ఇంటెగ్రా ఎసెన్షియాకు రూ.12 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : ఎఫ్ఎంసిజి కంపెనీ ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ రూ.120 కోట్ల ఆర్డర్ పొందినట్లు ప్రకటించింది. ఇఆర్‌డబ్ల్యు స్టీల్ పైప్స్, హెచ్ఆర్ కాయిల్స్ సంస్థల నుంచి ప్రీమియం డ్రై ఫ్రూట్ (జీడిపప్పు) ఆర్డర్‌ను సాధించినట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15-20 శాతం వృద్ధిని నమోదు చేసే అవకాశాలున్నాయని ఆ సంస్థ పేర్కొంది. ఆహార పరిశ్రమలో అగ్రగామిగా నిలవడంపై దృష్టి సారించినట్లు తెలిపింది. క్రితం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.7.52 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది.

పిపిఎస్ మోటార్స్‌తో స్కానియా ఇండియా జట్టు

హైదరాబాద్ : పిపిఎస్ మోటర్స్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు స్కానియా కమర్షియల్ వెహికల్స్ ప్రయివేటు లిమిటెడ్ బుధవారం ప్రకటించింది. దీంతో దేశంలోని స్కానియా మైనింగ్ టిప్పర్‌లకు ఏకైక ప్రతినిధిగా వ్యవహరించనున్నట్లు తెలిపింది. ఈ భాగస్వామ్యం ద్వారా తాము మోటార్స్ అమ్మకాలు, సేవా కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు వెల్లడించింది. దేశంలో పిపిఎస్ నెట్‌వర్క్ విస్తరణ, అధునాతన కస్టమర్ మద్దతును అందించనున్నామని స్కానియా కమర్షియల్ వెహికల్స్ ఇండియా ఎండి జోహన్ పి ష్లిటర్ తెలిపారు. భారత్‌లో మైనింగ్ ట్రక్కుల వ్యాపారం కోసం స్కానియాతో తాము ప్రత్యేక పంపిణీదారుగా భాగస్వామ్యం చేసుకోవడం సంతోషంగా ఉందని పిపిఎస్ మోటర్స్ ఎండి రాజీవ్ సంఘ్వీ పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి భారీ బందోబస్తు

- కాబోయే సీఎంను కలిసిన డీజీపీ, నగర సీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి



రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేయనుండటంతో స్టేడియం వద్ద గతంలో ఎన్నడూ లేని విధంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. స్టేడియం వద్ద దాదాపు 3 వేల మంది పోలీసులతో పటిష్టమైన సెక్యూరిటీని ఏర్పాటుచేశారు. స్టేడియం వద్ద కాబోయే ముఖ్యమంత్రి మొదలుకొని ఏఐసీసీకి చెందిన సీనియర్ నాయకులు, ఇతర ప్రముఖులు వెళ్లడానికి ప్రత్యేకించి వీవీపీ మార్గాన్ని ఏర్పాటు చేసిన అధికారులు.. సాధారణ ప్రజలు లోనికి వెళ్లటానికి ఇతర గేట్లను సూచించారు. మొత్తమ్మీద ప్రమాణస్వీకారం చేసే ప్రధాన వేదిక వద్ద రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం అణువణువున సోదాలు జరిపింది. వేదికపైకి ముందస్తు అనుమతి ఉన్నవారిని మాత్రమే అనుమతించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. అలాగే, స్టేడియం లోపల అణువణువున పోలీసు జాగిలాలతో సిటీ సెక్యూరిటీ విభాగం అధికారులు సోదాలు నిర్వహించారు. అంతేగాక, ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ ఎమర్జెన్సీ విభాగం, ఫైర్ సర్వీసు విభాగాలను సైతం స్టేడియం వద్ద అప్రమత్తం చేసి ఉంచారు. స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర డీజీపీ రవి గుప్తా, నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్‌లు స్వయంగా పర్యవేక్షించి భద్రతా ఏర్పాట్లకు సంబంధించి కొన్ని సూచనలు, జాగ్రత్తలు చేశారు. వీవీపీ ప్రవేశ ద్వారంతో పాటు ఇతర గేట్ల వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు.

బుధవారం రాత్రి ఢిల్లీ నుంచి ఎయిర్‌పోర్టుకు వచ్చిన కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డీజీపీ, నగర పోలీసు కమిషనర్‌లు కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర రైల్వే పోలీసు అదనపు డీజీ శివధర్‌రెడ్డిని రాత్రి కాబోయే సీఎం రేవంత్‌రెడ్డి పిలిపించుకొని మాట్లాడినట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన పదేండ్ల కిందట శివధర్‌రెడ్డిని ఈ రాష్ట్రానికి తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించుకున్నారు. అనంతరం ఆయనను దాదాపు రెండేండ్ల తర్వాత కేసీఆర్ ఆ పోస్టు నుంచి హఠాత్తుగా తప్పించారు. తాజాగా, శివధర్‌రెడ్డిని ప్రత్యేకంగా పిలిపించుకొని రేవంత్ మాట్లాడటంతో ఆయనకు నూతన ప్రభుత్వం పోలీసు శాఖలో కీలక పోస్టును కట్టబెట్టే అవకాశమున్నదనే ఊహాగానాలు సాగుతున్నాయి.

ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం...

- వికలాంగురాలికి నియామక పత్రం

అందజేయనున్న రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం అభ్యర్థిగా ఖరారైన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో గురువారం రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ ప్రమాణం చేయించనున్నారు. రేవంత్‌తోపాటు కొంత మంది సీనియర్ ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్ ఆరు గ్యారంటీలపై తొలి సంతకం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం రజిని అనే వికలాంగురాలికి ఆయన ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయనున్నారు. మరోవైపు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. అతిరథ మహారథులు హాజరు కానున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. తమిళనాడు, కర్నాటక, ఏపీ సీఎంలు స్టాలిన్, సిద్ధరామయ్య, వైఎస్ జగన్‌తోపాటు రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్, చత్తీస్‌గఢ్, ఏపీ మాజీ ముఖ్యమంత్రులు భూపేష్‌భగేల్, చంద్రబాబు తదితరులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతోపాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కంచ ఐలయ్య, గాదె ఇన్నయ్య అందెశ్రీపాటు వివిధ కుల, ప్రజాసంఘాల నా యకులను ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, వివిధ రంగాల్లో ప్రముఖులు, సినీ ప్రముఖులకు కూడా ఆహ్వానాలు అందాయి.

అమరుల కుటుంబాలకు ప్రత్యేక గౌరవం

తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలంటూ... అమరవీరుల కుటుంబ సభ్యులకు రేవంత్ లేఖలు రాశారు. సభాస్థలిలో వారి కోసం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయించారు. వారిని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ కలిసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

గవర్నర్‌కు కాంగ్రెస్ లేఖ

కాంగ్రెస్ నుంచి గెలిచిన 64 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి ఆ పార్టీ నేతలు గురువారం అందజేశారు. రాజ్‌భవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, నాయకులు రోహిన్‌రెడ్డి తదితరులు గవర్నర్‌ను కలిసి లేఖ అందజేశారు. ఎమ్మెల్యేలంతా సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డిని ఎన్నుకున్నట్టు లేఖలో పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి రండి.. ప్రజలకు రేవంత్ లేఖ

రేవంత్ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు లేఖ రాశారు. 'తెలంగాణ ప్రజలకు అభినందనలు. విద్యార్థుల పోరాటం, అమరుల త్యాగం, శ్రీమతి సోనియా గాంధీ ఉక్కు సంకల్పంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మనందరి ఆకాంక్షలు నెరవేర్చే ఇందిరమ్మ రాజ్య స్థాపనకు సమయం ఆసన్నమైనది.రాష్ట్రంలో ప్రజాస్వామ్య, పారదర్శక పాలనను అందించేందుకు... బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనారిటీ, రైతు, మహిళ, యువజన సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు... మీ అందరి ఆశీస్సులతో 2023 డిసెంబర్ 7న, మధ్యాహ్నం1.04 గంటలకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయబోతోంది. ఈ మహోత్సవానికి రావాల్సిందిగా మీ అందరికీ ఇదే ఆహ్వానం' అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఆశావహులు వీరే?

- ఖాళీకాబోతున్న 6 స్థానాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీకాబోతున్నాయి. దీంతో అందరి దృష్టి ఎమ్మెల్సీ స్థానాలపైనే పడింది. నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురువారం ఎల్బీ స్టేడియంలో ప్రమాణీస్వీకారం చేయబోతున్నారు. ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాలను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడంపై దృష్టిస్తుందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతున్నది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీ ఆశావహుల సంఖ్య భారీగానే ఉన్నది. వారిలో షబ్బీర్‌అలీ, అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్, ఫిరోజ్‌ఖాన్, వేం నరేందర్‌రెడ్డి తదితరులున్నారు. వారిలో షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్ మంత్రులుగా అయ్యే అవకాశముందని తెలుస్తున్నది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశమున్నది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తు కుదిరింది. ఆ సమయంలో సీపీఐకి రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఖాళీ అయ్యే స్థానాల్లో ఆ పార్టీకి ఇస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉన్నది. గవర్నర్ కోటాలో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీలుగా ఉన్న కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. వారిలో కడియం శ్రీహరి, కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే కోటాలో గెలిచారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి, ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటాలో కసిరెడ్డి ఎమ్మెల్సీలుగా అయ్యారు. అయితే గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసేందుకు అవకాశమున్నది. మంత్రిమండలి ఏర్పడిన తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించే అవకాశమున్నట్టు తెలిసింది. ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయ్యే రెండు స్థానాలు ఒకటి కాంగ్రెస్‌కు, ఇంకొకటి బీఆర్ఎస్‌కు వచ్చే అవకాశమున్నది. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 64 సీట్లు, బీఆర్ఎస్‌కు 39 సీట్లు వచ్చాయి. ఇంకోవైపు బీఆర్ఎస్‌కు ఎంఐఎం మిత్రపక్షం కావడంతో వారి మద్దతు ఆ పార్టీకే ఉంటుంది. దీంతో ఎమ్మెల్యే కోటాలోని రెండు ఎమ్మెల్సీ స్థానాలు చెరొకటి వస్తాయి. ఇక మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అయ్యే సీటు కాంగ్రెస్ అధికార పార్టీ కావడంతో ఆ పార్టీ అభ్యర్థికే ప్రజాప్రతినిధులు మొగ్గు చూపే అవకాశమున్నట్టు సమాచారం. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలను నిర్వహిస్తుంది. అందులో ఎవరు గెలుస్తారో వేచిచూడాల్సిందే.

జమ్మూకాశ్మీర్ బిల్లులకు లోక్‌సభ ఆమోదం

- పిఓకె భారతదేశానిదే
- అక్కడ 24 స్థానాల్ని రిజర్వ్ చేశాం :

కేంద్ర హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ జమ్మూ కాశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లులను లోక్‌సభ ఆమోదించింది. జమ్మూకాశ్మీర్‌లో 83 అసెంబ్లీ సీట్లు ఉండగా వాటిని 90కి పెంచుతున్నట్లు బిల్లులో పేర్కొన్నారు. ఎస్సీలకు 7 సీట్లు, ఎస్టీలకు 9 సీట్లు రిజర్వ్ చేయనున్నట్లు తెలిపారు. బిల్లుపై జరిగిన చర్చలో వివిధ పార్టీల ఎంపిలు మాట్లాడారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకె) భారతదేశానికి చెందిందేనని అన్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కారణంగా జమ్మూకాశ్మీర్ రెండు తప్పుల్ని చవిచూసిందని ఆయన ఆరోపించారు. నెహ్రూ సరైన చర్యలు తీసుకొనివున్నట్లయితే పిఓకె భారత్‌లో భాగమై ఉండేదన్నారు. 'రెండు పొరపాట్ల కారణంగా జమ్మూకాశ్మీర్ తీవ్రంగా నష్టపోయింది. మొదటిది.. పాక్‌తో యుద్ధంలో మన సైన్యం గెలుస్తున్నప్పుడు 'కాల్పుల విరమణ' విధించడం. ఆ యుద్ధాన్ని మరో రెండుమూడ్రోజులు కొనసాగించి, ఆ తరువాత కాల్పుల విరమణ పాటించివుంటే పిఓకె దేశంలోనే ఉండేది. రెండోది..మన అంతర్గత సమస్యను ఐక్యరాజ్యసమితి (యుఎన్) దృష్టికి తీసుకెళ్లడం' అని నెహ్రూ తీరుపై ఆరోపణలు గుప్పించారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాద సంఘటనలు చోటు చేసుకోకుండా చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని, 2026 నాటికల్లా ఆ విషయంలో విజయం సాధిస్తామని చెప్పారు. ఇంతకుముందు కాశ్మీర్ డివిజన్‌లో 46, జమ్మూ డివిజన్‌లో 37 స్థానాలు ఉండేవి.. తాజా బిల్లులో కాశ్మీర్‌లో 47, జమ్మూలో 43కు అసెంబ్లీ స్థానాల్ని పెంచినట్టు అమిత్ షా వెల్లడించారు. పిఓకెను కూడా దేశ భూభాగంగా పరిగణించి అక్కడ 24 స్థానాల్ని రిజర్వ్ చేసినట్లు మంత్రి ప్రకటించారు. అయితే కేంద్ర హోంమంత్రి రాజకీయ ప్రసంగం చేయడం, నెహ్రూపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాల సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

కిడ్నీ రాకెట్ !

- అపోలో ఆస్పత్రులపై టెలిగ్రాఫ్ ఆరోపణలు
- తోసిపుచ్చిన యాజమాన్యం



న్యూఢిల్లీ : అంతర్జాతీయ కిడ్నీ రాకెట్‌లో అపోలో ఆస్పత్రుల ప్రమేయం ఉన్నదని బ్రిటన్‌కు చెందిన టెలిగ్రాఫ్ పత్రిక ఆరోపించింది. డబ్బు కోసం మయన్మార్‌కు చెందిన పేదలను కిడ్నీలు అమ్ముకునేలా అపోలో ఆస్పత్రులు ప్రలోభపెట్టాయని తెలిపింది. అయితే ఈ ఆరోపణలను ఆస్పత్రి గ్రూపు మంగళవారం నిర్ద్వంగా తోసిపుచ్చింది. ఇవన్నీ తప్పుడు ఆరోపణలని, అసత్య సమాచారంతో కూడినవని, ప్రజలను తప్పుదోవపట్టించేలా ఉన్నాయని స్పష్టం చేసింది. ఇంతకీ టెలిగ్రాఫ్ పత్రిక తన పరిశోధనలో ఏం చెప్పిందంటే...

మయన్మార్‌కు చెందిన పేద యువకులను ఢిల్లీలోని అపోలో ఆస్పత్రికి తీసుకొచ్చారు. ప్రపంచంలోని సంపన్నులకు కిడ్నీలు అమ్మితే బోలెడు డబ్బు వస్తుందని వారిని ప్రలోభపెట్టారు. కిడ్నీ దాతలను రోగుల బంధువులుగా చూపేందుకు గుర్తింపు పత్రాలు సృష్టించారు. కుటుంబ ఫొటోలు ప్రదర్శించారు. భారతీయ, బర్మా చట్టాల ప్రకారం రోగులు కొత్త వారి నుండి ఎలాంటి అవయవాలను స్వీకరించకూడదు.

దాతలను ఎలా గుర్తిస్తారంటే...

టెలిగ్రాఫ్ విచారణలో భాగంగా ఆ పత్రిక రిపోర్టర్ ఒకరు రోగి బంధువుగా అవతారం ఎత్తారు. ఆ రోగికి అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉంది. అయితే ఆమెకు కిడ్నీ దానం చేయడానికి కుటుంబసభ్యులెవరూ లేరు. ఆ రిపోర్టర్ అపోలో మయన్మార్ కార్యాలయానికి వెళ్లారు. మీరు ఆ రోగికి కిడ్నీ ఇవ్వవచ్చునని అక్కడి వారు ఆయనకు చెప్పారు. ఇందుకు అంగీకరించిన రిపోర్టర్‌ను అపోల్ ఏజెంట్ 27 సంవత్సరాల బర్మా యువకుడిగా మార్చేశాడు. వృద్ధులైన తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున కిడ్నీ అమ్మాల్సి వస్తోందని చెప్పాలని సూచించాడు. రోగి తన దాతను ఎంచుకోవచ్చునని కూడా చెప్పాడు. కిడ్నీ ఇచ్చినందుకు డబ్బు ముడుతుందని తెలిపాడు.

ఎంత ఖర్చవుతుంది?

అపోలో మయన్మార్ అధిపతి రిపోర్టర్‌కు అపోల్-బ్రాండెడ్ వ్యయ పత్రాన్ని అందించాడు. కిడ్నీ మార్పిడికి అయ్యే ఖర్చుల వివరాలు ఆ పత్రంలో ఉన్నాయి. విమాన ప్రయాణం, మెడికల్ బోర్డు రిజిస్ట్రేషన్ తదితర ఖర్చులన్నింటినీ కలిపి రూ.91,700గా చూపారు. రోగి రూ.1,79,500 భరిస్తాడని కూడా ఆ పత్రంలో వివరించారు. అయితే కిడ్నీ ఇచ్చే వారికి రోగి అందించే మొత్తాన్ని (అనేక కేసుల్లో రూ.70 నుండి రూ.80 లక్షలు) ఇందులో చూపలేదు.

ఏం జరిగిందంటే...

పత్రంలో చూపిన సొమ్ము అందగానే రిపోర్టర్ భారత్‌కు వచ్చారు. ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఇంటర్వ్యూ కోసం ట్రాన్స్‌ప్లాంట్ ఆథరైజేషన్ కమిటీ ఎదుట హాజరయ్యారు. తనకు సమర్పించిన పత్రాలను పరిశీలించడం, రోగి-దాత మధ్య ఉన్న బంధుత్వాన్ని ధృవీకరించుకోవడం కమిటీ బాధ్యత. కమిటీలో కేంద్ర ప్రభుత్వ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ అధికారి, ఇద్దరు రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు, ఇద్దరు ఆస్పత్రి కన్సల్టెంట్లు సభ్యులుగా ఉంటారు. అపోలో ఆస్పత్రికి చెందిన పలువురు వైద్యులు కమిటీలో సభ్యులుగా ఉంటారని, రోగి-దాత బంధుత్వంపై సాధారణ ప్రశ్నలు వేస్తారని అపోలో మయన్మార్ ఏజెంట్లలో ఒకరు రిపోర్టర్‌కు చెప్పాడు. రోగికి, దాతకు మధ్య బంధుత్వాన్ని నిరూపించే పత్రాలు, ఫొటోలను ఆ ఏజెంటే సృష్టించాడు.

వైద్యుల ప్రమేయం

డాక్టర్ సందీప్ గులేరియా పేరును టెలిగ్రాఫ్ తన నివేదికలో ప్రస్తావించింది. గులేరియా బ్రిటన్‌లో శిక్షణ పొందారు. ఆయన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా. గులేరియా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేస్తారని రోగులు, ఏజెంట్లు టెలిగ్రాఫ్‌కు తెలిపారు. కాగా అపోలో ఢిల్లీ ఆస్పత్రితో సంబంధమున్న మరో కిడ్నీ కుంభకోణంలో ప్రశ్నించేందుకు గులేరియాను ప్రశ్నించే అవకాశం ఉన్నదని 2016లో డెక్కన్ హెరాల్డ్ వార్తాపత్రికలో వచ్చిన ఓ నివేదికను టెలిగ్రాఫ్ ఉటంకించింది. కిడ్నీ రాకెట్‌తో సంబంధమున్న ఇంద్రప్రస్థ ఆస్పత్రిలోని ఇద్దరు అపోలో సచివాలయ సిబ్బందిని, కొందరు బ్రోకర్లను, కిడ్నీ దాతలను 2016లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితులపై విచారణ ఇంకా పూర్తికాలేదు.

జనవరి 4 నుంచి డీఈఐఈడీ ప్రథమ సంవత్సరం పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ) 2022-24 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులకు ప్రథమ సంవత్సరం పరీక్షలు వచ్చేనెల నాలుగో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల పదో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఫెయిలైన విద్యార్థులకూ ఈ పరీక్షల షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు.

ఎస్ఎంసీల పదవీకాలం పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)ల పదవీకాలాన్ని ఈనెల 31వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఎ శ్రీదేవసేన బుధవారం ఆదేశాలు జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం గతనెల 30వ తేదీతో ఎస్ఎంసీల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే. ఎస్ఎంసీల పదవీకాలాన్ని ఈనెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు నెలరోజులపాటు పొడిగిస్తున్నట్టు తెలిపారు. డీఈవోలు, సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారులు ఎస్ఎంసీల పదవీకాలాన్ని వర్తింపచేయాలని సూచించారు.

రేవంత్‌కు భాషా సాంస్కృతిక మండలి శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న ఎనుముల రేవంత్‌రెడ్డికి తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు గంటా జలంధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సోనియమ్మ రుణం ప్రజలు తీర్చుకున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖర్గే, రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని ప్రజలు బలపర్చారని తెలిపారు. రెండేండ్లకుపైగా నిర్విరామంగా శ్రమించి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న రేవంత్‌రెడ్డిని ఓటర్లు ఆశీర్వదించారని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనలో, ఇందిరమ్మ లౌకికరాజ్యం నెలకొల్పే గడియలు సమీపించాయని తెలిపారు.

నియంతృత్వం వల్లే బీఆర్ఎస్ ఓటమి : న్యూడెమోక్రసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నియంతృత్వ విధానాలు, కుటుంబ పాలన, అవినీతి పాలన వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించడం పట్ల ఆయన బుధవారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. కొత్తగా అధికారం చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన భిన్నంగా, ప్రజాస్వామికంగా, ప్రజానుకూలంగా, చట్టబద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రశ్నించే గొంతుకలపై కొనసాగిస్తున్న అప్రకటిత నిషేధాన్ని, నిర్బంధాన్ని వెంటనే ఎత్తేయాలని కోరారు. పదేండ్లుగా అసంతృప్తితో, ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించారని పేర్కొన్నారు.

తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మిగ్‌జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలి ..." అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకేసారి 18 సెంటిమీటర్లకుపైగా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. అదే విధంగా టమాట, వంగ, బీర, బెండ తోటలు కూడా దెబ్బతిన్నాయనీ, చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదకు గురవుతున్నారని తెలిపారు. కల్లాల్లో ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అదే విధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కోత దశలో ఉన్న వరి పంట కూడా నేలరాలి దెబ్బతిన్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40,000లు చెల్లించాలని కోరారు. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

అంబేద్కర్ వారసత్వాన్ని స్మరించుకోవాలి

- ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భవిష్యత్ తరాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ మహా పరినిర్వాణ దివస్ (వర్ధంతి) సభ జరిగింది. అరుణ్ కుమార్ జైన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికీ, సార్వత్రిక విద్య కోసం తాపత్రయపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. శ్రామిక శక్తి సంక్షేమంపై డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలను అనుకరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ఆర్ ధనుంజయులు, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ కిషోర్ బాబుతో పాటు పలు ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

అంబేద్కర్ బోధనలను అనుసరించే ఏకైక పార్టీ ఆప్ :రాష్ట్ర కన్వీనర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంబేద్కర్ బోధనలను అనుసరించే ఏకైక పార్టీ ఆప్ అని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్య, అధికారం లభించడం ద్వారానే బానిసత్వం, అన్యాయం నిర్మూలించబడుతుందని అంబేద్కర్ విశ్వసించారని గుర్తుచేశారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సేవలందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆప్ మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, ఆర్థిక కార్యదర్శి మంచాల శ్రీకాంత్, వికలాంగుల కమిటీ అధ్యక్షులు దర్శనం రమేష్, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్, నేతలు శ్రీనివాస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ గ్రీన్ ఎనర్జీలోకి సాధన నైట్రో కెమ్

హైదరాబాద్ : ఇంటర్మీడియట్ కెమికల్స్ తయారీ కంపెనీ సాధాన నైట్రో కెమ్ గ్రీన్ హైడ్రోజెన్ ఫెసిలిటీ కోసం రూ.50 కోట్ల నిధులు రైట్ ఇష్యూను జారీ చేసినట్లు పేర్కొంది. కాగా.. ల్యాండ్ గ్రీన్ ఎనర్జీలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. 15మెగావాట్-20ఎండబ్ల్యు సామర్థ్యంతో సోలార్ ప్లాంట్, విండ్ ఫామ్ ఆధారంగా గ్రీన్ హైడ్రోజెన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. రైట్ ఇష్యూకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.121 విలువతో షేర్లను జారీ చేయడం ద్వారా రూ.49.95 కోట్లు సమీకరించనుంది. ఈ నిధులతో రూ.126 ఎకరాల స్థలాన్ని సేకరించనుంది.